సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 29 డిసెంబర్ 2023 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 68
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహళ విదియ ఉ.6.47, తరువాత తదియ పుష్యమి ఉ 9.11, నుంచి 10.55 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.21 వరకు తిరిగి మ.12.18 నుంచి 1.02 వరకు

# తెలంగాణలో బిజెపి బలపడింది



● మరింత దూకుడు పెంచాలి ● అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై అమిత్ షా పోస్ట్‌మార్టం ● శంషాబాద్ నోవాటెల్‌లో ముఖ్య నేతలతో సమావేశం ● లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం ● ఈ భేటీలో కిషన్‌రెడ్డి, తరుణ్‌చుగ్, డీకే అరుణ, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల, మురళీధర్‌రావు, గరికపాటి, చాడా సురేష్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరు

6లో

## ప్రపంచంలోనే తెలుగువారు
# నంబర్ వన్ కావాలి

● రైతు కుటుంబంలో పుట్టి.. ఐటీని ప్రోత్సహించా ● బెంగళూరు తెదేపా ఫోరంలో చంద్రబాబు ● అది జరిగితే నా జన్మ ధన్యమైనట్టే ● తాను చేసిన పనులను భవిష్యత్ తరాలు గుర్తు పెట్టుకోవాలన్న చంద్రబాబు ● 2047కి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్ అవుతుందని ధీమా ● ఎన్నికల ప్రచారంలో అందరూ పాల్గొనాలని పిలుపు

ప్రపంచంలోనే తెలుగువారు నంబర్వన్గా ఉండాలనేది తన ఆకాంక్షని తెదేపా అధినేత చంద్రబాబు మరోమారు స్పష్టం చేశారు. బెంగళూరులో నిర్వహించిన తెదేపా ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు కుటుంబంలో పుట్టి.. ఐటీని ప్రోత్సహించా. అప్పట్లో ఐటీ ఏర్పాటు చేస్తానన్నప్పుడు.. విజన్-2020 అని చెప్పినప్పుడు నన్ను హేళన చేశారు. వైకాపా పాలనలో ఏపీలోని అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. రానున్న ఎన్నికలు ఎందుకు ముఖ్యమనేది ప్రజలకు వివరించాలి




2లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



● సెన్సెక్స్ 303 పాయింట్లు పెరిగి 72,342 వద్ద ట్రేడ్ ● నిఫ్టీ 85 పాయింట్లు పుంజుకొని 21,740 దగ్గర కొనసాగింది ● రికార్డు గరిష్ఠాలకు సూచీలు

5లో

## నా స్నేహితుడికి విజయం దక్కాలి..



● లోక్‌సభ ఎన్నికల వేళ మోడీపై పుతిన్ ప్రసంశలు

ప్రధాని నరేంద్రమోదీ రష్యా లో పర్యటించాలని కోరుకుంటున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు.

6లో

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ రిలీజ్

● తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ● ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ● ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు థియరీ పరీక్షలు



3లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## హైకోర్టులో ఏపీ ప్రభుత్వానికి షాక్

● కార్యాలయాల తరలింపు లంచ్ మోషన్ పిటిషన్ తిరస్కరణ ● గతంలో తుది ఆదేశాలవరకు కార్యాలయాల తరలించబోమన్న వైసీపీ సర్కార్ ● వచ్చే మంగళవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టీకరణ




2లో

## ప్రతి ఒక్కరికీ
# మంచి జరగాలి



● జనవరి 19న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ● జనవరి 23 నుంచి 31 వరకు వైఎస్సార్ ఆసరా ● ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ వైయస్సార్ చేయూత ● పెన్షన్ కోసం ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం ● ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## దేశంలో మోడీ మెడిసిన్
# పని చేయదు

● డబుల్ ఇంజిన్ అంటే ఆదానీ..ప్రధాని ● లోకసభలో రాహుల్ గాంధీ ప్రశ్నించగానే ఆదానీ ఇంజిన్ షెడ్‌కు పోయింది ● రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజిన్ కూడా పని చేయదు ● నాగ్‌పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



3లో

ప్రతి మందుకు ఒక ఎక్సపయిరీ డేట్ ఉంటుంది. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనే మెడిసిన్ ఎక్సపయిరీ డేట్ అయిపోయింది. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ మెడిసిన్ ఈ దేశం లో పని చేయదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## అంతా ఇంతే!




కొత్త సంవత్సరంలో కొత్త నిర్ణయాలు తప్పవా సార్

## మళ్లీ తెరపైకి పెగాసస్

● భారత జర్నలిస్టుల ఫోన్లలో ఈ సాఫ్ట్‌వేర్ ఉంది ● ది వైర్ పత్రిక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజ్ పలువురి వద్ద గుర్తింపు ● అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అనూహ్య ప్రకటన ● మరో మలుపు తిరిగిన పెగాసస్ హ్యాకింగ్ వివాదం




6లో

ఎగాసస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అక్టోబర్లో యాపిల్ నుంచి హ్యాక్ అలర్టు వచ్చిన తర్వాత ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లలో తాము పెగసస్ సాఫ్ట్వేర్ను గుర్తించినట్లు ఎన్జీవో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది.

## డీఎండీకే అధినేత, నటుడు
# విజయకాంత్ కన్నుమూత

● తమిళ రాజకీయ రంగంపై చెరగని ముద్ర వేశారన్న ప్రధాని మోడీ ● విజయకాంత్ మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ నాయకులు సంతాపం ● కళారంగానికి ఆయన ఎంతో సేవ చేశారన్న కేసీఆర్, వైఎస్ జగన్

దక్షిణ చలనచిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. తమిళనాడు డీఎండీకే అధినేత, ప్రముఖ నటుడు విజయకాంత్(71) కన్నుమూశారు. చెన్నై మియోట్ ఆస్పత్రిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు.



6లో

## ఇది బెదిరించే ప్రభుత్వం కాదు..
# ప్రజా ప్రభుత్వం

● ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టాం : మల్లు విక్రమార్క ● ప్రజాపాలన దరఖాస్తుల స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి ● ప్రజల కోసం ప్రజల చేత వచ్చిన ప్రభుత్వం తమదని వ్యాఖ్య ● ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఇంటి వద్దకే వచ్చి స్వీకరిస్తున్నామని వెల్లడి

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.



3లో



## అధికారం కోసం అవాస్తవాలు... సీఎం అయ్యాక కక్ష సాధింపులు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి :మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నవరత్నాలు మేనిఫెస్టో జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమల్లో 85 శాతం ఫెయిల్ (నవరత్నాలు నవమోసాలయ్యాయి) అనే పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ సీనియర్ నేతలు బొండా ఉమ, వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, టీడీ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోసం అవాస్తవాలు చెప్పడం, సీఎం అయ్యాక కక్ష సాధింపులు, దోపిడీలకు పాల్పడడమే జగన్ రెడ్డి నైజం అని మండిపడ్డారు. అధికారంకోసం జగన్ రెడ్డి ప్రజలకు చెప్పిన అవాస్తవాలకు ప్రతిరూపమే టీడీపీ విడుదలచేసిన పుస్తకం. అలానే సాక్షి టీవీలో ప్రసారమైన జగన్ రెడ్డి హామీల తాలూకా వీడియో క్లిప్పింగ్స్ ను కూడా ప్రజలముందుకు తీసుకొచ్చాం. మరో 3 నెలల్లో జగన్ రెడ్డి ఇంటికెళ్లడం ఖాయం. ఈ నేపథ్యంలో మోసకారి జగన్ రెడ్డి మాటలు, హామీలు ప్రజలకు గుర్తుచేయడానికే టీడీపీ ఈ పుస్తకాన్ని విడుదల చేసింది. కేవలం అధికారం కోసమే భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడు ఇవ్వనన్ని హామీలు జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చాడు. అధికారం చేతికందగానే కక్షసాధింపులు, దోపిడీయే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడి, విశాఖపట్నంలో వేలకోట్ల విలువైన భూములు కొట్టేశాడు. జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హోదా పేరుతో యువత, నిరుద్యోగుల్ని వంచించాడు.

# ప్రతి ఒక్కరికీ మంచి జరగాలి

**● జనవరి 19న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ● జనవరి 23 నుంచి 31 వరకు వైఎస్సార్ ఆసరా ● ఫిబ్రవరి 5 నుంచి 14 వరకూ వైఎస్సార్ చేయూత ● పెన్షన్ కోసం ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం ● వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరు ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని తన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సమావేశమయ్యారు. పెన్షన్లు, ఆసరా, చేయూత పథకాలపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నామని, ఎక్కడాకూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి. అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలి. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచుతాం. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నామని సీఎం చెప్పారు.

జనవరి 19న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ : జనవరి 1 నుంచి 8వ తారీఖు వరకూ పెన్షన్ల పెంపు కార్యక్రమం జరుగుతుందన్నారు. 2019లో మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారని, మనం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2,250 లు చేశామని, ఆ తర్వాత ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చామన్నారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.400 కోట్ల మాత్రమే సగటున పెన్షన్లకోసం ఖర్చు చేసేవారని, మన ప్రభుత్వ హయాంలో నెలకు సుమారు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు పెన్షన్ల సంఖ్య 39 లక్షలైతే ఇవాళ పెన్షన్ల సంఖ్య దాదాపు 66 లక్షలు అన్నారు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదని, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలని, ఎవ్వరూ కూడా ఇబ్బందులు పడకూడదని, ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకు వచ్చామన్నారు. ఒకటో తారీఖు అది ఆదివారమైనా, పండుగైనా సరే పొద్దునే వాలంటీర్ చిక్కటి చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకు రాగలిగామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగామని చెప్పారు.

రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం. మూడో కార్యక్రమం వైఎస్సార్ ఆసరాలో భాగంగా జనవరి 23 నుంచి 31 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. నాలుగోది వైయస్సార్ చేయూత కార్యక్రమం. ఇది ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుంది. ఈ నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో మరలా రీవెరిఫికేషన్ చేసి, వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం జరిగే లోపే వెరిఫికేషన్ పూర్తి చేసిన దాదాపు 1.17 లక్షల పెన్షన్లు ఒకటో తారీఖు నుంచే ఇస్తారని, 66,34,742మందికి సుమారు రూ.1968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయన్నారు. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందని, క్రెడిబులిటీకి అర్థం చెబుతూ ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ సందేశం ప్రతి ఒక్కరికీ చేరాలని, పెన్షన్ల పెంపు కార్యక్రమం జనవరి 1వ తేదీనే ప్రారంభమవుతుందన్నారు. ఇందులో భాగంగా జనవరి 3న కాకినాడలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నానని చెప్పారు. అవ్వాతాతలు వేచిచూసే పరిస్థితి లేకుండా 1వ తారీఖునే ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రజా ప్రతినిధులంతా పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏయే మండలాల్లో ఏయే రోజుల్లో జరుగుతుందన్న దానిపై షెడ్యూలు చేసుకోవాలని, పెన్షన్‌తోపాటు నా తరవున లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలన్నారు. అలాగే నేను ఇచ్చే వీడియో సందేశం కూడా లబ్ధిదారులకు చేరవేయాలని కోరారు.

పెన్షన్ కోసం ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు : ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, ఉత్సాహవంతులు, లైక్ మైండ్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణంలో నిర్వహించాలని, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా అవ్వాతాతలను ఈ విధంగా పట్టించుకున్న ప్రభుత్వం లేదని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామన్నారు. మనం చెప్పిన మాటను నెరవేర్చాలా మన ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులు వేసిందని, ఇచ్చిన హామీని మనసా వాచా అమలు చేయడానికి ఎంతగా కష్టపడ్డామో, ఎంత గొప్పగా చేయగలుగుతున్నామో అందరికీ తెలిసిందే అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలను ప్రతి లబ్ధిదారులకు తెలియాలని, ఈ పెన్షన్ కార్యక్రమం కోసం ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంకిత భావంతో అవ్వాతాతలకు అండగా నిలబడేందుకు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమీక్షకు ఉప ముఖ్యమంత్రి (ఎక్సైజ్‌శాఖ) కె నారాయణస్వామి, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, సెర్ప్ సీఈఓ ఏ.ఎండి. ఇంతియాజ్, మెప్మా మిషన్ డైరెక్టర్ వి విజయలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 60 స్థానాలకు కొత్త ముఖాలు

**● అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన జగన్ ● తాడేపల్లి కేంద్రంగా ఎమ్మెల్యేలతో కీలక సమావేశాలు ● సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే దానిపై దిశానిర్దేశం ● పలువురి స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేసిన వైసీపీ అధినేత ● జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త ఇంచార్జిలు**



ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు వేగవంతం చేసారు. గురు, శుక్రవారాల్లో జాబితా ప్రకటించేలా ముందుకెళ్తున్నారు. సుమారు 60 స్థానాలకు కొత్త ముఖాలు రానున్నాయి. ఇప్పటికే పలు స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేసిన వైసీపీ అధినేత.. మరిన్ని స్థానాలకు ఇంచార్జిలు ప్రకటించే దిశగా కసరత్తు చేస్తున్నారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో సీట్ల ప్రకటనపై కీలక నిర్ణయం తీసుకున్నారు వైసీపీ అధినేత వచ్చే ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు సీఎం జగన్. ఇప్పటికే 11 స్థానాలకు ఇంచార్జిల మార్పుతో మొదటి జాబితా ప్రకటించిన వైసీపీ అధిష్టానం. మలివిడత జాబితా కోసం కసరత్తు చేస్తోంది.


మొదటి లిస్ట్ తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాయలసీమకు చెందని పలువురు ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశమయ్యారు సీఎం జగన్. సీటు ఎందుకు ఇవ్వలేకపోతున్నదనే దానిపై సర్వే నివేదికలను అభ్యర్థుల ముందుంచారు. పార్టీ అధికారంలోకి రాగానే సీటు కోల్పోయిన వారందరినీ ఆదుకుంటామని చెప్పుకొస్తున్నారు. వారం క్రితమే రెండో లిస్ట్ విడుదల అవుతుందని అందరూ భావించినప్పటికీ కాస్త ఆలస్యం అయింది. తాజాగా బుధవారం తాడేపల్లి కేంద్రంగా కీలక సమావేశాలు జరిగాయి. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకూ అభ్యర్థుల ఎంపికపైనే సీఎం ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.

ఇలా క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన వారిలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్,కొట్టు సత్యనారాయణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిద్దా రెడ్డితో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉష్రశీ చరణ్ ఉన్నారు. సీఎం నిర్ణయం ఎలా ఉన్నా పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తాను మాత్రం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించేందుకే క్యాంప్ ఆఫీస్ కు వచ్చానన్నారు ధర్మశ్రీ.. తనకు చోడవం టిక్కెట్ వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

సీఎం క్యాంప్ ఆఫీస్ లు ఎమ్మెల్యే లు క్యూ కడుతుండగా మరోవైపు ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో ఆ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఉన్నారు. కొండెపి సీటు అంశంపై చర్చించినట్లు తెలిసింది. ఇక సాయంత్రం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ లతో సీఎం జగన్ సమావేశమయ్యారు. వచ్చే నెలలో అమలు చేసే కీలక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై దిశానిర్దేశం చేసినట్లు సజ్జల చెప్పారు. పార్టీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించినట్లు సజ్జల తెలిపారు. జిల్లాలవారీగా మార్పులు, చేర్పులపై సీఎం జగన్ వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ఎవరెవరికి సీట్లు ఇవ్వడం లేదనే విషయాన్ని రీజినల్ కోఆర్డినేటర్ల వద్ద చర్చించినట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో 60 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పై ప్రకటన రానుంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభించే పెన్షన్ల పెంపు కార్యక్రమంలో కొత్త ఇంఛార్జిలు పాల్గొనేలా సీఎం ముందుకెళ్తున్నారు.

# హైకోర్టులో వైసీపీ సర్కార్‌కు షాక్

**● కార్యాలయాల తరలింపు లంచ్ మోషన్ పిటిషన్ తిరస్కరణ ● గతంలో తుది ఆదేశాలవరకు కార్యాలయాల తరలించబోమన్న వైసీపీ సర్కార్ ● వచ్చే మంగళవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టీకరణ ● ఇప్పటికే 35 శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయింపు ● జగన్, కుటుంబంతో కలిసి ఉండటానికి విజయనగర బ్లాక్ సిద్ధం**




అమరావతి .... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాని( కి హైకోర్టు షాకిచ్చింది. విశాఖ కు ప్రభుత్వ కార్యాలయాల తరలింపుపై వేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను న్యాయస్థానం తిరస్కరించింది. దీనిపై వచ్చే మంగళవారం విచారిస్తామని స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం తరలింపు పేరుతో ప్రభుత్వ కార్యాలయాలను అమరావతి నుంచి విశాఖకు తరలిస్తున్నారని రాజధాని రైతులు పిటిషన్లు వేశారు. ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం, పిటిషన్లను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపింది. త్రిసభ్య ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చే వరకు కార్యాలయాల తరలించబోమని వైసీపీ సర్కార్ న్యాయస్థానానికి తెలిపింది. తాజాగా ప్రభుత్వం వేసిన లంచ్మోషన్ పిటిషన్ను హైకోర్టు తిరస్కరించింది. కార్యాలయాల తరలింపుపై నమోదైన పిటిషన్లు ఏ బెంచ్ విచారణ చేపట్టాలో త్వరలోనే ప్రధాన న్యాయమూర్తి వెల్లడిస్తారని గతంలోనే న్యాయస్థానం తెలిపింది. ఈ పిటిషన్లను సీజే బెంచ్ ఎదుట ఉంచాలని రిజిస్ట్రీకి సూచించింది. పిటిషన్లపై విచారణ ముగిసే వరకు కార్యాలయాలను తరలింపులో ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ప్రభుత్వానికి హైకోర్టు లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చింది. రాజధాని తరలింపుపై త్రిసభ్య ధర్మాసనం తగిన ఉత్తర్వులు ఇచ్చే వరకు, కార్యాలయాలను తరలించబోమని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే న్యాయస్థానానికి తెలిపింది.

### చివరి దశకు నిర్మాణాలు

రుషికొండపై 4 బ్లాకుల్లో 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. ముఖ్యమంత్రి జగన్ నివాసంతో పాటు కార్యాలయం ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం కోసం కళింగ బ్లాక్ను అందంగా తీర్చిదిద్దారు. కళింగ బ్లాక్ 5,753 చదరపు మీటర్లలో నిర్మించాలని నిర్ణయించినప్పటికీ, తర్వాత దాన్ని 7,266 చదరపు మీటర్లకు పెంచారు. ముఖ్యమంత్రి జగన్, కుటుంబంతో కలిసి ఉండటానికి విజయనగర బ్లాక్ను సిద్ధం చేశారు. ఈ భవనం నుంచి సముద్రం అందాలు ఆహ్లాదకరంగా కనిపిస్తాయి. మొదట ఈ బ్లాక్ను 5,828 చదరపు మీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించారు. తర్వాత 3,764 చదరపు మీటర్లకు తగ్గించారు. ఇందులోనే ప్రెసిడెన్షియల్ సూట్ రూమ్స్ ను సిద్ధం చేశారు. 1,821 చ.మీ.లతో వేంగి బ్లాక్, 690 చ.మీ.లలో గజపతి బ్లాక్ లను రెడీ చేశారు. రుషికొండ చుట్టూ 3 చెక్పోస్టులు పెట్టారు. 24 గంటలు పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హెలీ టూరిజం కోసం హెలిప్యాడ్ ను నిర్మించారు. విమానాశ్రయం నుంచి రుషికొండకు హెలికాప్టర్ ద్వారా ముఖ్యమంత్రి నేరుగా చేరుకునేలా బీచ్లోని హెలిప్యాడ్ వినియోగిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. భవనాల వినియోగంపై అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు గత నెలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమంత్రులు, అధికారుల క్యాంప్ కార్యాలయాలను రిషికొండ మిలీనియం టవర్స్లో గుర్తించింది. మొత్తం 2 లక్షల 27వేల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాల స్థలాలు గుర్తించారు. ముఖ్యమంత్రి జగన్, మంత్రులు విశాఖలో సమీక్షలు నిర్వహించే సమయంలో, వారంతా మిలినియం టవర్స్ లోని ఏ, బీ భవనాలను వినియోగించుకునేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన సొంత భవనాలను ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు కేటాయించారు. సొంత భవనాలు లేని శాఖలు, అధికారుల కార్యాలయాలకు మిలినియం టవర్ను వినియోగించుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. త్వరలోనే విశాఖపట్నం ఏపీ రాజధానిగా మారబోతోందని స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు.

## ప్రపంచంలోనే తెలుగువారు నంబర్ వన్ కావాలి



బెంగళూరు: ప్రపంచంలోనే తెలుగువారు నంబర్వన్గా ఉండాలనేది తన ఆకాంక్షని తెదేపా అధినేత చంద్రబాబు మరోమారు స్పష్టం చేశారు. బెంగళూరులో నిర్వహించిన తెదేపా ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు కుటుంబంలో పుట్టి.. ఐటీని ప్రోత్సహించా. అప్పట్లో ఐటీ ఏర్పాటు చేస్తానన్నప్పుడు.. విజన్-2020 అని చెప్పినప్పుడు నన్ను హేళన చేశారు. వైకాపా పాలనలో ఏపీలోని అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. రానున్న ఎన్నికలు ఎందుకు ముఖ్యమనేది ప్రజలకు వివరించాలి. పేదరికం లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పది మందికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలి. నన్ను మొదటిసారి గెలిపించింది విద్యార్థులే అని చంద్రబాబు చెప్పారు. మీరు సంపాదించిన దాంట్లో 5 శాతాన్ని సమాజం కోసం వినియోగించాలని అన్నారు. తాను చేసిన పనులను భవిష్యత్ తరాలు గుర్తు పెట్టుకుంటే తన జన్మ ధన్యమైనట్టేనని చెప్పారు. అంతకుముందు బెంగళూరుకు చేరుకున్న చంద్రబాబు.. కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు త్రిలోక్ను పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో కుప్పంలో ఆందోళన చేస్తున్న త్రిలోక్ ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర అనారోగ్యానికి గురైన త్రిలోక్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని వారికి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అంతకుముందు బెంగళూరు హెచ్ఎఎల్ విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబుకు నేతలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీ నేత గురజాల జగన్మోహన్.. చంద్రబాబు స్వాగతం పలికారు. విమానాశ్రయం వద్దకు భారీగా టీడీపీ అభిమానులు చేరుకున్నారు.

## భూమన కరుణాకర్ రెడ్డి అన్యమతస్తుడు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి :టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్యమతస్తుడని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇతర మతానికి చెందిన వ్యక్తి కావడం వల్లే తిరుమలలో భక్తులకు సరైన సేవలు అందడం లేదని విమర్శించారు. టీటీడీ నిధులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టీటీడీ నిర్లక్ష్యంపై బీజేపీ పోరాటం చేస్తుందని చెప్పారు. జగన్ ది స్టిక్కర్ల ప్రభుత్వమని... కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. అమలాపురంలో బీజేపీ కార్యాలయాన్ని ఈరోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## వైనాట్ 175 లక్ష్యంతోనే పార్టీలో మార్పులు, చేర్పులు చేస్తున్నాం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైనాట్ 175 లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని... అందుకే పార్టీలో మార్పులు, చేర్పులు చేస్తున్నామని వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. అసంతృప్తితో ఉన్న నేతలు పార్టీని వీడటం సాధారణంగా జరిగేదే అని చెప్పారు. మార్పు అవసరం అనుకున్న చోటే ఇన్చార్జిలను మారుస్తున్నామని తెలిపారు. అంతకు ముందు పని చేసిన నేతలకు కొత్త వాళ్లు సహకరించాలని కూడా చెవుతున్నామని అన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జనసేనలో చేరడంపై స్పందిస్తూ... బీసీలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే పట్టుబట్టి వంశీకి ఎమ్మెల్సీ పదవిని ఇప్పించామని తెలిపారు. ఎమ్మెల్సీ పదవిని ఇచ్చిన పార్టీకి రాజీనామా చేసి వెళ్లడంపై ఆయనే సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఎన్ని కుట్రలు పన్నినా ముఖ్యమంత్రి జగన్ కు తిరుగులేదని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు మళ్లీ జగన్ నే గెలిపిస్తారని అన్నారు. కోర్టు కేసుల వల్లే విశాఖకు రాజధాని తరలింపు అంశం ఆలస్యమవుతోందని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని... త్వరలోనే జగన్ విశాఖ నుంచి పాలన సాగిస్తారని అన్నారు.

## కొండా రాజేశ్వరరావు మృతి వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కొండా రాజేశ్వరరావు మృతి వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని పలువురు జర్నలిస్ట్ నేతలు పేర్కొన్నారు. ఐజేయు ,ఏపీయూడబ్ల్యూజే నేతలు సంతాపం ప్రకటించారు. రాజేశ్వరరావు అకాల మృతికి ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు ఐ వి సుబ్బారావు, చందు జనార్ధన్, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు వై శివ, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయభాస్కర్, ఐజేయు,కౌన్సిల్ సభ్యులు కె .అజయ్ బాబు, కృష్ణారావు, విజయవాడ యూనిట్ కార్యదర్శి సూర్య కిరణ్, కోశాధికారి బీవీ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి.రామారావు, సామ్నా విజయవాడ అధ్యక్షులు సుబ్బారావు, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రాజేశ్వరరావు అంతిమయాత్ర శుక్రవారం ఉదయం 11 గంటలకు సయ్యద్ అప్పలస్వామి కాలేజీ వెనక ఉన్న వారి స్వగృహం వద్ద నుండి బయలుదేరతుందని, అంత్యక్రియలు వాంబే కాలనీలోని స్మశాన వాటికలో జరుగుతాయని వారి సోదరుడు తెలిపారు

రాజేశ్వరరావు భౌతికకాయానికి నివాళులు : రాజేశ్వరరావు భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచల జయరాజ్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, ఎం సాంబశివరావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, యూనియన్ కార్యవర్గ సభ్యులు జి రఘురాం, కుమార్, ప్రెస్ క్లబ్ కోశాధికారి హుస్సేన్, యూనియన్ నాయకులు భద్రం, తదితరులు ఉన్నారు.

## రానున్నది జనసేన టిడిపి ప్రభుత్వమే

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) అన్నారు. గురువారం భవానిపురం స్వాతి సెంటర్ వద్ద ఉన్న జండా చెట్టు వద్ద నుంచి వేలాది మందితో ఐజా ప్రజాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు విజయ డంఖా మోగించడం ఖాయమని అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన తెలుగుదేశం విజయం కోసం పాటుపడతామని చెప్పారు. యువతను తమ నాయకులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం వస్తుందన్న ఆశా భావాన్ని ఐజా వ్యక్తం చేశారు.

# ఎప్పటికీ మీ సీతక్కనే ..

### ఆదిలాబాద్ నాకు మరో పుట్టిల్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆదిలాబాద్ ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి సీతక్క ఆదివాసీలతో కలిసి సందడి చేశారు. ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా జైనథ్ మండలం ఆదివాసీ గ్రామం జామినిలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్కు ఇన్చార్జ్ మంత్రిగా సీఎం తనకు బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు సీతక్క. ఈ సందర్భంగా తనను మేడమ్ అని సంబోదిస్తున్న అక్కడి కిందిస్థాయి ఉద్యోగులతో తానెప్పటికీ సీతక్కనేనని, తనను సీతక్క అనే పిలవాలంటూ సూచించారు. ఆదిలాబాద్ను కాంగ్రెస్ ప్రభుత్వం హక్కున చేర్చుకుంటుందని.. జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు సీతక్క. ప్రజాపాలనలో భాగంగా జామినికి రావడం.. కొమురంభీం గడ్డపై నుండి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించడం ఆదివాసీ బిడ్డగా తనకు మరింత తృప్తినిచ్చిందని తెలిపారు. ప్రజాపాలన లో ఆరు గ్యారంటీలు దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు , సిబ్బంది తో పాటు పార్టీ కార్యకర్తలు కూడా అన్ని విదాలుగా సాయం చేస్తారని తెలిపారు. ఆదివాసీ గూడాల్లో నిరక్షరాస్యులకు స్థానిక యువత సాయం చేయాలని దరఖాస్తులు నింపే విషయంలో స్థానిక యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గతం ప్రభుత్వం లోలా జిరాక్స్ సెంటర్ల వద్ద మీసేవల వద్ద లైన్లు కట్టి దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని.. ప్రజల వద్దకే అధికారులు , సిబ్బంది వచ్చి దరఖాస్తు లు తీసుకుంటారని తెలిపారు. ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామని.. కొత్త రేషన్ కార్డ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

## నరేంద్ర మోడీ అనే మెడిసిన్‌కు
# ఎక్సపయిరీ డేట్ అయిపోయింది



● దేశంలో నరేంద్ర మోడీ అనే మెడిసిన్ పని చేయదు ● డబుల్ ఇంజిన్ అంటే ఆదానీ.. ప్రధాని ● లోకసభలో రాహుల్ గాంధీ ప్రశ్నించగానే ఆదానీ ఇంజిన్ షెడ్‌కు పోయింది ● రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజిన్ కూడా పని చేయదు ● నాగ్ పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాగపూర్ బ్యూరో, ప్రతినిధి: ప్రతి మందుకు ఒక ఎక్సపయిరీ డేట్ ఉంటుంది. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనే మెడిసిన్ ఎక్సపయిరీ డేట్ అయిపోయింది. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ మెడిసిన్ ఈ దేశం లో పని చేయదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాగ్ పూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నరేంద్ర మోడీ ఎప్పుడూ చప్పన్ ఇంచ్ ఛాతీ అని గొప్పలు చెప్పుకుంటారు. కానీ ఆయన నేతృత్వంలో నడుస్తున్న లోకసభలోనే ఒక సామాన్యుడు ప్రవేశించి హంగామా చేస్తుంటే ఏమి చేయలేకపోయారని అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మోడీ జీ... మీరు ఒక సామాన్య వ్యక్తి ని పార్లమెంట్ లో రాకుండా ఆపలేకపోయారు. రేవ ఎర్రకోట మీద కూడా కాంగ్రెస్ జెండా ఎగరకుండా ఆపడం కూడా మీతరం కాదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఆదానీ, ప్రధాని తప్ప మరేంకాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ఒక్కసారి లోకసభలో ప్రశ్నించ గానే ఆదానీ ఇంజిన్ ఆగిపోయింది రిపేర్ కోసం షెడ్ కు పోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఈ సారి మణిపూర్ నుంచి ముంబై వరకు చేపడుతున్న భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజిన్ కూడా పని చేయదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ చేప ట్టే భారత్ న్యాయ్ యాత్రతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దాదాపు 150 రోజులపాటు 4 వేల కిలోమీటర్ల మేర చేసిన భారత్ జోడో యాత్రతో మొదట కర్ణాటకలో తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు రాహుల్ యాత్ర మహా రాష్ట్రలోకి వస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాబోయే 100 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు చాలా కీలకమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ 100 రోజులు దేశం కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం కేటాయించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడాలని రేవంత్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ కొత్త కాంగ్రెస్ చీఫ్‌గా భట్టి
# రాహుల్ ఛాయిస్..?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త సారధి ఎవరు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ ముఖ్యమంత్రి కావటంలో కొత్త అధ్యక్షుడి నియామకం పైన కసరత్తు ప్రారంభమైంది. లోక్ సభ ఎన్నికల వేళ రేవంత్ తో కలిసి పార్టీని గెలిపించే నేత పైన అన్వేషణ ప్రారంభమైంది. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎస్సీ లేదా బీసీ వర్గానికి పీసీసీ బాధ్యతలు అప్పగించాలని ఆలోచన చేస్తున్నారు. దీంతో, పలువురు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి.

**కొత్త పీసీసీ చీఫ్ రేసులో :** తెలంగాణ కొత్త పీసీసీ చీఫ్ గా కొత్త పేర్లను కాంగ్రెస్ నాయకత్వం పరిశీలిస్తోంది. ఎస్సీ సామాజిక వర్గం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరు పరిశీలనలో ఉందని సమాచారం. కర్ణాటకలో డీకే శివ కుమార్ కు డిప్యూటీ సీఎం పదవితో పాటే పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన మాదిరే తనకు కూడా ఆ పదవి ఇవ్వాలి కోరుతున్నట్లు తెలుస్తోంది. నేరుగా సోనియా, ఖర్గేతో భేటీ సమయంలో ఇదే అంశం పైన చర్చించినట్లు సమాచారం. అయితే, సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయం ఉంటుందని భావిస్తున్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా ఎస్సీకి అవకాశం ఇవ్వటంతో బీసీ వర్గానికి పీసీసీ చీఫ్ గా బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందనే అంచనాలు పార్టీ నుంచి వ్యక్తం అవుతున్నాయి.

**సామాజిక సమీకరణాలతో :**

బీసీ వర్గం నుంచి పీసీసీ చీఫ్ కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కీ, మహేష్ కుమార్ గౌడ్, వీ హనుమంతరావు పేర్లు పరిశీలన ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. మధుయాష్కీ తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. దీంతో, మహేష్ కుమార్ గౌడ్ తో పాటుగా యాదవ వర్గానికి చెందిన మాజీ ఎంపీ పేరు పరిశీలనలోకి వచ్చినట్లు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ విషయంలో రేవంత్ అభిప్రాయానికి హైకమాండ్ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. సీఎం – పీసీసీ చీఫ్ కలిసి లోక్ సభ ఎన్నికల వేళ పని చేయాల్సి ఉండటంతో ఈ నిర్నయం పైన హైమాండ్ ఆచి తూచి వ్యవహరిస్తోంది. అయితే, ఎస్సీ వర్గానికి డిప్యూటీ సీఎం..స్పీకర్ పదవి ఇవ్వటంతో బీసీ వర్గానికే పీసీసీ చీఫ్ ఇస్తారని భావిస్తున్నారు.

**భట్టికి ఛాన్స్ దక్కేనా :**

త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలు పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలకు కౌంటర్ గా కాంగ్రెస్ సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిసైడ్ అయింది. మంత్రివర్గ విస్తరణలో మరో ఆరు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉండటంతో వచ్చే వారం వీటి పైనా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. దీంతో..ఇప్పుడు భట్టికి పీసీసీ చీఫ్ ఖాయమనే ప్రచారం పార్టీలో జరుగుతున్న వేళ హైకమాండ్ నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## ఇది బెదిరించే ప్రభుత్వం కాదు..
# ప్రజా ప్రభుత్వం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ప్రకటించారు. ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం వ్యక్తికో, ఒక వర్గానికో చెందింది కాదని స్పష్టంచేశారు. తమ పార్టీకి వస్తేనే ఇల్లు మంజూరు చేస్తామని బెదిరించే ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన అందించాలని దృఢ సంకల్పంతో ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో గత పదేళ్లలో ప్రజలు నిధులు , నీళ్లు, నియామకాలు పొందలేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు సరిగా మంజూరు చెయ్యలేదని విమర్శించారు. తమది దొరల ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తామని భట్టి ప్రకటించారు. అభయహస్తంలో మోసాలకు అవకాశం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేటి నుంచి జనవరి 6 వరకు అభయహస్తం గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని మంత్రి ప్రకటించారు. బంజారాహిల్స్ లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు సందేహాలు ఉంటే అధికారులను అడిగి పరిష్కరించుకోవాలని సూచించారు. హైదరాబాద్లో 600 కేంద్రాల్లో ప్రజల వద్దకే పాలన పేరుతో కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. అర్హతను బట్టి లబ్ధిదారుల ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. పథకాలు అమలులో ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో
# నిందితుడు నందకుమార్ కీలక వ్యాఖ్యలు

● అసలు నేను నిందితుడినో.. ● బాధితుడినో ప్రభుత్వం తేల్చాలన్న నందకుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నందకుమార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అసలు తాను నిందితుడినో.. బాధితుడినో ప్రభుత్వం తేల్చాలని వాపోయాడు. తనకు కేవలం రోహిత్ రెడ్డితోనే పరిచయం ఉందన్నాడు. మిగతా నలుగురు ఎమ్మెల్యేలు తనకు తెలియదన్నాడు. ఢిల్లీ పెద్ద వాళ్లను పరిచయం చేస్తారా? అని అతను తనను అడిగాడని ఆ తర్వాత రామచంద్రభారతి అనే స్వామిని పరిచయం చేసినట్లు చెప్పాడు. రోహిత్ రెడ్డిని విచారిస్తే అసలు విషయం బయటకు వస్తుందన్నాడు. అసలు రామచంద్ర భారతిని తనకు పరిచయం చేసిందే బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అని తెలిపారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు జరిపితే అసలు నిజాలు బయటకు వస్తాయన్నాడు. ఆ రోజు ఫామ్ హౌస్లో జరిగిన విషయాలన్నింటినీ తాను త్వరలోనే బయటపెడతానన్నాడు. ప్రస్తుతం ఈ కేసు సుప్రీం కోర్టు పరిధిలో ఉందని... కాబట్టి ఇప్పుడే ఏం మాట్లాడలేనని తెలిపాడు. తనను, తన కుటుంబాన్ని అకారణంగా రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్రమ కేసులతో పోలీసులు తనను తీవ్రంగా వేధించారని, డ్రగ్స్ కేసులో కూడా ఇరికించాలని చూశారని ఆరోపించాడు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల
# షెడ్యూల్ రిలీజ్

### ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. 2024 ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల తేదీలను విడుదల చేసింది. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు (జనరల్/వొకేషనల్ కోర్సులు) ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు రెండో శనివారం, ఆదివారాల్లోనూ నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు ఉంటాయన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఫిబ్రవరి 16న నిర్వహిస్తామని వెల్లడించారు.

# మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నా: ఈటల

● రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న ఈటల ● తరచూ పార్టీ మారుతున్నారన్న ప్రచారం ● బీజేపీలోని అంతర్గత శత్రువులు ప్రచారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారానికి ఆయన బ్రేక్ వేశారు. రెండు రోజులుగా సోషల్ మీడియాలో ఈటల రాజేందర్ పార్టీ మారుతారన్న ప్రాచరం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా హ్యాండిల్స్ ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నాయి. దీనిపై ఈటల రాజేందర్ తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు వివరణ ఇచ్చారు. తాను పార్టీ మారడం లేదన్నారు. ఈ ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేస్తున్నారా లేకపోతే.. బీజేపీలోని అంతర్గత శత్రువులు చేస్తున్నారా అన్నదానిపై తనకు సమాచారం లేదని కానీ తాను మాత్రం పార్టీ మారడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను మల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేయనున్నట్లుగా ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇది బీజేపీలో మరింత వివాదం అయ్యే అవకాశం ఉంది. కరీంనగర్ ఎంపీ స్థానం నుంచి సిట్టింగ్ నేతగా బండి సంజయ్ ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఎంపీ సీటు ఆయనకే లభించే అవకాశం ఉంది.

దీంతో ఈటల రాజేందర్ తాను అసెంబ్లీకి రెండో స్థానంగా పోటీ చేసిన గజ్వేల్ నియోజకవర్గం ఉన్న మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తారని అనుకున్నారు. కానీ ఈటల రాజేందర్ అనూహ్యంగా మల్కాజిగిరి నుంచి పోటీ చేయబోతున్నట్లుగా ప్రకటించారు. దీనిపైనా బీజేపీలో వివాదం అయ్యే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఆయన బీజేపీలో గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హైకమాండ్ ఆయనకు మంచి ప్రాధాన్యత ఇచ్చింది. ఆయన చెప్పిన వారికే టిక్కెట్లు కేటాయించింది. కానీ అభ్యర్థులు అంతా ఘోరపరాజయం పాలయ్యారు. బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. ఆ తర్వాత ఈటల రాజేందర్ పై రకరకాల పుకార్లు ప్రారంభమయ్యాయి. ఆయన పార్టీ మారుతారని తరచూ ప్రచారం జరుగుతోంది. బీజేపీ అగ్రనేతలతో తనకు సన్నిహిత పరిచయాలు ఉన్నాయని.. బీఆర్ఎస్ వెళ్లగొట్టినప్పుడు బీజేపీ దగ్గరకు చేర్చుకుందని గతంలో చెప్పారు.

అయితే స్థానిక పార్టీలో ప్రాధాన్యత లభించకపోవడంతో సమస్యగా మారుతోంది. రాజకీయంగా ఈటల రాజేందర్ గతంలో ఓడిపోలేదు. ఈ సారి ఆయన ప్రజా ప్రతినిధిగా లేరు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలవకపోతే ఆయన రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడుతుంది. బీజేపీ తరవున పోటీ చేస్తే గెలుస్తామా లేదా అన్న సందేహం ఉంది. అందుకే కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పటికైతే ఈటల రాజేందర్ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.

# విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి

● నాణ్యమైన సేవలు అందించటంలో విద్యుత్ రంగం బేష్ అయిన పాత్ర ● ప్రభుత్వరంగ ఎనర్జీ సెక్టార్‌లో ఉజ్వల భవిష్యత్ ఉంది ● రూ. 13,000 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి ● ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించామని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. విజయవాడ వెటర్నరీ కాలనీ లోని ది వెన్యూ కన్వెన్షన్ హాల్ లో ఏపీసీపీడీసీఎల్ 4వ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవాలు, 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఆవిర్భావ వేడుకలు, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఏపీసీపీడీసీఎల్ సీఎండీ కె. సంతోష్ రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయానంద్ విద్యుత్ రంగ సంస్థల డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థలకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. రాష్ట్రంలో నిరంతరం 24/7 నాణ్యమైన విద్యుత్ పంపిణీకి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి పగటి సమయంలో 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ ఉద్యోగులకు వృత్తి నైపుణ్యం పెంచటానికి నిరంతరం శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటులో లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. ఈఏడాది వ్యవయసాయ విద్యుత్ మీటర్లు, హై వ్యాల్యూ కస్టమర్లు అంటే నెలకు 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించే వినియోగదారులకు 51 లక్షల స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రస్థుత లక్ష్యమన్నారు. ఇంధన శాఖలో ఆర్డీఎస్ఎస్ క్రింద రూ. 13వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తిలో దేశీయ యావరేజీ కన్నా మన రాష్ట్రం ఎక్కువగా ఉందని ఇది అభినందనీయమన్నారు. విద్యుత్ శాఖ నష్టాలు గతేడాదితో పోల్చితే తక్కువగా నమోదవ్వటం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలు వారానికి సరిపడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గతంలో ఒక రోజుకు అవసరమైన బొగ్గు నిల్వ కూడా లేని స్థితి నుండి బొగ్గు నిల్వలు పెంచుకోవటం అభినందనీయమన్నారు. ట్రాన్స్ మిషన్ సిస్టంను బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో రాజ్యసభ ఎన్నికలు

● రాజకీయంగా కాక రేపే అవకాశాలు ● రిస్క్ తీసుకోకపోతే కాంగ్రెస్‌కు రెండు, బీఆర్ఎస్‌కు ఒకటి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రాజ్యసభ ఎన్నికలు రాజకీయంగా కాక రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ రెండో తేదీన తెలంగాణకు చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. బీఆర్ఎస్ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్కుమార్, బడుగుల లింగయ్యయాదవ్ పదవీకాలం ముగియనుంది. వీరిస్థానంలో కొత్తవారిని ఎన్నుకోవాల్సి ఉంది. అంత కంటే ముందే అంటే మార్చిలోనే రాజ్యసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. పార్లమెంట్ ఎన్నికల హడావుడి కూడా అప్పుడే పతాక స్థాయిలో ఉంటుంది. అభ్యర్థులను ఖరారు చేసి ప్రచారానికి వెళ్లే సమయం మార్చిలోనే ఉంటుంది. అప్పుడు పొలిటికల్ ట్విస్టులు ఊహించని విధంగా ఉంటాయి. ఎవరైనా ఎమ్మెల్యేలు అటూ ఇటూ జంపింగ్ చేస్తే ఫలితాల్లో తేడాలు వచ్చేస్తాయి. తెలంగాణలో రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్నారు. మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి ఒక్కొక్కరికి నలభై మంది మద్దతు తెలిపితే సరిపోతుంది. కాంగ్రెస్ పార్టీకి సీపీఐతో కలిసి 65 మంది ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్కు 39 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి 8, మజ్లిస్ పార్టీకి ఏడుగురు ఉన్నారు. రాజ్యసభ బరిలో ఒక అభ్యర్థిని బరిలోకి దింపడానికి 10 మంది శాసనసభ్యులు ఆయన పేరును ప్రతిపాదించాలి. బీజేపీ, మజ్లిస్ పోటీ చేసే అవకాశం ఉండదు. బీజేపీ పోటీ చేయదు.. అలాగని అటు బీఆర్ఎస్ కానీ ఇటు కాంగ్రెస్ అభ్యర్థులకు కానీ మద్దతుగా ఓటేసే అవకాశం ఉండదు. మజ్లిస్ ఏ నిర్ణయం తీసుకుంటుందని చెప్పలేం. సాధారణంగా మజ్లిస్ అధికారంలో ఉన్న పార్టీకే మద్దతుగా ఉంటుంది. అధికార పార్టీతో గొడవలు పెట్టుకోదు. అంతగా కావాలంటే.. ఎన్నికలను బహిష్కరించవచ్చు. ఈ రెండు పార్టీలకు చెందిన 15 మందిని లెక్కలోంచి తీసేస్తే.. 104 మంది సభ్యుల ప్రకారం చూస్తే.. ఒక్కొక్కరి 35 మంది అభ్యర్థులు సరిపోతారు. ఈ లెక్కన బీఆర్ఎస్కు ఒకటి ఖాయం. పోటీ ఉండదు కాబట్టి మిగిలిన రెండూ కాంగ్రెస్కు ఖాయం. అయితే ఎవరూ పోటీ చేయకపోతేనే . ఎవరైనా పోటీ చేస్తే మాత్రం కాంగ్రెస్కు ఇబ్బందికరమే. కానీ కాంగ్రెస్ అధికార పార్టీ కాబట్టి ఆ పార్టీకి ముప్పు లేదు. ఆ పార్టీనే బీఆర్ఎస్తో చెలగాటం ఆడే అవకాశం ఉంది. మూడు స్థానాలు ఖాళీ అవుతున్నందున ముగ్గురే అభ్యర్థులు బరిలో నిలిస్తే పోలింగుతో, సంఖ్యాబలంతో సంబంధం లేకుండా వారి ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. ముగ్గురికి మించి అభ్యర్థులు బరిలో ఉంటే పోలింగ్ అనివార్యమవుతుంది. అప్పుడు మొదటి మూడు స్థానాల్లో అత్యధిక ఓట్లు వచ్చిన అభ్యర్థులను విజేతలుగా ప్రకటిస్తారు. కాంగ్రెస్కు ఒక స్థానం గెలిచే ఓట్ల కంటే మరో 25 ఎక్కువ ఓట్లు ఉన్నందున అది రెండు స్థానాలకు పోటీ చేసే వీలుంది. బీఆర్ఎస్కు ఒక స్థానం గెలిచిన తర్వాత అదనంగా మరో ఆరు ఓట్లే ఉన్నందున అది రెండోస్థానానికి పోటీ చేసే వీలు ఉండదు. ఈ సమీకరణాల దృష్ట్యా కాంగ్రెస్ రెండు, బీఆర్ఎస్ ఒక స్థానానికి పోటీ చేసి ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మూడు స్థానాలకు పోటీ చేసినా బీఆర్ఎస్ రెండు స్థానాలకు పోటీ చేసినా ఎన్నికలు ఉత్కంఠగా మారుతాయి.

రాజ్యసభ ఎన్నికల్లో పోలైన ఓట్లలో గెలవడానికి ఓ అభ్యర్థి నిర్దిష్ట సంఖ్యలో మొదటి ప్రాధాన్యత ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుంది. ముగ్గురు అభ్యర్థులకు నలుగురు పోటీలో ఉండి.. వంద మంది ఓట్లేస్తే మొదటి రౌండ్ పోల్స్లో, ప్రతి మొదటి ప్రాధాన్యత ఓటు విలువ 100 పాయింట్లుగా నిర్ణయిస్తారు. అభ్యర్థి ఓటు వేసిన మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యను ఎన్నికలు జరిగే సీట్ల సంఖ్యతో డివైడ్ చేయడం ద్వారా పొందిన కోటీన్ కంటే ఒక పాయింట్ ఎక్కువ సాధించాలి. కౌంటింగ్ తర్వాత ఎవరికి ఎక్కువ పాయింట్లు వస్తాయో ఆ ముగ్గిరినే విజేతగా ప్రకటిస్తారు. పార్మెంట్ ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలోనే రాజ్యసభ ఎన్నికలు వస్తున్నందున ఆ సమయంలో ఫిరాయింపులు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. కాంగ్రెస్ పార్టీ తో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లోకి వచ్చారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ కు అవసరమైనప్పుడు మద్దతు ఇస్తానని చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రకరకాల సమస్యలు ఉన్నాయి. వారు ప్రభుత్వంపై యుద్ధం చేయలేకపోవచ్చు. అయితే కాంగ్రెస్ పార్టీకి కావాల్సింది నాలుగైదు మంది ఎమ్మెల్యేలు అయితే ఇలాంటి రిస్క్ తీసుకోవచ్చు కానీ.. ఇరవై మందికిపైగా ఆకర్షించి అభ్యర్థిని నిలబెట్టడం సరి కాదన్న అంచనాలు సహజంగానే వస్తాయి. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ బలానికి తగ్గట్లుగా అభ్యర్థులను నిలిపి ఏకగ్రీవంగా గెలిపించుకోవడానికే మొగ్గు చూపే వీలుంది. రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్లో భారీ సంఖ్యలో ఆశావహులున్నారు.


# బర్రెలక్కపై అనుచిత వ్యాఖ్యలు

### రాంగోపాల్ వర్మపై కేసు, తమిరికొడతామంటూ వార్నింగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సినిమాలతోనే గాక, వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో ఉండే సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మకు షాక్ తగిలింది. ఇటీవల తాను తెరకెక్కించిన 'వ్యూహం' సినిమా విషయంలో రాంగోపాల్ వర్మ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. అంతేగాక, తనను విమర్శించేవారికి తనదైన శైలిలో రివర్స్ కౌంటర్లు ఇస్తున్నారు ఆర్జీవీ. అయితే, ఈ సందర్భంలో రాంగోపాల్ వర్మ మరో వివాదంలో చిక్కుకున్నారు. బర్రెలు కాస్తూ సోషల్ మీడియాలో ఫేమస్ అయిన బర్రెలక్క అలియాస్ కర్నె శిరీష ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి సంచలనం సృష్టించింది. కొల్లాపూర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బర్రెలక్క ప్రధాన రాజకీయ పార్టీలకు ఏమాత్రం తగ్గకుండా ప్రచారం నిర్వహించింది. అంతేగాక, ప్రజలు, యువత మద్దతు చూరగొన్నది. అయితే, ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ రాజకీయాల్లో మాత్రం చర్చనీయాంశంగా మారారు బర్రెలక్క. ఈ నేపథ్యంలో రాంగోపాల్ వర్మ పలుమార్లు బర్రెలక్క గురించి వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీకి బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా రాలేదంటూ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో బర్రెలక్కపై అనుచిత వ్యాఖ్యలు చేశారు రాంగోపాల్ వర్మ. దీంతో బర్రెలక్క తరవున ఆమె లాయర్.. రాంగోపాల్ వర్మ మీద మహిళా కమిషన్లో కేసు నమోదు చేశారు. రాంగోపాల్ వర్మ మాట్లాడిన మాటలు సరికాదని ఈ సందర్భంగా బర్రెలక్క తరవు న్యాయవాది అన్నారు. ఊరు పేరు లేని ఆవిడ (బర్రెలక్క) చాలా ఫేమస్ అయిపోయింది. బర్రె లెక్క కాస్త ఉంటుంది. బర్రెలు లక్క ఆమె మాట కూడా వింటున్నారు. అందుకే ఆమెను బర్రెలక్క అంటారు' అని రాంగోపాల్ వర్మ వ్యాఖ్యానించినట్లు సదరు లాయర్ వెల్లడించారు. ఇలాంటి మాటలు సరికాదన్నారు. 'రాంగోపాల్ వర్మ నువ్వు బతకాలి అనుకుంటే బ్లూ ఫిలిమ్స్ తీసుకుని బతుకు కానీ మా ప్రాంత బిడ్డలు ఎదగాలి అనుకుని ప్రయత్నం చేస్తుంటే.. ఇలా చేయడం తప్పు' అని న్యాయవాది పేర్కొన్నారు. ఈ విషయంపై మరింత పోరాటం చేస్తామన్నారు. ఇలాంటి మాటలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే.. తెలంగాణ నుంచి తరిమికొడతాం అని ఆయన వర్మను హెచ్చరించారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
29 డిసెంబర్ 2023






"పుస్తకం హస్త భూషణం" అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపంతో జీవితంలో వెలుగులు నింపేది చదువు మాత్రమే. దానికి మన ముందుతరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషల, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించి శ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తకరూపంలో ఇంతకు మునుపు ఎన్నో పురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంతో చాలావరకు మూతబడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడం వల్ల, పుస్తక పఠనం తగ్గిపోయింది. కారణంగా ఎన్నో ఆధ్యాత్మిక, తత్త్వ, తర్క సామాజిక, ప్రాపంచిక విషయాలకు మనం దూరంగా జరిగి పోవడం వల్ల వితండ వాదాలకు, విపరీత ధోరణులకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండా పోతోంది.ఎన్నో శతకాలు, సంగీత ప్రధానమైన గీతాలు, రామాయణం, భారతం, భాగవతం లాంటి కావ్యాలు చదవాలనుకునేవాళ్ళకు పుస్తకాల షాపుల్లోను, ఇంటర్నెట్‌లోను అందుబాటులో ఉన్నాయి. పాత తరంలోని వాగ్గేయకారులు, వేద పండితులు, తర్కశాస్త్ర పండితులు సంస్కృతం, ఆంగ్లం, హిందీలో గ్రంథస్థం చేసినవాటిని నేటితరం కవులు సేకరించి సులభతరమైన తెలుగులోకి అనువదించి అందించినా మనం తీరికలేదంటూ వాటిని చదవలేకపోతున్నాం. 'చిరిగిన చొక్కా తొడుక్కున్నా

## జ్ఞాన సంపదను సముపార్జించుకునే సాధనం పుస్తక పఠనం

ఫర్వాలేదు ఒక పుస్తకం కొనుక్కొని చదవమని' పెద్దలు చెప్పారు. యద్దనపూ సులోచనారాణి, యండమూరి వీరేంద్రనాథ్, కోడూరి కౌసల్యాదేవి, మధుబాబు, పోల్కంపల్లి శాంతాదేవి, కొమ్మూరి వేణుగోపాలరావు లాంటి చాలామంది రచయితల నవలల్లో పాత్రలు కళ్ళకు కట్టినట్లుగా ఉండి నాడు పుస్తకాలను అద్దెకు తెచ్చుకుని మరీ చదివేవారు. కొన్ని నవలలు సినిమాలుగా చిత్రీకరించబడి విపరీతమైన ప్రజాదరణ పొందాయి. చిన్నతనం నుండి పిల్లలకు చదివే అలవాటు చేస్తే వారు విజ్ఞాన పుష్పాలై వికసించి ఈ సమాజంలో విజ్ఞాన పరిమళాలు వెదజల్లుతారు.హ్యారీ పోర్టర్ లాంటి ఇంగ్లీషు నవలలు ప్రపంచవ్యాప్తంగా పొందిన ఆదరణను చూస్తే పుస్తక ప్రాధాన్యం తెలుస్తుంది. అనేకమంది రచయితలు భిన్నమైన ప్రాపంచిక విషయాలను విభిన్నరూపాల్లో పిల్లలకు, విద్యార్థులకు, ప్రజలకు అర్థమయ్యేవిధంగా తయారు చేసిన పుస్తకాలు ఈ సీజన్లో పుస్తక మహోత్సవాల రూపంలో ఒకేచోట దొరుకుతాయి. గాఢ నిద్రలో స్వప్నలోకంలో విహరించినట్లే పుస్తక ప్రపంచంలో విహరించి విజ్ఞాన రసాస్వాదనచేస్తే అది నవరసాలతో మిళితమైన ప్రకృతిని మన కళ్ళముందుంచుతుంది. మేలిమైన స్నేహితులకంటే కంటే మేలు చేకూర్చే పుస్తకమే మంచి నేస్తం. బ్రతుకుదెరువుల చదువులు బదులకే పరిమితమై పుస్తక పఠనాన్ని విస్మరిస్తే ఈ సమాజంలోని అనేక పాత్రలను, వాటి భావాల పరంపరల సమూహాలతో అల్లబడిన అనేక కథలు, వ్యాసాలు, కవితలు, పాటల రూపాలు, ప్రాంతీయ మాండలికాల గురించి అవగాహన లేకుండా పోతుంది. పుస్తకమే గురువైన రోజున నేర్చుకునే ఖర్చు కూడా తగ్గుతుంది. అన్ని రంగాలలోని విషయాలను అక్షరాలతో ఆకళింపుచేసుకోగలిగిన అవకాశం శిక్షించని గురువైన పుస్తకంతోనే లభిస్తుంది. అముద్రితాలైన పుస్తకాలెన్నో మనకు అందుబాటులో లేవు. బుక్స్ రేటుపైన డిస్కౌంట్ పెట్టినా చదివే వారు లేక పాతపుస్తకాల షాపులకు, లేదా రీసైక్లింగ్ కాటాలకు చేరటం దురదృష్టం. చాలామంది పుస్తకాలను మరో తరానికైనా ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఉచితంగా కూడా పంచుతున్నారు. పుస్తక పఠనం అలవాటుగా చేసుకున్నట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకగలిగే సామర్థ్యం ఏర్పడుతుంది.మనిషి శరీరంపై ధరించినవాటన్నికంటే చేతిలో పుస్తకానికి విలువ ఎక్కువ. పిల్లలకైనా, పెద్దలకైనా పుస్తక పఠనం మెదడును చురుకుగా ఉంచుతుంది. గొప్ప గొప్ప వాళ్ళ విషయాలు తెల్సుకొని స్ఫూర్తిని పొందవచ్చు. అన్ని భాషల మీద పట్టు సంపాదించవచ్చు. బహుముఖ ప్రయోజనమమైన పుస్తక పఠనంపై ఆసక్తి చూపడం సర్వత్రా మంచిది

### విద్యుత్ మీటర్ల మీద ముఖ్యమంత్రి బొమ్మలా ! షాక్ కొట్టదా !

ముఖ్యమంత్రి జగన్ కు బొమ్మల పిచ్చి చాలా ఎక్కువగా ఉన్నట్లు ఉంది . గతంలో ఏముఖ్యమంత్రికి లేని విధంగా కరెంట్ మీటర్ల మీద బొమ్మలేమిటి ? నవ్వుకుంటున్నారు. అలాగె పొలాల గట్లమీద సర్వే రాళ్లమీద బొమ్మలు .వీటిమీద కుక్కలు మూత్రము పోస్తున్నాయి. కాళ్లకు బురద అయినప్పుడు , ఆబురద తుడుచుకోటానికి పనికొస్తాయి ఈరాళ్ళు . అలాగె రేషన్ కార్డుల మీద , పట్టాదారుల పాస్ పుస్తకాల మీద ,బడిపిల్లల సంచులమీద ఎక్కడబడితే అక్కడ ఎందుకీ బొమ్మలు ? రాజాధిరాజా రాజ మార్తాండ అనుకుంటున్నట్లుది. వీలయితే రూపాయి నోట్లమీద కూడా వేసుకుంటాడేమో !ఈయనకు కేంద్రము అనుకూలమేకదా ! అలోచన రాలేదట్లుంది .వస్తె ఇంతకంటే మంచి అవకాశంరాదు. ముఖ్యమంత్రిగారూ రూపాయి నోట్లమీద కూడా బొమ్మలు వేయించుకోండి.అవకాశం పోతే మరల రాదు .

**నార్నెవెంకటసుబ్బయ్య. , 9290617819**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కాంగ్రెస్‌లో షర్మిల చేరికకకు ముహూర్తం ఖరారు

**బి. వెంకట రమణ**
**94407 40015**

■ జనవరి మొదటి వారంలో కాంగ్రెస్‌లో చేరే చాన్స్ ■ ఏపీలోనూ పూర్వ వైభవం సాధించాలని తహతహ ■ ఏపీలో పలు గ్యారెంటీలు ఇచ్చేందుకు నేతలు రెడీ ■ షర్మిళకు కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై చర్చ ■ ఏపీ పరిశీలకురాలా? అధ్యక్ష బాధ్యతలా? అని గుసగుస

దక్షిణాదిలో వరుసగా దక్కిన విజయాలతో కొత్త ఉత్సాహం మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు దక్షిణాదిలోని మరో రాష్ట్రమైన ఏపీపైనా దృష్టిపెట్టిందని తెలుస్తుంది. కర్ణాటక, తెలంగాణలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన ఉసాహంతో... ఏపీలోనూ పూర్వ వైభవం సాధించాలని భావిస్తూ ఆదిశగా పావులు కదపాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నేతలత్తో ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలు కీలక సమావేశం నిర్వహించారని.. ఈ నేపథ్యంలో షర్మిళకు కీలక బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారని సమాచారం. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో మలుపు తిరగబోతున్నాయి. వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ తో తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన వైఎస్ షర్మిల జనవరి మొదటి వారంలో ఆమె కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో చర్చలు జరిగిపోయినట్టు రెండు పార్టీల నేతలు చెప్పుకుంటున్నారు.

నిజానికి తమ ఓటు బ్యాంకు జగన్‌కు వెళ్లిపోయిందని గ్రహించిన హస్తం నేతలు ఇప్పుడు షర్మిలను చేర్చుకొని ఆ ఓటు బ్యాంకు తిరిగి పొందాలని భావిస్తున్నారు. అసలు తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనే టాక్ వచ్చింది. తెలంగాణ కాంగ్రెస్ నుంచి కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో జాయినింగ్‌ను వాయిదా వేశారు. షర్మిలను పార్టీలో చేర్చుకుంటే తెలంగాణలో వ్యతిరేకత వస్తుందని చెప్పడంతో వెనక్కి తగ్గారు. ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున ఆ ప్రక్రియను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నారు. కర్ణాటక, తెలంగాణల్లో అధికారంలోకి వచ్చినంత ఈజీ కాదు ఏపీలో తిరిగి పూర్వ వైభవం తెచ్చుకోవడం అనే కామెంట్లు వినిపిస్తున్నప్పటికీ... ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు ఏపీకి సంబంధించి ప్రధానంగా మూడు అంశాలపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ మూడు అంశాల్లోనూ షర్మిళకు కీలక బాధ్యతలు అప్పగించే అంశం ఒకటి అని సమాచారం. అయితే... ఈ విషయంలో షర్మిళ కోరికను మన్నిస్తూనే.. సేవల వినియోగంలో సరికొత్త నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.

ఇందులో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఏపీలోనూ ఘర్ వాపసీకి శ్రీకారం చుట్టాలని నిర్ణయించిందని తెలుస్తుంది. ఇందులో




భాగంగా... పార్టీని విడిచి వెళ్లిన వారికి ఇప్పటికే ఆహ్వానం పలికిందని సమాచారం. ఇదే సమయంలో కర్ణాటక, తెలంగాణల్లో కలిసివచ్చిన గ్యారెంటీలను కూడా ఏపీలో అప్లై చేయాలని చూస్తున్నారట. ఇందులో భాగంగా ఏపీలో ఎలాంటి గ్యారెంటీలు ఇస్తే బాగుంటుందనే విషయంపై దృష్టిపెట్టారని తెలుస్తుంది. ఇక మూడోదిగా... వైఎస్ షర్మిళ ఏపీ పీసీసీ చీఫ్ చేయాలని కాంగ్రెస్ అధిష్టాణం భావించిందని చెబుతున్నారు. అయితే... షర్మిళ మనసంతా తెలంగాణపైనే ఉందని సమాచారం. దీంతో ఆమె ఏపీలో పీసీసీ బాధ్యతలు తీసుకుని, తెలంగాణకు దూరం అవ్వడానికి ఏమాత్రం సుముఖంగా లేరని కొందరు చెపుతున్నా... తన రాజకీయ భవిష్యత్ దృష్ట్యా అంగీకరించినట్టు సమాచారం.

జనవరి మొదటి వారంలో మంచి ముహూర్తం చూసుకొని ఢిల్లీ వేదికగా షర్మిల కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. అనంతరం ఎన్నికల సమయం నాటికి కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ టీడీపీ - జనసేన కూటమి హోరాహోరీగా పోటీ పడుతున్నాయి. గెలుపు విషయంలో ఎవరి ధీమాలో వాళ్లు ఉన్నారు. బీజేపీ ఉన్నప్పటికీ పోటీలో లేదని చెప్పుకోవాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి షర్మిల వెళ్లడంతో ద్వారా పార్టీకి ఎంత వరకు మేలు జరుగుతుందనే చర్చనీయాంశం.

అలాంటప్పుడు షర్మిళ పీసీసీ చీఫ్ కానిపక్షంలో ఘర్ వాపసీకి ఆదిలోనే హంసపాదు ఎదురయ్యే ప్రమాదం లేకపోలేదు! వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను మారుస్తున్నారు. దీని కారణంగా అసంతృప్తులు పెరిగిపోతున్నారు. చాలా మంది నేతలు వేర్వేరు పార్టీల వైపు చూస్తున్నారు. కొందరు టీడీపీ, జనసేన, బీజేపీలోకి వెళ్లలేక వైసీపీలో ఉండలేక ఉక్కపోత అనుభవిస్తున్నారు. అలాంటి వారందరి కోసం కాంగ్రెస్ ప్లాట్‌ఫామ్ రెడీ చేస్తోందని టాక్ నడుస్తోంది.

ఇప్పుడు జగన్ వైఖరి నచ్చక, ఆయనతో ఉండలేక వేరే పార్టీల్లోకి వెళ్లలేని వారంతా కాంగ్రెస్ వైపు చూస్తారని అధినాయకత్వం భావిస్తోంది. ఇప్పుడు నాయకులతో అది సాధ్యమయ్యేది కాదని... షర్మిల లాంటి ఫేస్ ఉంటే కచ్చితంగా వారంతా కాంగ్రెస్ వైపు చూస్తారని అంచనా వేసుకుంటున్నారు. అందుకే షర్మిల చేరికను స్వాగతిస్తున్నారు నాయకులు దీంతో... షర్మిళ ఫేస్ ను ఫేం ను ఎలాగైనా ఏపీలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టాణం... ఏపీ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా అయినా బాధ్యతలు స్వీకరించాలని ఒత్తిడి తెస్తుందని సమాచారం! రాష్ట్రంలో ప్రియాంక పర్యటన పైన క్లారిటీ రానుంది. ఇక..వచ్చే ఎన్నికల్లో షర్మిల పోటీ చేస్తారని సమాచారం.మరి ఈ సమయంలో షర్మిళ.. కాంగ్రెస్ పెద్దలకు ఏమి చెప్పబోతుంది? ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది? అనేది ఆసక్తిగా మారింది. ఏది ఏమైనా... షర్మిళ ఫేమును ఏపీలో వాడుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఆమె నిర్ణయం కోసం వెయిటింగ్... అని తెలుస్తుంది! ప్రస్తుతం హస్తిన కేంద్రంగా ఈ ప్రచారం ఊపందుకోవడం గమనార్హం! ఏపీలో తన అన్న ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నుంచి ఎలాంటి పాత్ర పోషించటానికి సిద్ధం అవుతారా..దూరంగానే ఉంటారా అనేది షర్మిల స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# భిన్నమైన తీరుగా నూతన క్రిమినల్ చట్టాల ప్రభావం!

**గోవింద్ గద్వాల్**
**9392094078**

■ గతం లో ఉన్న క్రిమినల్ చట్టాల లోపాల సవరణలు ■ నూతనంగా చట్టాల్లో అనేక ప్రధాన మార్పు చేర్పులు ■ న్యాయస్థానాల్లో జాప్యం తగ్గడం వల్ల ప్రజలకు అనేక సమస్యలు ■ సరైన సత్వర న్యాయాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశం ■ ఇక న్యాయస్థానాలలోనూ విచారణలు శరవేగం తథ్యం

మన దేశంలో స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ ప్రభుత్వం లా కమీషన్స్ వరుసగా 1833, 1853, 1861, 1879 సంవత్సరాల్లో వేసి వివిధ చట్టాల రూపకల్పనకు నాంది పలికి మన దేశంలో ఉన్న ప్రస్తుత క్రిమినల్ చట్టాలైన భారతీయ పీనల్ కోడ్ మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ అదేవిధంగా ఇండియన్ ఎవిడన్స్ యాక్ట్‌ను రూపొందించడం జరిగింది కానీ, ప్రస్తుతం ఇవే చట్టాలను నూతనంగా రూపొందించడానికై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతూ మార్చి 2020 సంవత్సరంలో క్రిమినల్ చట్టాల్లో మార్పు చేర్పులకై ప్రతిపాదనలను మరియు సూచనలను చెయ్యడానికి ఒక ప్యానెల్ ని ఏర్పాటు చేసింది అంతేకాకుండా ఇదే ప్యానెల్ చేసిన ప్రతిపాదనలపై ఫిబ్రవరి నెల 2022 సంవత్సరంలో ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకి అవకాశాన్ని ప్రజలందరికి ఇచ్చి చరిత్ర లో మొదటిసారిగా చట్టాల రూపకల్పనలో ఒక ప్రత్యేక విధానం ద్వారా ప్రజల సూచనలను తీసుకోవడం జరిగింది. పై విధంగా గత,ప్రస్తుత క్రిమినల్ చట్టాల రూపకల్పనకు మరియు మార్పునకై చర్యలు తీసుకోవడం జరిగింది అయితే వీటి ప్రభావం సమాజం లో భిన్నమైన రీతిలో ఉండనుంది.

గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలను రూపొందించింది బ్రిటీష్ ప్రభుత్వం కావడం అంతేకాకుండా భారతదేశం వనరులను దోపిడీ చేసి తమ దేశానికి తరళి%శీ%చడమే ప్రధాన లక్ష్యంగా రూపొందించడం అదే విధంగా భారతీయులను అణచివేసే కుట్రతో భారతీయులపై తీవ్రమైన వ్యతిరేఖత చూపించే భావంతో చట్టాల రూపకల్పన జరిగిందని చెప్పవచ్చు. అంతేకాకుండా వారు చేసిన ఈ క్రిమినల్ చట్టాల్లో దాదాపు 400 సార్లు 'బ్రిటీష్ క్రౌన్ 'అనే పదాన్ని వినియోగించడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వం చేసిన ఈ క్రిమినల్ చట్టాలు ఇప్పటికీ అంటే దాదాపు 75 సంవత్సరాలుగా ఇంకా అమలులో ఉండడం ఒక చేదు అనుభవంలాంటిదే అని భావించవచ్చు. ఇంకా వీటితో పాటు ఈ చట్టాల్లో చాలా సందర్భాల్లో లింగ తటస్థత లోపించడం కూడా గమనించవచ్చు అంతేకాకుండా చట్టాల అమలులో క్లిష్టమైన నిర్మాణం ఉండడం వల్ల న్యాయస్థానాల్లో తీర్పు ఆలస్యం అవ్వడం జరుగుతుంది. పై విధంగా గతంలో బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిమినల్ చట్టాలు వివిధ రకాలుగా ప్రస్తుత కాలానికి సరితూగడం లేదని వాటి మార్పు ప్రస్తుతం మన దేశ విధి విధానాలను మరియు భవిష్యత్ ను అనుసరించే విధంగా ఉంటే



మంచిదని భావించవచ్చు.

గతం లో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ 1860 లో 576 సెక్షన్స్ ఉండగా ఇందులోని 175 సెక్షన్ లను సవరించారు 8 నూతన సెక్షన్ లను తీసుకొచ్చారు మరియు 22 సెక్షన్ లను తొలగించారు ఈ విధంగా ఇదే చట్టం స్థానంలో తెచ్చిన ఈ నూతన భారతీయ న్యాయ సంహిత చట్టం లో 356 సెక్షన్స్ ఉన్నాయి ఈ చట్టం ప్రధానంగా అసలు ఏది నేరం మరియు నేరం చేసిన నేరస్థులను శిక్షించే పద్ధతి గురించి తెలియచేస్తుంది అదే విధంగా గతంలో ఉన్న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లో 484 సెక్షన్స్ ఉండగా ప్రస్తుతం దీని స్థానంలో తెచ్చిన నూతన భారతీయ నాగరిక సురక్షా సంహిత లో 533 సెక్షన్స్ ఉన్నాయి ఈ చట్టం ప్రధానంగా వ్యక్తి యొక్క నిర్బంధం, విచారణ, నిర్బంధించిన వ్యక్తికి జామీను ఇచ్చు పద్ధతి, కేసు పూర్తి వ్యవహార శైలినీ తెలియచేస్తుంది అదే విధంగా ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 లో 167 సెక్షన్స్ ఉండగా ప్రస్తుతం దీని స్థానంలో కొనసాగనున్న నూతన చట్టమైన భారతీయ సాక్ష్య చట్టం లో 170 సెక్షన్స్ ఉన్నాయి ఈ చట్టం ప్రధానంగా ఒక కేసు లో అనుమతించదగ్గ సాక్ష్యం గురించి సాక్ష్యం నిరూపణ భాధ్యతను గురించి నిపుణుల అభిప్రాయాల గురించి తెలియచేస్తుంది.

చట్టాల్లో సరికొత్త నేరాలుగా స్నాచింగ్ (అపహరణ మోబ్ లించింగ్ (ముకోన్మాదం ) వివాహం చేసుకోవడం అనే నకిలీ వాగ్దానం అదే విధంగా ప్రశ్నపత్రాల లికేజీ దీనితోపాటు ఎటిఎం దొంగతనం మరియు పొంజి స్కీం వంటి వాటిని నేరాలుగా చేర్చడం జరిగింది ముఖ్యంగా ఈ నూతన భారతీయ నాగరిక శిక్షా సంహిత లో సెక్షన్ 105 ప్రకారం సెర్చ్ మరియు సీజర్ ప్రొసీజర్ ని ఆడియో మరియు వీడియో ద్వారా అనుమతించి అధికారాన్ని ఇవ్వడం జరిగింది అదే విధంగా ఈ నూతన భారతీయ సాక్ష్య సంహితలో సెక్షన్ 61 ప్రకారం ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ రికార్డింగ్ ని సాక్ష్యం గా అనుమతించడం అనేది ప్రస్తుత కాలంలో ఒక ప్రధాన అంశంగా భావించవచ్చు అంతే కాకుండా తొలగించిన వాటిలో గతంలో ఇండియన్ పీనల్ కోడ్ లో ఉన్న సెక్షన్ 124 రాజద్రోహం, 309 ఆత్మహత్యా ప్రయత్నం ప్రధానంగా నిలుస్తున్నాయి ఈ రెండింటిని నేర జాబితా నుండి తొలగించడం అత్యంత సరైన నిర్ణయంగా భావించవచ్చు అదే విధంగా ఈ నూతన చట్టాలు ఉగ్రవాదం , వేర్పాటువాదం మరియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే సాయుధ తిరుగుబాటు అణచివేతకు కఠినమైన విధి విధానలను చట్టాల్లో రూపొందించడం జరిగిందని చెప్పవచ్చు.

ఈ చట్టాల ప్రధాన ఉద్దేశం సరైన న్యాయాన్ని సత్వరంగా అందించడమే అని తెలుస్తున్నది కారణం కాల పరిమితి విధింపు అంటే ఒక కేసు నమోదు అయినప్పటి నుండి 3 సంవత్సరాలలోనే ఆ కేసును పూర్తిగా జరిపించి న్యాయస్థానం నుండి తీర్పు ఇవ్వాలనే విధానాన్ని చట్టంలో చేర్చడం ఈ విధానం వల్ల ఇకపై న్యాయస్థానాల్లో జాప్యం తగ్గడం వల్ల ప్రజల అనేక సమస్యలు అతి తక్కువ కాలంలోనే పరిష్కరించబడతాయి కావున ప్రజలు న్యాయస్థానాల్లో న్యాయం అతి తక్కువ కాలంలో దొరుకుతుందని నమ్మడం న్యాయస్థానాలపై అత్యంత విశ్వాసాన్ని పెంచుకునే మంచి తరుణం ఏర్పడనుండడం గర్వకారణం అంతేకాకుండా ఈ చట్టాలు సత్వర న్యాయం, న్యాయమైన విచారణ, న్యాయమైన పరిహారం ప్రజలకు అందించేందుకు రూపొందించడం అత్యంత కీలకమైన అంశంగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా 75 సంవత్సరాల స్వాతంత్ర్య కాలం లో ఇంకా బ్రిటీష్ వారి ప్రాభల్యం మన దేశ చట్టాల్లో ఉండడం అనేది మన దేశ ఔన్నత్యాన్ని తగ్గించే దిశగా ఉన్నందున ఈ దిశను ఔన్నత్యాన్ని పెంపొందిచే విధంగా మార్పు చెయ్యడం అనివార్యం గా భావించవచ్చు.

# వెనక్కి తగ్గని ఏపీ సీఎం జగన్

■ విమర్శలొచ్చినా అభ్యర్థుల మార్పుకే నిర్ణయం ■ ప్రజల్లో వ్యతిరేకత. సర్వేల ఆధారంగా మార్పులు ■ 175లక్ష్యంగానే ఛేంజస్ ఉన్నాయంటున్న వైసిపి ■ ఇప్పటికే పలువురు నేతలు పక్క చూపులు ■ ఎమ్మెల్యేలలో ఏభై మందికి సీట్లు హుళక్కన్న ప్రచారం

**మణికంఠ శ్రీనివాస్ కలివరపు**
**94408 28164**

మూటగట్టుకుంటున్న సిట్టింగులను పక్కనపెట్టి.. గెలిచేవారికే సీటు ఇవ్వాలని నిర్ణయించారు సీఎం జగన్మోహన్‌రెడ్డి. అయితే ఏపీలో వైసీపీ ఎన్నికల వ్యూహం బెడిసికొట్టేలా ఉంది. మార్పుల చేర్పులంటూ వేసుకున్న ప్లాన్ జగన్‌కు తలనొప్పిగా మారింది. కొద్దిరోజులుగా మార్పు- చేర్పులతో పార్టీలో అలజడి మొదలైంది. మూడు నెలల ముందే వైసీపీ ఎమ్మెల్యేలకు సీఎం జగన్ వీఆర్ఎస్ ఇస్తున్నారని విపక్షాలు అంటే.. వై నాట్ 175లక్ష్యంగానే ఛేంజస్ ఉన్నాయంటోంది అధికారపార్టీ. రోజు రోజుకి పెరుగుతున్న అసంతృప్తుల జ్వాలతో అమోయంలో పడింది వైసీపీ అధిష్టానం.

ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో క్లీన్ స్వీప్ దిశగా.. 175 సీట్లే టార్గెట్‌గా జగన్ ఎన్నికల వ్యూహాలు రచిస్తున్నారు. ఇందులో భాగంగానే మార్పులు చేర్పులపై ఫోకస్ పెట్టారు. దీంతో పలువురు నేతలు పక్క చూపులు చూడగా.. మరికొందరు పార్టీకి గుడ్‌బై చెప్పి భవిష్యత్ కార్యాచరణను మొదలు పెట్టేశారు. దీంతో పైకి అంతా ఒకే అని గాంభీర్యం ప్రదర్శిస్తున్నా వైసీపీ అగ్రనాయకత్వం లోలోపల మాత్రం ఆందోళనకు గురవుతోంది. ముఖ్యమంత్రి జగన్ నాలుగు నెలల క్రితమే పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలోనే సీట్ల కేటాయింపు, కొందరి మార్పుపై ప్రకటన చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికి టిక్కెట్లు ఇచ్చి దెబ్బతిన్నారన్న అభిప్రాయం ఉంది. ఆ కారణంగానే సీఎం జగన్ ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదు. నిజానికి ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడో కొందరు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు



అంశాల ఆధారంగా నిర్ణయించుకుంటారు.

కాగా.. మొన్నటి వరకూ 40 మందికి టికెట్లు లేవన్న అధిష్టానం.. అసంతృప్తుల జ్వాలతో బుజ్జగింపుల పర్వం మొదలు పెట్టింది. ఈ మేరకు 40 నుంచి ఇప్పుడు 20కి కుదించేసింది. ఆ 20లో ఆరుగురికి రాజ్యసభ్య సభ్యులుగా, మిగిలిన వారికి రాష్ట్ర స్థాయిలో పదవులు, ఎమ్మెల్సీలుగా హామీ ఇచ్చి బుజ్జగిస్తోంది. అధికార వైసీపీలో నియోజకవర్గ ఇన్‌చార్జుల మార్పు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో గుబులు పుట్టిస్తోంది. ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జ్ లను మార్చిన అధిష్టానం%శా% తాజాగా మరికొందరిని తాడేపల్లి పిలిచిమరీ భవిష్యత్తుపై స్పష్టత ఇస్తోంది. గడిచిన రెండు రోజులుగా 20మందికి పైగా నేతలు సీఎం జగన్‌తో సమావేశమయ్యారు. సర్వేల ఆధారంగా కొందరికి టికెట్ ఇవ్వడం నిరాకరిస్తోంది పార్టీ. మరికొందరికి స్థానచలనం తప్పడం లేదు. తాజాగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను రాజమండ్రి ఎంపీగా బరిలో దింపాలని నిర్ణయించారు సీఎం జగన్.

జగన్ మార్పులు చేర్పులతో తమ సీటుకు ఎసరు పడుతుందనున్న నేతలంతా టీడీపీ, జనసేన వైపు చూస్తున్నారు. నెల్లూరు, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో నేతలు సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఆర్కే, రాంబాబుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పార్టీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. తమకు టికెట్లు రావంటూ కొందరు ప్రచారం చేస్తే ఆనందపడుతున్నారని.. తమకు అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా జగనన్న సైనికురాలుగా ఉంటామన్నారు మంత్రి రోజా.మరోపక్క వైసీపీ అభ్యర్థుల జాబితా ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ రెండ్రోజుల్లో సుమారు 50 నుంచి 60 మంది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ లిస్టులో కొందరు కొత్తవారికి అవకాశం కల్పిస్తుండగా.. మరికొందరికి స్థానాలు మార్చే ఛాన్స్ ఉంది. అలాగే ఇంకొందరు నేతలను పక్కన పెట్టినట్టు ప్రచారం. ఇక ఎన్నికల ఎత్తుగడలో భాగంగా జనవరి 1 నుంచి ప్రారంభంకానున్న పెన్షన్ల పెంపులో కొత్త ఇన్‌చార్జిలను భాగస్వామ్యం చేయాలన్న యోచనలో ఉంది జగన్ సర్కార్.

ఇకపోతే వైసీపీ అధిష్టానం తీరుతో తాను ఎన్నికల్లో పోటీ చేయనంటూ బహిరంగంగా ప్రకటించారు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు. మరోపక్క తాడేపల్లి వెళ్లిన మాగుంట ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. రెండు నిమిషాలు సాయిరెడ్డితో మాట్లాడి వెనువెంటనే తిరిగి వెళ్లిపోయారు. అలాగే ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని విజయసాయిరెడ్డిని కలిసినా కూడా.. అన్ని విషయాలు సీఎంతోనే మాట్లాడుతానని.. ఇతర నియోజకవర్గాల విషయాన్ని పట్టించుకోనని తేల్చేశారు.ఇక ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, కొండపి మాజీ ఇన్‌చార్జి వెంకయ్య.. విజయసాయిరెడ్డి ముందు తమ ఆగ్రహావేశాలను వెళ్లగక్కారు. మేరుగ నాగార్జున నోరు విప్పకపోగా.. ఆదిమూలపు సురేష్ తనకు గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. వైసీపీలో ముసలం ముదరడంతో రానున్న రోజుల్లో సరికొత్త పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.వై నాట్ 175 అంటున్న అధికారపార్టీ కీలక నియోజకవర్గాల్లో . కొత్త ప్రయోగాలతో గెలుపు లక్ష్యంగా తాడేపల్లిలో మంత్రాంగం జరుగుతోంది. భారీ మార్పులతో అధికారం మళ్లీ దక్కుతుందా? లేక బూమరాంగ్ అవుతుందా? అన్నది వేచి చూడాల్సిన అంశం.

# వేగంగా భారత అభివృద్ధి అసోచం నివేదిక



న్యూఢిల్లీ : 2024 లో ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య వేగవంతమైన వేగంతో భారతదేశం ఉన్నత స్థితిని చేరుకోనుందని, రైల్వే మరియు ఏవియేషన్ అసోచం తెలిపింది. అసోచం కార్యదర్శి జనరల్ మిస్టర్ దీపక్ సూద్ మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థూల చిత్రం మొత్తం ఆర్థిక వ్యవస్థతో ఏడు శాతం ధోరణి వృద్ధి తరువాత క్లిష్టమైన బిల్డింగ్ బ్లాక్స్ కలిపి ప్రకాశవంతమైన అవకాశాలను ఇస్తుంది, అని చెప్పారు. అసోచం ప్రకారం, ఆర్థిక, నిర్మాణం, హోటళ్ళు, ఏవియేషన్, ఆటోమొబైల్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర ఉత్పాదక ప్రాంతాల నేతృత్వంలోని ఇండియా ఇంక్ కొత్త సంవత్సరంలో పనితీరును మరింత మెరుగుపరచడానికి బలమైన పిచ్లో ఉంది. తక్కువ ముడి చమురు ధరల ద్వారా ఈ పథం సహాయపడుతుంది, ముడి పదార్థ వ్యయంపై పెద్ద సానుకూలంగా ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుంది. నిర్మాణం వంటి రంగాలు అనేక సంబంధిత పరిశ్రమలను కలిగి ఉన్నాయి, ఇవి కూడా బపడుతున్నాయి. వీటిలో ఉక్కు, సిమెంట్, మైనింగ్, విద్యుత్ ఉత్పత్తి మరియు వినియోగదారుల మన్నికలు ఉన్నాయి, " అని ఛాంబర్ తెలిపింది.

## సౌర విద్యుత్ రంగంలోకి
# గుజరాత్ రఫియా ఇండస్ట్రీస్

Gujarat Raffia Industries Limited

గాంధీనగర్ : హెచ్డీపీఈ టార్పాలిన్స్, ప్లాస్టిక్ షీటింగ్, గ్రౌండ్ షీటింగ్ తయారీ, ఎగుమతిదారు గుజరాత్ రఫియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ (జీఆర్ఐఎల్) సౌర విద్యుత్ రంగంలోకి అడుగుపెడుతోంది. తన ప్రధాన వ్యాపారంలో సామర్థ్యాన్ని విస్తరించడం, ఎగుమతిని పెంచుకోవడంతో పాటు, కంపెనీ సౌర విద్యుత్ రంగంలోకి ప్రవేశించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. మెషినరీ, సోలార్ ప్లాంట్ల కొనుగోలు కోసం కంపెనీ రుణాలు సమీకరించిందని కంపెనీ తన 2022-23 వార్షిక నివేదికలో పేర్కొంది. 1984లో ఏర్పాటైన గుజరాత్ రఫియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ పీఈ టార్పాలిన్, ప్లాస్టిక్ షీటింగ్, గ్రౌండ్ షీటింగ్, జియోమెంబ్రేన్, టెంట్లు, పెల్లర్లు, పాండ్ లైనింగ్, కెనాల్ లైనింగ్, ఫ్యూమిగేషన్ కవర్, హెచ్డీపీఈ ఓవెన్ బ్యాగ్స్, పీపీ ఓవెన్ బ్యాగ్స్, వర్మిబెడ్, రోప్స్ మొదలైన ఉత్పత్తులను ప్రధానంగా తయారుచేస్తుంది. కంపెనీ ప్లాంట్లు అన్నిరకాల అత్యాధునిక తయారీ సౌకర్యాలను కలిగి ఉన్నాయి. ఇక్కడ మంచి పని వాతావరణం ఉండేలా అత్యుత్తమ నాణ్యతా చర్యలు తీసుకుంటారు. టార్పాలిన్లు, టెంట్లు, జియోమెంబ్రేన్, వర్మిబెడ్, ఆగ్రో షీట్లు, ఫ్యూమిగేషన్ కవర్లు, పీపీ బ్యాగ్స్ వంటి కంపెనీ అందించే ఉత్పత్తులకు నిర్వహణ అస్సలు అవసరం ఉండదు.

# రికార్డు గరిష్ఠాలకు సూచీలు

● సెన్సెక్స్ 303 పాయింట్లు పెరిగి 72,342 వద్ద ట్రేడ్ ● నిఫ్టీ 85 పాయింట్లు పుంజుకొని 21,740 దగ్గర కొనసాగింది

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 303 పాయింట్లు పెరిగి రికార్డు గరిష్ఠమైన 72,342 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 85 పాయింట్లు పుంజుకొని 21,740 పాయింట్ల దగ్గర కొనసాగుతోంది. రెండు సూచీలు ఆరంభ ట్రేడింగ్లోనే జీవనకాల గరిష్ఠాలను అధిరోహించాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 83.28 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఎన్టీపీసీ, జేఎస్డబ్ల్యూ స్టీల్, పవర్గ్రిడ్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ, ఐటీసీ, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, మారుతీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాల్లో ఉన్నాయి.




అమెరికా మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. ఐరోపా సూచీలు అదే బాటలో పయనించాయి. ఆసియా- పసిఫిక్ మార్కెట్లు నేడు సానుకూలంగా కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. గురువారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 79.75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ. 2,926.05 కోట్ల విలువ చేసే భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ. 192.01 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.




# ఈక్విటీ కోసం ఎమ్ఫోర్స్ ఆటోటెక్ లిమిటెడ్ రెడీ

హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖ ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీదారు అయిన ఎమ్ఫోర్స్ ఆటోటెక్ లిమిటెడ్ (ది కంపెనీ) తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ( ను బిఎస్ఈ ఎస్ఎంఈ తో దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సమర్పణలో 55,00,000 ఈక్విటీ షేర్ల తాజా జారీ ఉంది, ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్. నియమించబడింది డిఆర్హెచ్పి ప్రకారం, కంపెనీ రూ. ఐపిఓ నుండి 10 కోట్లు దాని ఇటీవల కొనుగోలు చేసిన అనుబంధ సంస్థ - ఎమ్ఫోర్స్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇఎంఎస్పిఎల్) లో, హిమాచల్ ప్రదేశ్ లోని జర్మ్రజ్ వద్ద కొత్త ఉత్పాదక కర్మాగారాన్ని ఏర్పాటు చేసినందుకు, ఈక్విటీ లేదా రుణ రూపంలో పని చేయవలసిన అవసరాన్ని తీర్చడానికి టర్మ్ లోన్ ఆఫ్ అనుబంధ సంస్థ కోసం మూలధనం మరియు మార్జిన్ డబ్బు మరియు రూ. లింక్ ఇంటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ఎమ్ఫోర్స్ ఆటోటెక్ లిమిటెడ్ రిజిస్ట్రార్. పని మూలధన అవసరాలను తీర్చడానికి మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం 27 కోట్లుగా ఉంది . హిమాచల్ ప్రదేశ్ లోని బాడి ఫిబ్రవరి 2024 లో ప్రారంభమవుతుందని, ఆటోమోటివ్ / ఇంజనీరింగ్ పరిశ్రమలు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసం ఆటోమోటివ్ / ఇంజనీరింగ్ పరిశ్రమలు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసం రోటవేటర్లు / ఇతర వ్యవసాయ పనిముట్లు మరియు వాణిజ్య ఉత్పత్తి కోసంఈఎంపిఎస్ఎల్ తయారు చేయబోతోంది. ఈ ఐపిఓ ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ, ఎమ్ఫోర్స్ ఆటోటెక్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అశోక్ మెహతా మాట్లాడుతూ, వివిధ రకాల డ్రైవ్ట్రెయిన్ భాగాలకు ఒక-స్టాప్ పరిష్కారం కావడం వల్ల మా వినియోగదారులకు ఇష్టపడే సరఫరాదారుగా ఉంటుంది, పెద్దగా ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది లాజిస్టిక్స్ అండ్ మేనేజ్మెంట్ బ్యాండ్విడ్త్. యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్ మరియు భారతదేశంతో సహా దాని ఉత్పాదక సామర్థ్యాలను విస్తరించడానికి మరియు యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా పసిఫిక్ మరియు భారతదేశంతో సహా మా అనుబంధ సంస్థ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెట్టుబడి పెట్టాలని మేము యోచిస్తున్నామన్నారు.

## టెక్నో స్మార్ట్‌ఫోన్ల
# బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పదుకొణె




ప్రీమియం గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ అయిన టెక్నో , భారతీయ సూపర్ స్టార్ దీపికా పదుకొణెని తన బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కేవలం సహకారం కాదు; ఇది యువ, వైవిధ్యమైన మరియు చైతన్యవంతమైన వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నవీన ఆవిష్కరణలను తీసుకురావాలనే టెక్నో పూర్తిస్థాయి నిబద్ధత.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వినియోగదారులను శక్తివంతం చేసేందుకు దీపిక మరియు టెక్నో కలిసి వస్తున్నందున ఉత్సాహం కోసం సిద్ధంగా ఉండండి! ఆమె అద్భుతమైన అందం - స్క్రీన్పై మరియు వెలుపల - టెక్నో యొక్క సాంకేతిక దృశ్యానికి చక్కదనం, తెలివి మరియు బహుముఖ ప్రజ్ఞను జోడిస్తుంది. టెక్నో కేవలం వినోద ప్రపంచంలోనే కాకుండా అంతకు మించి అడ్డంకులను ఛేదించడంలో దీపిక యొక్క నిబద్ధతను జరుపుకుంటుంది. బ్రాండ్ అంబాసిడర్గా, దీపికా బోర్డ్ అంతటా టెక్నో కి ప్రాతినిధ్యం వహిస్తూ, వినూత్నమైన మరియు స్టైలిష్ టెక్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలనే వారి లక్ష్యం సాకారం చేస్తోంది. ఈ భాగస్వామ్యం గురించి దీపికా పదుకొణె మాట్లాడుతూ, ఆవిష్కరణ మరియు స్టైలిష్ స్మార్ట్ఫోన్లకు పర్యాయపదంగా ఉన్న టెక్నో తో భాగస్వామ్యం చేసుకోవటం పట్ల సంతోషిస్తున్నాను. టెక్నో యొక్క జీవనశైలి-అనుకూలమైన విధానం కొత్త తరం యొక్క స్ఫూర్తితో ప్రతిధ్వనిస్తూ, ఆవిష్కరణ, శైలి, రూపకల్పన మరియు ప్రాప్యతను సజావుగా మిళితం చేస్తుంది. నేను రాబోయే అద్భుతమైన అవకాశాల కోసం ఎదురుచూస్తున్నాను.. అని అన్నారు

# స్పిన్నీ యూజ్డ్ కార్ల ట్రెండ్ల ర్యాప్

Spinny

2023లో డిజిటల్ విక్రయాలకు పెరిగిన డిమాండ్తో, భారతదేశం యొక్క ఫుల్-స్టాక్ యూజ్డ్ కార్ మార్కెట్ప్లేస్ అయిన స్పిన్నీ గణనీయమైన వృద్ధిని సాధించింది. 2023 సంవత్సరాంతపు నివేదిక ప్రకారం, ఆన్లైన్ అమ్మకాలలో 13% పెరుగుదలను చూడటం ద్వారా కంపెనీ వినియోగదారుల ప్రవర్తన యొక్క అవగాహనలో మార్పును చూసింది, ఇది 2022లో 48%తో పోలిస్తే 2023లో 70%కి పెరిగింది. ఇది వృద్ధిని సూచిస్తుంది. ఈ సంవత్సరం 73% మొదటిసారి కారు కొనుగోలుదారులతో కంపెనీ దూసుకుపోతోంది డిజిటలైజేషన్ మరియు సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికలతో, స్పిన్నీ గత క్యాలెండర్ సంవత్సరంతో పోలిస్తే 40% కంటే ఎక్కువ పెరిగింది. కొచ్చిలో వృద్ధి రేటు, ముఖ్యంగా ఓనం సందర్భంగా, క్యూ1లో గణనీయమైన 1.8 ఎక్స్ పెరుగుదలతో వృద్ధి రేటు పెరిగింది. కొచ్చిలో జరిగిన ఓనం వేడుకల సందర్భంగా స్పిన్నీ ప్లాట్ఫారమ్కు అధిక డిమాండ్ ఏర్పడింది, పండుగ ప్రారంభ రోజున 287 కార్లు విక్రయించబడ్డాయి, ఆ తర్వాత 10వ రోజు (తిరువోణం) 179 అమ్ముడయ్యాయి. మారుతి, హ్యుందాయ్ మరియు హోండా స్పిన్నీలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్లు, గ్రాండ్ ఐ10, బాలెనో మరియు క్విడ్ వంటి మోడల్లు చార్టులో అగ్రగామిగా ఉన్నాయి. 46% మంది కస్టమర్లు స్పిన్నీ క్యాపిటల్ ద్వారా కార్ ఫైనాన్సింగ్ను ఎంచుకున్నారు. స్పిన్నీ కొనుగోలుదారులలో తెలుపు, బూడిద మరియు ఎరుపు రంగులు ఇష్టపడతాయి. స్పిన్నీ వ్యవస్థాపకుడు సిఈఓ నీరాజ్ సింగ్ మాట్లాడుతూ సరళమైన మరియు ఆహ్లాదకరమైన కార్ల కొనుగోలు మరియు అమ్మకాల అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధత తిరుగులేనిది. ఉపయోగించిన కార్ల డిమాండ్ పెరుగుదల స్పిన్నీ యొక్క ఆఫర్లు మరియు సేవలపై మా కస్టమర్లు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. కారు కేవలం కొనుగోలు మాత్రమే కాదు; ఇది ఒక ప్రత్యేక జోడింపు ఒక ఇల్లు, మరియు మేము ప్రతి కస్టమర్కి అసాధారణంగా ఉండేలా చేయడానికి చాలా దూరం వెళ్తాము. ఇప్పటివరకు చేసిన ప్రయాణానికి మేము కృతజ్ఞులం మరియు ప్రతి కస్టమర్ అనుభవానికి నాణ్యతను జోడించడానికి మేము ఆవిష్కరణలను కొనసాగిస్తామన్నారు.

# ట్రినిటీ గణేష్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వివంత పెట్టుబడులు

విజయవాడ: అహ్మదాబాద్కు చెందిన వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ కాన్సెప్టులైజేషన్ నుండి అమలు వరకు ప్రాజెక్ట కోసం కన్సల్టెన్సీ మరియు టర్న్కీ సొల్యూషన్స్ అందించడంలో నిమగ్నమై ఉంది. ట్రినిటీ గణేష్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో గణేష్ కార్పొరేషన్గా పిలువబడేది)లో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తోంది. ట్రినిటీ గణేష్ ప్రైవేట్ లిమిటెడ్లో పెట్టుబడి నమూనా గురించి మరింత చర్చించడానికి మరియు షేర్ స్వాప్ రేషియోను పరిశీలించడానికి మరియు ఆమోదించడానికి కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు డిసెంబర్ 29, శుక్రవారం సమావేశమవుతారు.
కంపెనీ తదుపరి తరం టెక్ వ్యాపారాలపై దృష్టి సారించి, డ్రోన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కృత్రిమ

VIVANTA
INDUSTRIES LIMITED

మేధ- రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ స్టేషన్తో సహా కొత్త వర్టికల్స్లోకి వెంచర్లను మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ ఇప్పటికే డ్రోన్ మరియు ఈవీ వ్యాపారంపై పనిని ప్రారంభించింది మరియు రాబోయే కాలంలో దీన్ని పెద్దదిగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
2013లో స్థాపించబడిన వివంత ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనేది ఒక సివిల్ కన్స్ట్రక్షన్ మరియు ఇంజినీరింగ్ కంపెనీ, ల్యాండ్ సర్వే మరియు ప్రొక్యూర్మెంట్, ప్రాజెక్ట్ డిజైనింగ్, ఫిస్కల్ స్టడీస్, ఫండింగ్ మరియు మార్కెటింగ్ సర్వీసెస్తో సహా అనేక రకాల సేవలను అందిస్తుంది. కంపెనీ ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్, ఆగ్రో బేస్డ్ ఫెర్టిలైజర్ ప్రాజెక్ట్స్, ఇండస్ట్రియల్ పార్క్లో టర్న్కీ ప్రాజెక్టను అమలు చేసింది. కంపెనీ షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్లో జాబితా చేయబడ్డాయి. ) అప్లైడ్ ఇంటెలిజెన్స్ శక్తి మరియు ) ప్రతి డిజైన్లో నిర్మించబడిన ఎక్సలెన్స్ మరియు ఇన్నోవేషన్ ద్వారా కంపెనీకి ప్రాజెక్ట్ కన్సల్టెన్సీలో 6 సంవత్సరాల అనుభవం ఉంది. ప్రపంచవ్యాప్తంగా విక్రయించబడుతున్న అనేక ప్రాజెక్టుల్లో ఈ సాంకేతికతలు విజయవంతంగా వాణిజ్యీకరించబడ్డాయి.

# ఆహాలో తరుణ్ భాస్కర్స్
# అల్లరి క్రైమ్ కామెడీ కీడా కోలా




హైదరాబాద్ : మనందరం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం ఎట్టకేలకు వచ్చింది! ఆహా, 100% తెలుగు ఓటిటి ప్లాట్ఫారమ్, విమర్శకుల మరియు వాణిజ్యపరంగా ప్రశంసలు పొందిన క్రైమ్ కామెడీ కీడ కోలా యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఓటిటిప్రీమియర్ను ఇప్పుడు ఆహాలో ప్రసారం చేస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. విజయవంతమైన థియేట్రికల్ విడుదల తర్వాత, కీడా కోలా దాని ప్రత్యేకమైన మరియు సందర్భోచిత హాస్యంతో ప్రేక్షకులను ఆకర్షించి, తక్షణ బ్లాక్బస్టర్గా దాని హోదాను వేగంగా సంపాదించుకుంది. తరుణ్ బాస్కర్స్ యొక్క ట్రేడ్మార్క్ కామెడీ స్టైల్ చిత్రానికి అదనపు మెరుపును జోడిస్తుంది, ఇది వీక్షకులకు సంతోషకరమైన అనుభూతిని కలిగిస్తుంది. ఆహా గోల్డ్ సభ్యులు ప్రత్యేకమైన 24-గంటల ముందస్తు యాక్సెస్ ప్రత్యేక హక్కును కలిగి ఉన్నారు, వారు నవ్వులతో నిండిన కోలాహలం యొక్క మొదటి రుచిని పొందేలా చూస్తారు. నాన్-గోల్డ్ సబ్స్క్రైబర్లకు, డిసెంబర్ 29 నుండి ఈ చిత్రం వినియోగదారులకు స్ట్రీమింగ్ ప్రారంభం కావడంతో ఉత్సాహం ప్రారంభమవుతుంది.ఈ సరదా సాగాలో తదుపరి అధ్యాయంలో భాగం అయ్యే అవకాశాన్ని కోల్పోకండి! కామెడీ మరియు క్రైమ్ రంగాలలోకి మరచిపోలేని ప్రయాణాన్ని వాగ్దానం చేస్తూ కీడా కోలా ఆహాలో ప్రధాన వేదికగా నిలిచింది. వినోదభరితమైన రోలర్ కోస్టర్ రైడ్ కోసం మిమ్మల్ని మీరు బ్రేస్ చేసుకోండి, అది మిమ్మల్ని విడిపోయేలా చేస్తుంది.

# వయాకామ్ 18కు గ్లూకోవిటా బోల్ట్స్ సహకారం





ఎనర్జీ సప్లిమెంట్ విభాగంలో తిరుగులేని నాయకునిగా ఉన్న గ్లూకోవిటా బోల్ట్స్, భారతదేశంలో అత్యంత ఇష్టపడే పిల్లల వినోద ఫ్రాంచైజీ ఫ్లాగ్షిప్ షో మోటు పత్లు నికెలోడియన్తో తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని టీవీసీ ద్వారా ప్రకటించింది. భారతీయ మీడియా సంస్థలలో అతి పెద్ద వ్యాపార విభాగమైన వయాకామ్ 18 కన్స్యూమర్ ప్రోడక్ట్స్తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులను అర్థం చేసుకుంటూ, వారిని ఆకట్టుకునే బ్రాండ్గా నిలుస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ విభాగం-మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ప్రసన్న రాయ్ మాట్లాడుతూ, మోటు పత్లు- దేశంలో నంబర్ 1 టూన్స్తో మా భాగస్వామ్యాన్ని ప్రకటిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. గ్లూకోవిటా బోల్ట్స్ ఎల్లప్పుడూ మా వినియోగదారుల జీవితాలకు ఆవిష్కరణను, ఉత్సాహాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తుంది. మా మోటు పత్లు మాగ్నెట్ ఆఫర్తో, మేము శక్తి ప్రపంచాన్ని మోటు పత్లుల మాయాజాలంతో మిళితం చేస్తున్నాము. అది పోషకాహారమే కాకుండా చాలా ఆహ్లాదకరమైన చిరుతిండి అనుభవాన్ని అందిస్తుంది. మా నిబద్ధత, మా వినియోగదారులకు, నాణ్యత పట్ల మా అంకితభావం మమ్మల్ని మార్కెట్ లీడర్గా మార్చింది. ఈ భాగస్వామ్యం మా అచంచలమైన శ్రేష్ఠతకు నిదర్శనం అని పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో విస్తరిస్తున్న బిడి సాఫ్ట్‌వేర్

BD SOFTWARE DISTRIBUTION PVT. LTD.

ముంబై : ఐటిసెక్యూరిటీ సొల్యూషన్స్లో ప్రముఖ పంపిణీదారు బిడి సాఫ్ట్వేర్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్. లి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రాంతాలలో దూకుడు రోడ్మ్యాప్ను ప్రకటించింది, సైబర్ సెక్యూరిటీ పరిశ్రమలో భారతదేశపు ప్రముఖ పంపిణీదారులలో ఒకటిగా దాని స్థానాన్ని సుస్థిరం చేసింది. దీన్ని సాధించడానికి, బిడి సాఫ్ట్ ఈ ప్రాంతంలో 600+ ఛానెల్ భాగస్వాములను తీసుకురావాలని భావిస్తోంది, దాని నెట్వర్క్ను వ్యూహాత్మకంగా విస్తరించింది. ఈ చర్య దక్షిణ భారత మార్కెట్లో, ముఖ్యంగా తెలంగాణ మరియు ఏపీలో అభివృద్ధి చెందుతున్న చిన్న పరిశ్రమల రంగంలో కంపెనీ స్థానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలో మాత్రమే 2022లో 15,297 సైబర్ క్రైమ్ కేసులను ఎన్సిఆర్బి విశ్లేషణ గుర్తించింది, ఇది బలమైన సైబర్ సెక్యూరిటీ చర్యల యొక్క క్లిష్టమైన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో చిన్న మరియు మధ్య తరహా సంస్థలు మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు సైబర్ బెదిరింపులను ఎదుర్కొంటున్నాయి, తగిన అవగాహన మరియు వనరులు లేవు. వారి దుర్బలత్వం బలమైన రక్షణ చర్యల కోసం ఆవశ్యకతను పెంచుతుంది. చురుగ్గా స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిటల్ కార్యకలాపాలను రక్షించడం కోసం సైబర్ భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నాలకు సహకరించింది. విస్తరణపై బిడి సాఫ్ట్వేర్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్. సిఈఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా మార్కెట్లలోకి ప్రవేశించడం డిజిటల్ బెదిరింపులు పెరుగుతున్న ప్రాంతాలలో సైబర్ సెక్యూరిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను పెంపొందించడానికి మా నిబద్ధతను సూచిస్తోంది. మా దూకుడు ప్రణాళికలతో, మేము డిజిటల్ ఆవిష్కరణలకు ఆజ్యం పోయడం, క్లిష్టమైన కార్యకలాపాలను రక్షించడం మరియు సుగమం చేయడం వంటివి కోరుకుంటున్నాము. స్థితిస్థాపకమైన డిజిటల్ భవిష్యత్తుకు మార్గంగా తెలిపారు.

# లెజెండరీ వంటకాల స్వర్గధామం గోల్డ్ డ్రాప్



హైదరాబాద్: స్థానిక ఆహారాన్ని ప్రయత్నించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన అగ్రగామి 100 నగరాల్లో హైదరాబాద్ నిలవటం పట్ల గోల్డ్ డ్రాప్ తమ సంతోషం వ్యక్తం చేస్తుంది. ప్రముఖ ఫుడ్ గైడ్, టేస్ట్ అట్లాస్ - ప్రపంచవ్యాప్తంగా ఉన్న నగరాల్లోని ఆహార అద్భుతాలను జాబితా చేస్తుంది. ప్రాంతీయ వంటకాలు, సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన వంటకాలుగా హైదరాబాద్ను దీనిలో పేర్కొన్నారు.గోల్డ్ డ్రాప్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా మాట్లాడుతూ , గ్లోబల్ టాప్ 100లో హైదరాబాద్ ప్రాంతీయ వంటకాలను ప్రముఖంగా చూడటం ఆనందంగా ఉంది. ఈ కలినరీ ప్రయాణం లో మేము కూడా భాగం కావటం తో గోల్డ్ డ్రాప్ వద్ద ఈ విజయాన్ని మేము వేడుకగా జరుపుకుంటున్నాము. నగరం దాని చరిత్ర, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప మరియు విభిన్న వంటకాలను కలిగి ఉంది. కొన్ని వంటకాలు ఇప్పటికీ కుటుంబ వంటకాలకు దగ్గరగా ఉంటాయి మరియు ఇది నిజమైన గోల్డ్ డ్రాప్ దాని ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఆహారం యొక్క ప్రామాణికమైన రుచిని నిర్వహిస్తుంది... అని అన్నారు. భోజన ప్రియులకు హైదరాబాద్, వంటల స్వర్గధామం. ప్రఖ్యాత బిర్యానీ నుండి స్ట్రీట్ ఫుడ్, చాట్, కుల్ఫీ మరియు పెసర దోసె వరకు, ప్రతి బైట్ లో రుచి మరియు సంస్కృతి ఉంటుంది.

# ఆజాద్ ఇంజినీరింగ్ లిస్టింగ్ అదుర్స్





డిల్లీ: ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు గురువారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి ). ఇష్యూ ధర రూ.524తో పోలిస్తే బీఎస్ఈలో 35.49 శాతం ప్రీమియంతో రూ.710 దగ్గర అరంగేట్రం చేసింది. ఎన్ఎస్ఈలో 37.40 శాతం పుంజుకొని రూ.720 దగ్గర ట్రేడింగ్ ప్రారంభించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.4,219.19 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు కనీసం 28 షేర్లకు రూ.14,672 పెట్టుబడిగా పెట్టారు. వారికి లిస్టింగ్లో ఒక్కో లాట్పై రూ.5,488 లాభం వచ్చింది. గత శుక్రవారం ముగిసిన ఆజాద్ ఇంజినీరింగ్ ఐపీఓకు 80.60 రెట్ల స్పందన లభించిన విషయం తెలిసిందే. రూ.240 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు రూ.500 కోట్లు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించారు. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.499- 524గా నిర్ణయించారు. సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, చమురు పరిశ్రమలకు చెందిన కంపెనీలకు ఆజాద్ ఇంజినీరింగ్ తమ ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. జనరల్ ఎలక్ట్రిక్, హనీవెల్ ఇంటర్నేషనల్, మిట్సుబిషీ హెవీ ఇండస్ట్రీస్, సీమెన్స్ ఎనర్జీ, ఈటన్ ఏరోస్పేస్, ఎంఏఎన్ ఎనర్జీ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఆజాద్ ఇంజినీరింగ్కు కస్టమర్లుగా ఉన్నాయి. ఆజాద్ ఇంజినీరింగ్లో సచిన్ తెందూల్కర్, సైనా నెహ్వాల్, వీవీఎస్ లక్ష్మణ్, పీవీ సింధు, నిఖత్ జరీన్ వంటి ప్రముఖ క్రీడాకారులకు వాటాలున్నాయి. లిస్టింగ్ తర్వాత తెందూల్కర్ పెట్టుబడి విలువ దాదాపు ఏడు రెట్లు పెరిగింది. ఈ ఏడాది మార్చిలో ఆయన ఒక్కో షేరును రూ.3,423 చొప్పున 14,607 షేర్లను కొనుగోలు చేశారు. తర్వాత కంపెనీ రూ.10 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.2 ముఖ విలువ కలిగిన ఐదు షేర్లుగా విభజించింది . అలాగే ఒక్కో షేరుకు మరో ఐదు షేర్లను బోనస్గా జారీ చేసింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే తెందూల్కర్ షేర్లు 4.5 లక్షలకు చేరాయి. ఫలితంగా ఒక్కో షేరు సగటు కొనుగోలు ధర రూ.110గా ఉంది. తాజా ఐపీఓలో ఆఫర్ ఫర్ సేల్ కింద ఆయన షేర్లను విక్రయించలేదు. ఈ లెక్కన ఆయన దాదాపు రూ.ఐదు కోట్లు పెట్టుబడిగా పెట్టగా.. తాజా షేరు ధర ప్రకారం అది దాదాపు రూ.32 కోట్లకు చేరింది.

# షావోమీ విద్యుత్ కారు ఆవిష్కరణ
## ఒక్క ఛార్జ్‌తో 800 కి.మీ..!

బీజింగ్: చైనాకు చెందిన స్మార్ట్ఫోన్ల తయారీ సంస్థ షావోమీ గురువారం తమ తొలి విద్యుత్ కారును ఆవిష్కరించింది. బీజింగ్లో జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీఈఓ లీ జున్ దీన్ని పరిచయం చేశారు. ఎస్యూ7 పేరిట వస్తున్న ఈ సెడాన్లో ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్ను.. కంపెనీ ప్రముఖ ఫోన్లతో అనుసంధానమయ్యేలా రూపొందించారు. చైనాలో దిగ్గజ కంపెనీలుగా పేరొందిన కాన్టెంపరరీ యాంపరెక్స్ టెక్నాలజీ, బీవైడీ నుంచి తీసుకున్న బ్యాటరీలను ఈ కార్లలో వినియోగిస్తున్నారు.వచ్చే 15-20 ఏళ్లలో ప్రపంచంలో తొలి ఐదు దిగ్గజ వాహన తయారీ సంస్థల్లో ఒకటిగా నిలుస్తామని లీ జున్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కారుని సెల్-టు-బాడీ టెక్నాలజీతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దీంతో బ్యాటరీని నేరుగా వాహన నిర్మాణానికే అనుసంధానం చేసినట్లు వివరించారు. ఫలితంగా కారు దృఢత్వం పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే కంపెనీ రూపొందించిన అనేక యాప్లకు ఈ కారులో యాక్సెస్ ఉంటుందన్నారు. ఈ కారు ఎస్యూ7, ఎస్యూ7 మ్యాక్స్ పేరిట రెండు వేరియంట్లలో లభించనుంది. ఎస్యూ 7 విషయానికి వస్తే.. 0-100కి.మీ/గం వేగాన్ని 5.28 సెకన్లలో అందుకుంటుందని కంపెనీ తెలిపింది. అలాగే ఒక్కసారి ఛార్జ్ చేస్తే 668 కిలోమీటర్లు వెళ్తుంది. గరిష్ఠ వేగం 210 కి.మీ/గం. అత్యధికంగా 400 ఎన్ఎం టార్క్ వద్ద 299 పీఎస్ శక్తిని విడుదల చేస్తుంది. మరోవైపు ఎస్యూ7 మ్యాక్స్ 2.78 సెకన్లలో 0-100 కి.మీ/గం వేగాన్ని అందుకుంటుంది.

# రసూల్‌పురాకు చెందిన లాహిరి కోమారవెల్లికి తెలంగాణ స్టేట్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్



హుస్సేన్ సాగర్ హైదరాబాద్లో జరిగిన తెలంగాణ స్టేట్ సెయిలింగ్ ఛాంపియన్షిప్లో సబ్ జూనియర్స్లో ప్రయాణించిన మూడు రేసులను గెలిచిన హైదరాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉద్భవ్ పాఠశాల రసూల్పురాకు చెందిన లాహిరి కోమారవెల్లితో ఇది అమ్మాయి శక్తి నిరూపితమైంది. లాహిరిని ఆమె సోదరి దీక్షితా నిశితంగా అనుసరించింది, ఆమె రెండవ స్థానంలో నిలిచింది, తరువాత వికారాబాద్కు చెందిన టాప్ సీడ్ బన్నీ బొంగూర్ కొంచెం రూపంలో లేదు, కాని ఇప్పటికీ అబ్బాయిలలో అగ్రస్థానంలో ఉన్నాడు. వినోద్ దుండా మరియు సత్విక్ ధోకి , అబ్బాయిలలో 2 మరియు 3 ని పూర్తి చేయడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచారు. లా తేలికపాటి గాలులు కేవలం 31 కిలోల దూరంలో ఉన్న లాహిరికి సహాయం చేయగా, ఆమె సోదరి 45 కిలోల వద్ద ఉంది, అండర్ 16 ఛాంపియన్షిప్లో ఆమెకు గణనీయమైన ప్రతికూలతను ఇస్తుందితేలికపాటి నావికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సగం రిగ్ సెయిల్స్ ఉపయోగించి లైట్ ఫ్లీట్ వలె జూనియర్లు రేవు ప్రయాణిస్తారు.

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number : U93000AP2015SGC105535)
Plot No-15, Road No: 4, Sector-4, Lotus Land mark, Ayodhyanagar, Vijayawada-520003
E-PROCUREMENT TENDER NOTICE
No. 04/CE/ADC/Engg/2023-24; dated 23/12/2023 C#2301857
Name of Work: Hiring of 6 Nos of Vehicles for a period of 1 (One) year for official use in the O/o Amaravati Development Corporation Limited , Vijayawada - ECV of Rs.30.60 lakhs. The bids can be downloaded on "ap-e procurement" portal from 29.12.2023 and closing date for submission is 12.01.2024 up to 3.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. Any further clarifications, contact Superintending Engineer, ADCL, Vijayawada, Contact No.: 7095599824.
Sd/- Vivek Yadav, I A S, Chairman and Managing Director

# నా స్నేహితుడికి విజయం దక్కాలి..

### లోక్‌సభ ఎన్నికల వేళ మోడీపై పుతిన్ ప్రసంశలు

మాస్కో: ప్రధాని నరేంద్రమోదీ రష్యా లో పర్యటించాలని కోరుకుంటున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడి (మోదీ) విజయాన్ని ఆకాంక్షించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-దిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున భారత్లో రాజకీయంగా బిజీ వాతావరణం ఉంటుంది. నేను నా స్నేహితుడి విజయాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నా. నా ఆహ్వానాన్ని ఆయనకు అందించండి అని జై శంకర్కు పుతిన్ వెల్లడించారు. ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోదీతో మాట్లాడానని చెప్పారు.

ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. పుతిన్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్తో భేటీ అయిన దృశ్యాలను జై శంకర్ ఎక్స్లో పోస్టు చేశారు. ఐదురోజుల పర్యటనలో భాగంగా ఆయన రష్యా వెళ్లిన సంగతి తెలిసిందే.రష్యా-ఉకయిన్ యుద్ధం మొదలై దాదావు రెండు సంవత్సరాలు కావొస్తోంది. ఇది యుద్ధాల యుగం కాదని, రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఇదే విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై స్పష్టం చేస్తోంది. ఐరాసలో ఉక్రెయిన్ అనుకూల తీర్మానాల విషయంలో పశ్చిమ దేశాల ఒత్తిడి తట్టుకొని స్వతంత్ర వైఖరిని భారత్ ప్రదర్శించిన సంగతి తెలిసిందే.



## డీఎండీకే అధినేత, నటుడు
# విజయకాంత్ కన్నుమూత



చెన్నై... దక్షిణ చలనచిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. తమిళనాడు డీఎండీకే అధినేత, ప్రముఖ నటుడు విజయకాంత్(71) కన్నుమూశారు. చెన్నై మియోట్ ఆస్పత్రిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అటు ఆస్పత్రి వర్గాలు.. ఇటు తమిళనాడు ఆరోగ్య కార్యదర్శి విజయకాంత్ మృూఎతిపై అధికారిక ప్రకటన చేశారు. విజయ్కాంత్ అసలు పేరు నారాయణన్ విజయరాజ్ అళగర్స్వామి. మధురైలో 1952 ఆగష్టు 25న జన్మించారు. విజయకాంత్గా పేరు మార్చుకుని 27 ఏళ్ల వయసులో.. ఇనిక్కుం ఇలామైతో నటుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంలో ఆయన ప్రతినాయకుడి(విలన్)రోల్ చేశారు. కెరీర్ ఆరంభంలో కాస్త పరాజయాలు అందుకున్న విజయ్కాంత్.. ఎస్.ఎ. చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన దూరతు ఇడి ముజక్కం, సత్తం ఓరు ఇరుత్తరైలతో విజయాలు అందుకున్నారు. సుమారు 100కి పైగా చిత్రాల్లో ఆయన నటించి ఎన్నో ఏళ్లపాటు ప్రేక్షకుల్ని అలరించారు. దాదావు 20కి పైగా పోలీస్ కథల్లోనే ఆయన నటించి మెప్పించారు. సోలో హీరోగా విరుధగిరి(2010) ఆయన చివరిచిత్రం. తనయుడు షణ్ముగ పాండియన్ హీరోగా నటించిన సగప్తం(2015)లో చివరిసారిగా ఓ అతిథి పాత్రలో తెరపై విజయ్కాంత్ కనిపించారు. విజయకాంత్ నటించిన 100వ చిత్రం కెప్టెన్ ప్రభాకర్ విజయం సాధించిన తర్వాత నుంచి అందరూ ఆయన్ని కెప్టెన్గా పిలుస్తున్నారు. ఇక, విజయ్కాంత్ నటించిన చాలా చిత్రాలు తెలుగులోనూ డబ్ కావడంతో ఇక్కడి వారికీ ఆయన సుపరిచితులే. ప్రజలకు సేవల చేయాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2005లో డీఎండీకే పార్టీని స్థాపించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాజకీయాల్లోనూ సత్తా చాటినా ఆయన.. తమిళనాడు రాజకీయాల్లోనూ కీలకంగా వ్యవహరించారు.

### జగన్ సంతాపం



డీఎండీకే అధినేత విజయకాంత్ మృూ ఎతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఒక సంతాప ప్రకటన విడుదల చేసింది.

## మనీలాండరింగ్ కేసులో
# ప్రియాంక గాంధీపై ఈడీ చార్జిషీట్

- ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరును చేర్చిన ఈడీ
- ఇప్పటికే సంజయ్ భండారీ సన్నిహితులు తంపి, సుమిత్ చద్దాలపై ఛార్జ్ షీట్
- నేరపూరితంగా వచ్చిన ఆదాయం నుంచి ఆస్తుల్ని పొందారన్న ఆరోపణలు



ఢిల్లీ: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీకి బిగ్ షాక్ తగిలింది. ఎన్ఆర్ఐకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ప్రియాంక పేరును ప్రస్తావించింది. ఎన్నారై వ్యాపారవేత్త సీపీ థంపి, బ్రిటన్ జాతీయుడు సుమిత్ చద్దాపై నమోదైన మనీలాండరింగ్ కేసులో భాగంగా దాఖలు చేసిన చార్జీట్లో ప్రియాంకగాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లను ఈడీ చేర్చింది.వివరాల ప్రకారం.. ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా 2006 సంవత్సరంలో ఫరీదాబాద్ ప్రాంతంలోని అమీపూర్ గ్రామంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్ అయిన హెచ్ఎల్ పహ్వా ద్వారా 40 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. 2010లో అదే భూమిని తిరిగి పహ్వాకు అమ్మేశారు. అదే విధంగా 2006లో అమీపూర్ గ్రామంలో హెచ్ఎల్ పహ్వా ద్వారా.. ప్రియాంక గాంధీ ఓ ఇంటిని కొనుగోలు చేశారు. 2010లో అదే ఇంటిని తిరిగి పహ్వాకు అమ్మటం జరిగింది. ఈ భూముల కొనుగోలు సమయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్నీ విదేశాల నుంచి అక్రమంగా వచ్చాయనేది ఈడీ ఆరోపణ. విదేశాలకు చెందిన సీసీ థంపి(యూఏఈ), సుమిత్ చద్దా ద్వారా ప్రియాంక గాంధీ, ఆమె భర్త వాద్రా భూముల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ పాల్పడ్డారని ఆరోపించింది. ఇక, రాబర్ట్ వాద్రాతోపాటు సంజయ్ భండారీ సన్నిహితులు తంపి, సుమిత్ చద్దాలపై ఈడీ ఢిల్లీ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈడీ వీరిరువురిని అరెస్టు చేశారు. నిందితులు సీసీ థంపీ, రాబర్ట్ వాద్రాల మధ్య డబ్బు లావాదేవీలే కాకుండా లండన్లో ఉన్న 12 బ్రయాన్స్టన్ స్క్వేర్ ఫ్లాట్ను సీసీ థంపి రాబర్ట్ వాద్రా కోరిక మేరకు పునరుద్ధరించారని ఈడీ కోర్టుకు తెలిపింది. లండన్లోని 12 బ్రయాన్స్టన్ స్క్వేర్, 6 గ్రోస్వెనర్ హిల్ కోర్ట్, లండన్తో సహా అనేక అప్రకటిత విదేశీ ఆస్తులను సంజయ్ భండారీ కలిగి ఉన్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఈ రెండు ఆస్తుల్ని నేరపూరితంగా వచ్చిన ఆదాయం నుంచి పొందారు. సీసీ థంపి, సుమిత్ చద్దా ఈ నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను దాచిపెట్టి వినియోగించుకున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటి వరకు సంజయ్ భండారీకి చెందిన రూ.26.55 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ రెండు ఆస్తులు మనీ లాండరింగ్, 2002 నిబంధనల ప్రకారం నేరం ద్వారా వచ్చిన ఆదాయం నుండి పొందబడ్డాయని తెలిపింది.




# మళ్లీ తెరపైకి పెగాసస్..

- భారత జర్నలిస్టుల ఫోన్లలో ఈ సాఫ్ట్‌వేర్ ఉంది
- ది వైర్ పత్రిక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజ్ పలువురి వద్ద గుర్తింపు
- అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అనూహ్య ప్రకటన
- మరో మలుపు తిరిగిన పెగాసస్ హ్యాకింగ్ వివాదం

న్యూఢిల్లీ : పెగాసస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అక్టోబర్లో యాపిల్ నుంచి హ్యాక్ అలర్టు వచ్చిన తర్వాత ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లలో తాము పెగసస్ సాఫ్ట్వేర్ను గుర్తించినట్లు ఎన్జీవో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది. ది వైర్ పత్రిక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజ్ సహ మరో జర్నలిస్టు ఫోన్లను తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షించి వాటిల్లో పెగసస్ను ఉన్నట్లు తేల్చిందని వెల్లడించింది. ప్రభుత్వ మద్దతుతో జరిగే హ్యాకింగ్కు వీరి ఫోన్లు లక్ష్యంగా మారినట్లు యాపిల్ నుంచి అక్టోబర్లో సందేశాలు వచ్చాయి. దీంతో వీరు తమ ఫోన్లను అమ్నెస్టీ ల్యాబ్కు పంపించారు. దీనిపై అమ్నెస్టీ సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్చా ఓ సియార్భైల్ మాట్లాడుతూ జర్నలిస్టులు వారి విధులు నిర్వర్తిస్తున్నందుకు చట్టవిరుద్ధంగా వారి వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. తమ ప్రజల మానహక్కులను కాపాడటంతోపాటు చట్టవిరుద్ధ నిఘా నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది అని పేర్కొన్నారు.


అక్టోబర్లో యాపిల్ సంస్థ నుంచి పలువురు ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు హ్యాకింగ్ అలర్టు వచ్చాయి. ఆ తర్వాత యాపిల్ దీనిపై వివరణ ఇస్తూ 150 దేశాలకు ఇటువంటి సందేశాలు వెళ్లాయని చెప్పింది. కానీ, అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం ప్రభుత్వమే యాపిల్పై ఒత్తిడి తెచ్చి ఇటువంటి ప్రకటన చేయించిందని కథనం ప్రచురించింది.

ఇజ్రాయెల్కు చెందిన ఎన్ఎస్వో గ్రూవు పెగాసస్ సాఫ్ట్వేర్ను అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీని ఆ సంస్థ ప్రభుత్వాలకు మాత్రమే విక్రయిస్తుంది. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లో ఎన్ఎస్వో నుంచి కొన్ని పరికరాలను కొనుగోలు చేసింది. కేంద్రం మాత్రం పెగాసస్ కొనుగోళ్లను తిరస్కరించలేదు.

ఇజ్రాయెల్కు చెందిన ఎన్ఎస్వో గ్రూప్ రూపొందించిన ఈ స్పైవేర్ను కొన్ని దేశాలు వినియోగించుకుని.. రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టినట్లు 2021 జులైలో అంతర్జాతీయ మీడియాలో కథనాలు రావడం తీవ్ర దుమారానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ నాయకులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఇలా దేశంలో దాదావు 300 మంది ఫోన్లను పెగాసస్తో హ్యాక్ చేసినట్లు అప్పట్లో ది వైర్ కథనం వెల్లడించింది. ఇది తీవ్ర వివాదం రేపడంతో పాటు పార్లమెంట్ను కూడా కుదిపేసిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో బీజేపీ బలపడింది

- మరింత దూకుడు పెంచాలి
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై అమిత్ షా పోస్ట్‌మార్టం
- శంషాబాద్ నోవాటెల్‌లో ముఖ్యనేతలతో సమావేశం
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం
- ఈ భేటీలో కిషన్‌రెడ్డి, తరుణ్‌చుగ్, డీకే అరుణ, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల, మురళీధర్‌రావు, గరికపాటి, చాడా సురేష్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖుల హాజరు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై పోస్ట్మార్టం చేపట్టారు. గురువారం హైదరాబాద్ చేరుకున్న ఆయన శంషాబాద్ నోవాటెల్లో ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. కొత్త ప్రభుత్వం పాలన, రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చించారు. ఈ భేటీలో కిషన్రెడ్డి, తరుణ్చుగ్, డీకే అరుణ, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, మురళీధర్రావు, గరికపాటి, చాడా సురేష్రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. రానున్న లోక్సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో గతం కంటే స్థానాలు, ఓట్ షేర్ పెరిగినప్పటికీ మరింత మెరుగ్గా రావాల్సిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత మంచి ఫలితాలు సాధించాలని నేతలకు సూచించారు. బీజేపీ ముఖ్యనేతల మధ్య కోల్డ్వార్పై అమిత్ షా సీరియస్ అయ్యారని తెలుస్తోంది. వ్యక్తిగత లక్ష్యాల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలని హితవు పలికారని సమాచారం. సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలకు దూరంగా ఉండాలని కోరినట్టు తెలుస్తోంది. నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలని కిషన్రెడ్డిని ఆదేశించారు.

**బీజేపీ శాసనసభ పక్షనేత ఎంపికపై చర్చ..**

బీజేపీ శాసనసభ పక్షనేత ఎంపికపై అమిత్ షా సమావేశంలో చర్చ జరిగింది. బీసీ సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో ఫ్లోర్ లీడర్గా బీసీ ఎమ్మెల్యే ఉంటే బావుంటుందని అమిత్ షా అభిప్రాయపడ్డట్టు తెలుస్తోంది. కాగా ఈ రేసులో బీసీ ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్ ఉన్నారని సమాచారం. ఒకవేళ రెడ్డి సామాజికవర్గానికి అవకాశం ఇవ్వాలనుకుంటే రేసులో ఏలేటి మహేశ్వరరెడ్డి, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఉండే అవకాశం ఉంది.

**సిట్టింగ్ ఎంపీలకు మళ్లీ అవకాశం !**

నోవాటెల్ హోటల్లో బీజేపీ సీనియర్ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్తో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నేతల మధ్య కోల్డ్ వార్పై ఫోకస్ చేసిన నేపథ్యంలో ఈ మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పరస్పర విమర్శలు ఆపి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మరోవైవు సిట్టింగ్ ఎంపీలకు మళ్లీ చేసే అవకాశమిస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. దీంతో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బావూరావులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నుంచి మళ్ళీ బరిలో నిలవనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ బరిలో బండి సంజయ్, నిజామాబాద్ లోక్సభ నుంచి ధర్మపురి అర్వింద్ పోటీ చేయనున్నారు. సిట్టింగ్ ఎంపీలు పని చేసుకుంటూ పోవాలని చెప్పినట్లు సమాచారం

# నేడు మేడిగడ్డ పరిశీలనకు మంత్రులు

### హెలికాప్టర్‌లో బయలుదేరనున్న ఉత్తమ్, శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు నేడు (29 డిసెంబర్) మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించనున్నారు. శుక్రవారం ఉదయం పది గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో వారు హైదరాబాద్ నుంచి మేడిగడ్డకు బయలుదేరుతారు. బ్యారేజ్ వద్ద అధికారులు... మంత్రులకు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. కాళేశ్వరం కోసం అవసరమైన విద్యుత్.. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ సమస్యలు.. వాటి పరిష్కారాలపై ప్రజెంటేషన్ సందర్భంగా మంత్రులకు వివరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల లాభాలను... అలాగే నష్టాలనూ అధికారులు వివరిస్తారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు, సబ్ కాంట్రాక్టర్లు, నిర్మాణంతో సంబంధం ఉన్న అందరూ రేపటి సమావేశంలో పాల్గొనేలా చూడాలని ఈఎన్సీకి ఇప్పటికే మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో నిర్మాణంలో పాల్గొన్న సంస్థలు కూడా పాల్గొననున్నాయి.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సరికాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఆర్టీసీ సిబ్బందిపై ప్రయాణికులు దాడులు చేయడం సరికాదని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. మహాలక్ష్మి స్కీమ్ అమల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని దూషించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలను ఆర్టీసీ యాజమాన్యం ఏ మాత్రం సహించదు అని స్పష్టం చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ఈ ఘటనపై ఆయా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కూడా ఎఫ్ఐఆర్లు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సజ్జనార్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృఎతం కాకుండా సహకరించాలని కోరుతున్నట్లు సజ్జనార్ పేర్కొన్నారు. ఆర్టీసీ కి సిబ్బంది వెన్నుముక. వారు అనునిత్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రతి రోజు లక్షలాది ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. సిబ్బంది కృఎషి వల్లనే సంస్థ మనగలుగుతుంది. మహాలక్ష్మి స్కీమ్ అమలులోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్లో కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ప్రజలకు అభయహస్తం దరఖాస్తులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామన్నారు. తమది ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వమని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. ఎవరూ ఇబ్బంది పడాల్సిన పనిలేదని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. సంక్షేమ ఫలాలు అందరికి అందేలా చూస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. బంజారాహిల్స్ సీఎంటీసీలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలుంటే అధికారులతో సమాచారం తీసుకోవాలన్నారు. ప్రజల వద్దకే పాలన పేరుతో ఈ కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

# కవిత ఎన్ని గుడులను కాపాడింది?



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ డీఎన్ఏలోనే హిందూ వ్యతిరేకత ఉందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బతుకమ్మ ఆడగానే హిందూమతాన్ని గౌరవించినట్లు అవుతుందా? అని చురక అంటించారు. అసలు కవిత ఏ మతాన్ని గౌరవిస్తుందో చెప్పాలి? అని ప్రశ్నించారు. తాము హిందూమతంతో పాటు అన్ని మతాలను సమానంగా గౌరవిస్తామని పేర్కొన్నారు. కవిత ఇప్పటి వరకు ఎన్ని గుడులను కాపాడిందో చెప్పాలని నిలదీశారు.కానీ తాము జగిత్యాలలో రామాలయం ఆక్రమణకు గురికాకుండా చూశామన్నారు. ధరూర్ క్యాంప్లో హనుమాన్ దేవాలయం విషయంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి చేతులెత్తేస్తే తాను ఆ ఆలయం కాపాడుతానని హామీ ఇచ్చానని తెలిపారు. ఎన్నికలు వస్తే బీఆర్ఎస్కు ముస్లింలు కావాలని ఎద్దేవా చేశారు. కానీ మన మతాన్ని ఎంతగా ప్రేమిస్తామో... ఇతర మతాలను కూడా అంతే గౌరవించాలన్నారు. దొరసాని వుణ్యాన పదేళ్లలో బొగ్గు గని కార్మిక సంఘం రద్దయిందని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సింగరేణి ఎన్నికల్లో తమ మిత్రపక్షం గెలిచిందని, ఇది రేవు లోక్ సభ ఎన్నికల్లో తమకు కలిసి వచ్చే అంశమే అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై స్పందిస్తూ... పథకాల అమలులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. కవిత అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు. తాము చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ ఎంపీగా ఆమె ఏమీ చేయలేదన్నారు

# మాది ప్రజా పాలన : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం జామినిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నన్ను మేడం అని పిలవొద్దు. సీతక్క అని పిలవండి. మేడం... మేడం అంటే దూరం అయిపోతము. అదే గుర్తు పెట్టుకోండి. సీతక్క అంటేనే మీ అక్క, మీ చెల్లిలాగా కలిసి పోతాం. పదవులు శాశ్వతం కాదు.. విలువలు, మంచి పనులే శాశ్వతం. కాంగ్రెస్ పాలన అంటే గడీల పాలన కాదు, గల్లీ బిడ్డల పాలన. ప్రజలకు ఏ అవసరం ఉన్నా మాతో స్వేచ్ఛగా చెప్పుకోవచ్చు అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తాం



తెలఎంగాణ బ్యూఓరోప్రతినిధి: ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. అభయహస్తం గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతోంది. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుందన్నారు. ప్రభుత్వం మీ ముందు వచ్చిందని... మీ దరఖాస్తులు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాలు అంటే ప్రజలు నిర్ణయించి అధికారం ఇస్తారన్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. చదవుతోపాటు ఆటల్లో ప్రతిభ చూపించినవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. సిద్దిపేట ఫుట్బాల్ స్టేడియంలో ఇంటర్స్కూల్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని జాతీయ స్థాయి ఆటలకు సిద్దిపేట వేదికగా నిలిచిందన్నారు. ఆటలు అదుర్స్ అనేలా అన్ని వేదికలను పట్టణంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని ఆటలకు నెలవుగా సిద్దిపేట మారిందని చెప్పారు. పాఠశాలల స్థాయికే పరిమితమైన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపేల సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 16 రకాల క్రీడలకు సంబంధించిన మైదానాలు, కోర్టులు, సౌకర్యాలను ఏర్పాటు చేశామని, దీంతో అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు అతిథ్యం ఇచ్చామన్నారు. స్విమ్మింగ్ ఫుల్ జాతీయ స్థాయిలో పోటీలకు, బ్యాడ్మింటన్, వాలిబాల్ రాష్ట్ర జాతీయ స్థాయి సెలెక్షన్స్, ఫుట్బాల్ సెలెక్షన్స్, రంగనాయక సాగర్ వద్ద జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు సిద్దిపేట వేదికయిందని చెప్పారు.

# ప్రజా పాలన ఏర్పాట్లపై రాజాసింగ్ ఆగ్రహం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాపాలన ఏర్పాట్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో అభయ హస్తం - ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గోషామహల్, మంగళహాట్ డివిజన్లను ఎమ్మెల్యే రాజాసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ఏర్పాట్లపై ఆయన అభ్యంతరం తెలిపారు. వార్డు కార్యాలయాల్లో ప్రజలకు దరఖాస్తులు ఫామ్స్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు దరఖాస్తులు ఇవ్వకుండా బయట జిరాక్స్ షాప్లో తెచ్చుకోవాలని, ఒక్కో దరఖాస్తుకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు.

# బ్రహ్మానందంను అభినందించిన చిరంజీవి

**'నేను మీ బ్రహ్మానందం' పేరిట ఆత్మకథ రాసిన కమెడియన్ బ్రహ్మానందం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టాలీవుడ్ సీనియర్ కమెడియన్ బ్రహ్మానందం తన ఆత్మకథను పుస్తకరూపంలో తీసుకువచ్చారు. నేను మీ బ్రహ్మానందం పేరిట ఆయన తన జీవిత ప్రస్థానానికి అక్షరరూపం ఇచ్చారు. ప్రస్తుతం ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లలో అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తనకు అత్యంత సన్నిహితుడైన బ్రహ్మానందంను అభినందించారు. తన ఇంట్లో బ్రహ్మానందంకు శాలువా కప్పి సన్మానించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో స్పందించారు. నాకు అత్యంత ఆప్తుడు, దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులందరికీ మహదానంద కారకుడు అయిన మనందరి బ్రహ్మానందం తన 40 ఏళ్ల సినీ ప్రస్థానం తాను కలిసిన అనేక వ్యక్తులు, పరిచయాలు, తెలుసుకున్న విషయాలు, దృష్టి కోణాలు, తనకెదురైన ఎన్నో ఎన్నెన్నో జీవిత అనుభవాలను రంగరించి, క్రోడీకరించి ఒక ఆత్మకథగా 'నేను' అనే పుస్తకరూపంలో మనకు అందించడం ఎంతో ఆనందదాయకం. తానే చెప్పినట్టు ఒకరి అనుభవం మరొకరికి పాఠ్యాంశం కావొచ్చు, మార్గదర్శకం అవ్వొచ్చు. ఈ పుస్తకం చదివే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అవుతుందని, వెలకట్టలేని అనుభూతిని కలిగిస్తుందని నమ్ముతున్నాను. ఈ పుస్తకాన్ని రాసిన బ్రహ్మానందంకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పుస్తక ప్రచురణకర్తలైన 'అన్వీక్షికి' వారిని అభినందిస్తున్నాను అంటూ చిరంజీవి తన ట్వీట్ లో పేర్కొన్నారు.





## బటన్ నొక్కుడు ముసుగులో
# బొక్కింది ఎంతో?

● ప్రజల్ని వంచించడమేనా జగన్ రెడ్డి నీతి.. నిజాయితీ? ● జగన్‌వన్నీ అబద్ధాలు.. 85 శాతం హామీలు ఎగ్గొట్టారు
● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ● టీడీపీ జాతీయ కార్యాలయంలో నవరత్నాలు నవమోసాలయ్యాయి అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్ష కోట్ల అప్పులు చేసిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ఆరోపించారు. జగన్ రెడ్డి హామీల అమలులో 85శాతం ఫెయిల్ పుస్తకాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు. 99 శాతం హామీలు అమలు చేశామని సీఎం జగన్ అబద్ధాలు చెబుతున్నారన్నారు. పచ్చి అబద్ధాలకోరు జగన్ రెడ్డి అని, ప్రజలకు ఇచ్చిన హామీలు 730.. అమలుచేసింది కేవలం 109 అంటే 15శాతం మాత్రమే అన్నారు. 99.5 శాతం హామీలు అమలుచేశానని చెప్పుకోవడం పచ్చి అబద్ధాలని, నిలువెత్తు మోసాలకు ప్రతిరూపమైన జగన్ రెడ్డికే చెల్లిందని కింజరావు అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ రెడ్డి ఎంత మోసగాడో, ఎంత పచ్చి అబద్ధాలకోరో ప్రజలకు తెలియచేయడానికే ఈ పుస్తకం తీసుకొచ్చామని వివరించారు.

పార్లమెంట్ల వారీగా భారీ బహిరంగసభలు : జగన్ రెడ్డి మోసాలను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి తెలియచేస్తాం, త్వరలోనే పార్లమెంట్ల వారీగా భారీ బహిరంగసభలు నిర్వహించి జగన్ రెడ్డి వంచనను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తాం. సాక్షి దినపత్రిక, సాక్షి టీవీ ప్రచారం చేసిన జగన్ రెడ్డి హామీలన్నీ జనం ముందు ఉంచుతాం. పచ్చి అబద్ధాలు, మోసాలకు నిలువెత్తు ప్రతిరూపం జగన్ రెడ్డి అని ప్రజలకు తెలియాలి. పాదయాత్రలోగానీ, ఎన్నికల సమయంలో గానీ, వివిధ సందర్భాల్లో జగన్ ప్రజలకు ఇచ్చిన మొత్తం హామీలు 730. అధికారంలోకి వచ్చాక నెరవేర్చింది కేవలం 109 (15శాతం) మాత్రమే. 85 శాతం హామీలు విస్మరించి ప్రజల్ని వంచించడమేనా జగన్ రెడ్డి నీతి, నిజాయితీ, నిబద్ధత?. తన మేనిఫెస్టో బైబిల్ తో సమానమని చెప్పుకునే జగన్ రెడ్డి. మేనిఫెస్టోలోని అంశాలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. మాటమీద నిలబడకుంటే పదవికి రాజీనామా చేయాలని గతంలో ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయనందుకు లెంపలేసుకొని, తప్పుఒప్పుకొని తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

మంత్రులు ఒక్కసారి ఎన్నికల వెబ్ సైట్ చూడాలి : తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదని ప్రతిపక్షనేతగా గగ్గోలు పెట్టిన జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాకముందు ఎన్ని హామీలుఇచ్చి, ముఖ్యమంత్రి అయ్యాక ఎన్ని నెరవేర్చా డో ప్రజలు తెలుసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు. తన మేనిఫెస్టో తనకు బైబిల్ అని, తూచా తప్పకుండా దానిలోని ప్రతి హామీని అమలుచేశానని, 99.5 శాతం హామీలు పూర్తిచేశానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధా లు చెబుతున్నాడు.

చంద్రబాబు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, టీడీపీ మేనిఫెస్టోను కూడా వెబ్ సైట్ లో లేకుండా తొలగించాడని జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం పదేపదే దుష్ప్రచారం చేసింది. జగన్ రెడ్డి మాటలకు, చేతలకు మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజలకు తెలియచేయడానికే నేడు టీడీపీ తరవున నవరత్నాలు + మేనిఫెస్టో + జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమల్లో 85శాతం ఫెయిల్ (నవరత్నాలు నవమోసాలయ్యాయి) పుస్తకాన్ని ప్రజల ముందు ఉంచుతున్నాం. ఎన్నికల కమిషన్ వెబ్ సైట్లో చూస్తే 2014-19 మధ్య చంద్రబాబు అమలుచేసిన 99శాతం హామీలు, టీడీపీ మేనిఫెస్టో జగన్ రెడ్డికి, వైసీపీనేతలకు అద్దంలా కనిపిస్తుంది 2014-19 టీడీపీ మేనిఫెస్టో ప్రజలకు అందుబాటులో ఉంచలేదని చెబుతున్న ముఖ్యమంత్రి, వైసీపీనేతలు, మంత్రులు ఒక్కసారి ఎన్నికల వెబ్ సైట్ చూస్తే దానిలో చంద్రబాబు నాయుడి మేనిఫెస్టో అద్దంలా కనిపిస్తుంది. ఆ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను చంద్రబాబు 99శాతం పూర్తిచేశాడనే నిజం కూడా అది చూసిన వారికి బోధపడుతుందన్నారు.

ఎన్ని హామీలు నెరవేర్చాడో ప్రజలకు నిజం చెప్పాలి : పాదయాత్రలో గానీ, ఎన్నికల సమయంలో గానీ, ఇతత్రతా వివిధ సందర్భాల్లో జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మొత్తం హామీలు 730. ఆ హామీలన్ని ఎప్పుడు ఎక్కడ ఏ సందర్భంలో ఇచ్చాడనే పూర్తి వివరాల్ని కూడా 150 పేజీల ఈ పుస్తకంలో తెలియచేశాం. అలానే జగన్ రెడ్డి ప్రజలముందు చేతులూపుతూ చెప్పిన మాటల్ని కూడా దృశ్యరూపంలో (వీడియోలు) ప్రజల ముందు ఉంచుతున్నాం. అధికారం చేపట్టిన ఈ 4 ఏళ్ల 8 నెలల్లో జగన్ రెడ్డి ఎన్ని హామీలు నెరవేర్చాడో ప్రజలకు నిజం చెప్పాలి. 99.5 శాతం హామీలు నెరవేర్చాన ని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. 730 హామీల్లో జగన్ రెడ్డి కేవలం 109 మాత్రమే అమలుచేశాడు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో 85శాతం హామీలు ఎగ్గొట్టి, సిగ్గులేకుండా ఇంతగా బరితెగించి అబద్ధాలు చెప్పడం జగన్ రెడ్డికే చెల్లిందన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో టీడీపీ నేతలు బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, టీ.డీ.జనార్ధన్, పరుచూరి అశోక్ బాబు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, ధారునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబంలో పుట్టి..
# ఐటీని ప్రోత్సహించా

● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
● పేదరికం లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం
● థింక్ గ్లోబలీ.. యాక్ట్ గ్లోబలీ.. బెంగళూరు సభా వేదికగా చంద్రబాబు పిలుపు
● బెంగళూరులో త్రిలోక్‌ను పరామర్శించిన చంద్రబాబు



బెంగళూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ప్రపంచంలోనే తెలుగువారు నంబర్వన్గా ఉండాలనేది తన ఆకాంక్షని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. బెంగళూరులో నిర్వహించిన టీడీపీ ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు కుటుంబంలో పుట్టి ఐటీని ప్రోత్సహించా. అప్పట్లో ఐటీ ఏర్పాటు చేస్తానన్నప్పుడు.. విజన్-2020 అని చెప్పినప్పుడు నన్ను హేళన చేశారు. వైసీపీ పాలనలో ఏపీలోని అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. రానున్న ఎన్నికలు ఎందుకు ముఖ్యమనేది ప్రజలకు వివరించాలి. పేదరికం లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పది మందికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలి. నన్ను మొదటిసారి గెలిపించింది విద్యార్థులే అని చంద్రబాబు చెప్పారు. అంతకుముందు బెంగళూరుకు చేరుకున్న చంద్రబాబు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు త్రిలోక్ను పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో కుప్పంలో ఆందోళన చేస్తున్న త్రిలోక్ ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర అనారోగ్యానికి గురైన త్రిలోక్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని వారికి చంద్రబాబు ధైర్యం చెప్పారు.

**థింక్ గ్లోబలీ...యాక్ట్ గ్లోబలీ :** బెంగళూరులో ప్రభావితం చేసే స్థాయిలో తెలుగు ప్రజలు ఉన్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుఅన్నారు. గురువారం బెంగళూరులో టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేలాది మంది తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ చీఫ్ మాట్లాడుతూ తనకు కష్టం వచ్చినప్పుడు అంతా అండగా నిలబడ్డారన్నారు. రైతు బిడ్డ ఐటీలో ఎందుకు పనిచేయకూడదు అని ఆలోచన చేశానని, 30 సంవత్సరాల క్రితం చేసిన ఆలోచనతో ఈ రోజు ఇంత మంది ఐటీ ఉద్యోగులుగా స్థిరపడ్డారన్నారు. ఐటీని డెవలప్ చేయాలంటే ఆ రోజు ఎగతాళి చేశారన్నారు. థింక్ గ్లోబలీ...యాక్ట్ గ్లోబలీ అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్నా గ్లోబలీ పనిచేసే అవకాశం ఉందన్నారు.

**పీ4 వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి :** ప్రపంచానికే నాయకత్వం ఇచ్చే అవకాశం భారత దేశానికే ఉందన్నారు. 2047 సంవత్సరానికి భారత దేశం నెంబర్ వన్గా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ను కూడా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. నవశఖం తెలుగువారి శఖం అవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే నంబర్ వన్గా తెలుగు ప్రజలు ఉండాలన్నదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. బెంగళూరు టీడీపీ ఫోరంను చాలా పద్ధతిగా ఆర్గనైజ్ చేస్తున్నారన్నారు. ఆడపిల్లకు చదువెందుకు అని అన్నారని, ఇప్పుడు ఆడపిల్లలు మగవారితో సమానంగా ఎదుగుతున్నారన్నారు. ఆడపిల్లకు ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని విమర్శించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజంను చూడాలన్నదే తన కోరికన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని దే లక్ష్యమని స్పష్టం చేశారు. పీ4 వ్యవస్థకు శ్రీకారం చుట్టాలని, పీ4 అంటే పబ్లిక్ ప్రయివేట్ పీపుల్ పార్టనర్ షిప్ అని టీడీపీ చీఫ్ చెప్పుకొచ్చారు.

## బీసీల పేరుతో బాబు
# మోసం చేసాడు

● డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ● వైఎస్సార్ ఫ్యామిలిని నమ్మి మోసపోయిన వారు ఎవరు లేరు : ఎంపీ నందిగం సురేష్ ● రాయచోటిలో వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర



అన్నమయ్య జిల్లా నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేస్తోన్న మేలును వివరించడానికి వైఎస్సార్సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతంగా సాగుతోంది. రాయచోటిలో గురువారం మధ్యాహ్నం సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ బస్సు యాత్రలో పలువురు మంత్రులతో పాటు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు హాజరయ్యారు. మధ్యాహ్నం రింగడ్డు నుంచి బంగ్లా వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రజాప్రతినిధులు, నేతలు మాట్లాడారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో గెలిచి అన్యాయం చేశారని మండిపడ్డారు. 14 ఏళ్లు పని చేసిన చంద్రబాబు టీడీపీ బీసీల పార్టీ అంటాడు. బీసీల పేరు చెప్పుకుని మోసం చేశాడు. మన ఓట్లతో గెలిచి మనల్ని మోసం చేశారు. మోసం చేసిన చంద్రబాబు లాంటి వ్యక్తి కావాలా? సామాజిక న్యాయం చేసిన సీఎం జగన్ కావాలా? అని ప్రశ్నించారు. మైనార్టీని మంత్రి చేయని వ్యక్తి చంద్రబాబు. అదే సీఎం జగన్ నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేను చేసి డిప్యూటీ సీఎంను చేశాడు. రాయచోటికి చెందిన జకియా ఖానమ్ను శాసన మండలి డిప్యూటి ఛైర్మన్ను చేశారు. చరిత్ర రాయాలంటే వైఎస్ కుటుంబానికే సాధ్యమౌవుతుందన్నారు. సింహం వైఎస్ జగన్ సింగిల్గా వస్తారు. 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ గెలుస్తుంది. 175 స్థానాల్లో టీడీపీకి అభ్యర్థులు లేరు. మేము ఏరిపారేస్తే వారికి టికెట్లు ఇవ్వాలని చూస్తున్నారని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు.

**ఇదీ సీఎం జగన్ పాలన ఘనత : ఎంపీ నందిగం సురేష్**

వైఎస్సార్ ఫ్యామిలిని నమ్మి మోసపోయిన వారు ఎవరు లేరని ఎంపీ నందిగం సురేష్ అన్నారు. చంద్రబాబును నమ్మి మోసపోయిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ తేడా చూసి వైఎస్సార్సీపీని గెలిపించండి. సీఎం వైఎస్ జగన్ కోసం పోరాడే సైనికుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. ఇప్పుడు మన పిల్లలు ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతున్నారంటే ఇది సీఎం జగన్ పాలన ఘనత. కార్యాలయాల చుట్టూ తిరగకుండా పథకాలు అందిస్తున్న వ్యక్తి జగన్ అని ఎంపీ సురేష్ పేర్కొన్నారు. ఎవరూ ఊహించని రీతిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సామాజిక సాధికారత పేరిట రాజ్యాంగ పదవుల్లో కూర్చోపెట్టారని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు కేబినెట్లో పెద్దపీట వేశారు. రాజ్యాంగ పదవుల్లో ఎమ్మెల్యేలుగా, కార్పొరేషన్లలో మేయర్లుగా, మునిసిపల్ చైర్మన్లుగా కూర్చోబెట్టారు జగనన్న. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదలకు డీబీటీ ద్వారా దాదాపు రూ. 2. 4లక్షల కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశారని ఎమ్మెల్యే అనిల్కు మార్ యాదవ్ అన్నారు.

**ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి జగనన్న : ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు**

ముఖ్యమంత్రి జగనన్న కష్టాలు చూశారు. నష్టాలు చూశారు. బాధలు చూశారు. అందుకే ఆయన ముఖ్యమంత్రి కాగానే ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. అవి నేరుగా ప్రజలకు చేరేలా చేశారని ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో పేదలకు, మహిళలకు చేసిన మేలు అంతా ఇంతా కాదు. మహిళల ఆర్థిక సాధికారతకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు అన్నారు.

# కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

● పలు అంశాలను జీఓఎం దృష్టికి తీసుకెళ్తా ● మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి
● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత వరకు అన్ని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో మంత్రి సమావేశమై మాట్లాడారు. దాదాపు 7 గంటలపాటు సుదీర్ఘంగా వారి సమస్యలు విన్నారు. సచివాలయంలోని మంత్రి చాంబర్లో జరిగిన ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల్లో కొన్నిటిపై సానుకూలంగా స్పందించటంతో పాటు మరికొన్ని జి.ఓ.ఎం లో చర్చిస్తామని అన్నారు. సమ్మె విరమించాలని సమ్మెలో ఉన్న సంఘ నాయకులకు సూచించటంతో పునరాలోచిస్తామని వారు మంత్రికి సానుకూలంగా చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సురేష్ మాట్లాడుతూ మొత్తం పురపాలక సంఘాల్లో 41 చోట్ల 100 శాతం కార్మికులు పనిలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 48,753 మంది కార్మికులకు గాను కేవలం 19,162 మంది మాత్రమే సమ్మెలో ఉన్నారని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. కార్మికులకు సంబంధించిన కొన్ని సమస్యలను గుంటూరు, విజయవాడ, మార్కాపురం కమిషనర్ లతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించామని చెప్పారు. 72 మంది కార్మికులకు సంబంధించిన హెల్త్ అలవెన్స్‌ల సమస్యను గుంటూరు



మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి తక్షణ చర్యలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. కొన్ని చోట్ల కారుణ్యనియామకాలు భర్తీ చేయాలని ఆదేశించామని చెప్పారు. అన్ని చోట్ల పి. ఎఫ్ ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆప్కాస్ ద్వారా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని సూచించటంతో సాంకేతిక సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. గత ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను విస్మరించారని, కానీ జగనన్న వారికి అన్నివిధాలా మేలు జరిగేలా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. సంఘాల నాయకులు సూచించిన అన్ని విషయాలు సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, సమ్మె విరమిస్తారని భావిస్తున్నామని మంత్రి సురేష్ తెలిపారు. సమావేశంలో మంత్రితో పాటు సిడిఎంఏ కోటేశ్వరరావు, ఆప్కాస్ ఎం. డి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖా మంత్రి బొత్సకు
# ఆంధ్ర సారస్వత పరిషత్ విన్నపం

● తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు ఆన్ డ్యూటీ' ● సౌకర్యం ఇవ్వండి.



విజయవాడ బ్యూరో, ప్రతినిధి: విద్యాశాఖా మంత్రి బొత్సా సత్యనారాయణ ను కలసి తెలుగు మహా సభలకు హాజరయ్యే తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఆన్ డ్యూటీసౌకర్యాన్ని, వెసులుబాటు ను కల్పించవలసినదిగా కోరినట్టు, గతంలో 2013 జరిగిన తెలుగు మహాసభలకు ప్రభుత్వం ఈ సౌకర్యం కలిగించిన విషయాన్ని మాన్య మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చి నట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. విద్యాశాఖ సంచాలకులతో, విద్యాశాఖ కార్యదర్శి తో ప్రత్యేక సమావేశంలో చర్చించి తప్పక సానుకూలంగా స్పందిస్తామని మంత్రి బొత్సా సత్యనారాయణ హామీ ఇచ్చారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్, శోభాయాత్ర సహ సంచాలకులు సుమేధ వెంకటరాజు, స్వర్ణ భారతి రామకృష్ణరాజు, లక్ష్మీ విద్యానికేతన్ ప్రవీణ్ కుమార్, రాష్ట్రీయ పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, పి సాంబయ్య, ఆంధ్ర సారస్వత పరిషత్ ఎన్టీఆర్ జిల్లా సంచాలకులు జి. రామ అప్పారావు నాగేశ్వరావు గార్లు మంత్రిని కలసినవారిలో వున్నారు.



# ఉద్యమమే శరణ్యం

● ఆర్టీసి ఉద్యోగులు బకాయిలు ప్రభుత్వం చెల్లించాలి ● విలీనానికి ముందు మూడేళ్లు, విలీనం తర్వాత నాలుగేళ్లుగా లీవ్ ఎన్ క్యాష్ మెంటు చెల్లింపులు జరగలేదు ● ఇ.యు.రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్యలు

అమరావతి, మేజర్‌న్యూస్: ఆర్టీసి ఉద్యోగులు 2020 నుండి ప్రభుత్వంలో విలీనం అయినప్పటి నుండి ప్రభుత్వం చెల్లించాల్సిన లీవ్ ఎన్ క్యాష్మెంట్ డబ్బులుతో పాటు పెండింగులో ఉన్న డి.ఏ బకాయిలు, విలీనం అనంతరం చనిపోయిన, రిటైర్డ్ అయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన మరియు వి.ఆర్.యస్ పెట్టుకున్నవారందరికీ ఈ సంవత్సరం సెప్టెంబర్ లోపే చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి నేటి వరకూ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆర్టీసి ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని ఈ అసంతృప్తి పెరిగి ఉద్యమరూపం కాక ముందే వచ్చే సంక్రాంతికి కానుకగా ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధపడక తప్పదని ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య తెలిపారు. గురువారం వై.యస్.ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని ఆర్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన కడప జిల్లా మరియు నాన్ ఆఫరేషన్ రీజియన్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ విలీనానికి ముందు ఆర్టీసి ఉద్యోగులకు 2017 నుండి 2020 వరకు చెల్లించాల్సిన మూడు సంవత్సరాలు లీవ్ ఎన్ క్యాష్ మెంటు బకాయిలు ఆర్టీసి ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా చెల్లించలేమని మేనేజ్ మెంటు చేతులెత్తేసింది.

కనీసం 2017 పి.ఆర్.సి కి సంబందించిన అరియర్సు తో పాటు విలీనం సాకుగా చూపి అర్ధంతరంగా నిలిపివేసిన ఎస్.ఆర్.బి.ఎస్ మరియు ఎస్.బి.టి ట్రస్టులలో పొదుపు చేసుకున్న సిబ్బంది బకాయిలు కూడా చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ పి.టి.డి ఉద్యోగులుకు ఇ.హెచ్.యస్ లో వైద్యం సరిగా చేయడంలేదని అత్యవసర పరిస్థితులలో ప్రవేటు ఆసుపత్రులలో చికిత్సలు చేసుకుంటున్న వారికి మెడికల్ బిల్లులు చెల్లించకుండా పెండింగు పెడుతున్నారని, నాన్ ఆఫరేషన్ ఉద్యోగులకు 2015 నుండి పెండింగున్న మూవింగు యావరేజ్ అరియర్సు చెల్లించాలని, కండక్టర్లు,డ్రైవర్లకు,మెంటినెన్సు సిబ్బందికి చెల్లించాల్సిన నైట్ ఔట్ అలవెన్సు, ఇన్సెంటివ్ లు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేసారు.సమావేశంలో పాల్గొన్న ఇ.యు స్టేట్ ఆర్గనైజింగు సెక్రటరి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు విలీనంకు ముందున్న విద్యార్హతల ప్రకారమే పదోన్నతులు ఇచ్చేందుకు యం.డి గారు అంగీకరించారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.నాగరాజు, కడప జోనల్ అధ్యక్షులు కె.కె.కుమార్, జోనల్ కార్యదర్శి యన్.రాజశేఖర్, కడప జిల్లా ఇ.యు అధ్యక్షులు జి.బోసుబాబు, జిల్లా కార్యదర్శి ఏ.రామూర్తి, కడప నాన్ ఆఫరేషన్ రీజనల్ కార్యదర్శి యస్.అంకిరెడ్డితో పాటు జోన్, జిల్లా నాయకులు డిపో/నాన్ ఆఫరేషన్ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వైఎస్సార్సీపీలో చేరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో గురువారం ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొన్నారు. కాగా అంబటి రాయుడు వైఎస్సార్సీపీలో చేరడం చాలా కాలం క్రితమే ఖరారైంది. గతంలోనూ పలుమార్లు సీఎం జగన్తో మంతనాలు జరిపారు. ఆయన పోటీ చేయబోతున్నారంటూ పలు నియోజకవర్గాల పేర్లు కూడా చక్కెర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్చార్జ్ల మార్పుపై సీఎం జగన్ కసరత్తు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. సీఎంవో నుంచి పిలుపు రావడంతో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఇలా వెళ్లినవారిలో అంబటి రాయుడు కూడా ఉండడం గమనార్హం. అయితే అంబటి రాయుడు ఎక్కడి నుంచి పోటీ చేయబోతున్నారు? అసెంబ్లీ బరిలోనా? పార్లమెంట్ ఎన్నికల్లోనా? అనేది ఇంకా తేలలేదు.




# ప్రపంచాన పదనిసలు



**2023 సంవత్సరం ప్రపంచంలో ఎన్నో అనూహ్య ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించి, చైనాను వెనక్కి నెట్టివేసింది. అదే సమయంలో హమాస్ ఇజ్రాయెల్ పై దాడి చేసి, ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఇలా అనేక విధ్వంసకర భూకంపాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచే రెండు కొనసాగుతున్న యుద్ధాలు, యునైటెడ్ స్టేట్స్‌లో తుపాకీ హింసకు సంబంధించిన అనేక ఉదంతాలు -పాకిస్తాన్‌లో మాజీ ప్రధాని జైలు శిక్ష - 2023 ప్రకృతి వైపరీత్యాలు - మానవ నిర్మిత సంఘర్షణలను పరీక్షించే సంఘటనల సంవత్సరం గా 2023లో ప్రపంచంలో చోటుచేసుకున్న పది అనూహ్య ఘటనలివే..**

## ఫ్రెడ్డీ తుపాను




చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన ఉష్ణమండల తుపాను ఫ్రెడ్డీ 2023లో సంభవించింది. ఇది మలావి, మొజాంబిక్, నైరుతి ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో 14 వందలమందికిపైగా ప్రజలను బలిగొంది.

## టర్కీ, సిరియా, ఆఫ్గన్‌లలో భూకంపం

ఫిబ్రవరి 6 ప్రారంభంలో టర్కీ మరియు పొరుగున ఉన్న సిరియాలోని కొన్ని ప్రాంతాలలో సంభవించిన విధ్వంసక ప్రకంపనల కారణంగా 67,000 మందికి పైగా మరణించారు. వేలాది భవనాలు కూలిపోయాయి, పదివేల మంది నివాసితులు చిక్కుకున్నారు. 7.8 మరియు 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపాల వల్ల చాలా వరకు నష్టం వాటిల్లిన కొన్ని గంటల్లోనే అంటాక్యాను తాకింది. ఇది 1939 తర్వాత టర్కీలో సంభవించిన అతిపెద్ద భూకంపం అని అంచనా వేయబడింది. దక్షిణ మరియు మధ్య టర్కీలో 59,000 మంది ప్రజలు మరణించగా, యుద్ధంలో దెబ్బతిన్న సిరియాలో 8,000 మంది పౌరులు మరణించారు. చారిత్రాత్మక నగరాలైన సాన్లియుర్ఫా మరియు అలెప్పో ప్రభావితమైన వాటిలో ఉన్నాయి. అలాగే అక్టోబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ విపత్తులో నాలుగు వేల మందికి పైగా ప్రజలు మరణించారు. 9 వేల మందికి పైగా జనం గాయపడ్డారు. 13 వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి.



## కాప్-28 సమ్మిట్




వాతావరణ మార్పులపై కాప్-28 సమ్మిట్ దుబాయ్‌లో నవంబర్ 30 నుండి డిసెంబర్ 12 వరకు జరిగింది. ఈ ఏడాది ప్రపంచ ఉష్ణోగ్రత అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. ఇప్పటి వరకూ నమోదైన అత్యంత వేడి సంవత్సరంగా 2023 నిలిచింది. ప్రపంచ నేతలంతా ఈ సదస్సులో కర్బన ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాలపై చర్చించారు.

## ఎక్స్‌గా మారిన ట్విట్టర్

బిలియనీర్ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ గత సంవత్సరం ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం ఆయన ట్విట్టర్ పేరును 'ఎక్స్' గా మార్చారు. ట్విట్టర్ లోగోను కూడా మార్చారు.



## కోల్పోయిన సబ్మెర్సిబుల్





ఐదుగురు వ్యక్తులతో ప్రయాణిస్తున్న టైటాన్ సబ్‌మెర్సిబుల్ జూన్ 18న ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో పేలింది. 111 ఏళ్ల నాటి టైటానిక్ శిథిలాలను 12,000 అడుగుల కంటే ఎక్కువ నీటి అడుగున సందర్శించేందుకు లోతైన సముద్రపు విపరీతమైన టూరిజం మిషన్‌లో సబ్‌మెర్సిబుల్ భాగం. రోజుల తరబడి శ్రమతో కూడిన శోధన మరియు రెస్క్యూ మిషన్ తర్వాత, 22 అడుగుల సబ్‌మెర్సిబుల్‌కు అనుగుణంగా టైటానిక్ యొక్క విల్లు నుండి 500 మీటర్ల దూరంలో శిథిలాల క్షేత్రం కనుగొనబడిందని అధికారులు ధృవీకరించారు.

## ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ - నవాజ్ షరీఫ్ తిరిగి రాక



2022-2023 ఇమ్రాన్ ఖాన్‌కు సంఘటనలతో కూడిన సంవత్సరం. 2022 ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ద్వారా పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవి నుండి తొలగించబడిన క్రికెటర్‌గా మారిన రాజకీయ నాయకుడు, పదవిలో ఉన్నప్పుడు అందుకున్న ఖరీదైన బహుమతుల వివరాలను వెల్లడించలేదని ఆరోపించిన తోషాఖానా కేసులో అరెస్టు చేసి జైలు పాలయ్యాడు. ఖాన్ అరెస్టు తర్వాత అతని మద్దతుదారులు రావల్పిండిలోని ఆర్మీ ప్రధాన కార్యాలయాన్ని మరియు లాహోర్‌లోని కార్ప్స్ కమాండర్ నివాసాన్ని ముట్టడించడంతో సహా లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో ఘర్షణ పడ్డారు. ఇంతలో, ఈ సంఘటనలు నాలుగు సంవత్సరాల పాటు లండన్‌లో ప్రవాసంలో ఉన్న మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తిరిగి రావడానికి మార్గం సుగమం చేశాయి. వచ్చే ఏడాది ప్రారంభంలో సాధారణ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆయన తిరిగి రావడం అక్కడి రాజకీయాలలో పెనుమార్పులు సంబవించే అవకాశం ఉంది.



## హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య:




ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్.. జూన్ 18న కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలోని సర్రేలో హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న పలు పరిణామాలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.


## బంగ్లాదేశ్ ఎన్నికలు మరియు నిరసనలు

బంగ్లాదేశ్ జనవరి 7న ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో, ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లా నేషనల్ పార్టీ మరియు అధికార అవామీ లీగ్ మద్దతుదారులు అనేక సందర్భాల్లో ఘర్షణకు దిగడంతో దానికి ముందు దేశం హింసాత్మకంగా మారింది. దాదాపు 19 కాలం పాటు దేశాన్ని పాలించిన ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలని బంగ్లా నేషనల్ పార్టీ డిమాండ్ చేస్తోంది.



## అమెరికాలో ఎగిరిన చైనా బెలూన్లు:

జనవరి 28 నుండి ఫిబ్రవరి 4 వరకు, చైనా బెలూన్లు అమెరికా ఆకాశంలో ఎగురుతూ కనిపించాయి. ఈ బెలూన్ల సాయంతో చైనా గూఢచర్యం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అమెరికా యుద్ధ విమానాలను పంపి బెలూన్‌లను ధ్వంసం చేసింది. ఈ ఘటన చైనా-అమెరికా సంబంధాలలో ఉద్రిక్తతలకు దారితీసింది.



## కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం

గాజాలో కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం దాదాపు 20,000 మంది పాలస్తీనియన్లను చంపింది, పదివేల మంది గాయపడ్డారు మరియు ముట్టడి చేయబడిన ఎన్‌క్లేవ్‌లోని 2.3 మిలియన్ల నివాసితులలో 90% మందిని నిర్వాసితులయ్యారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్‌పై హమాస్ దాడి చేయడంతో ప్రస్తుత సంఘర్షణ ఏర్పడింది, దీనిలో దేశం యొక్క ప్రసిద్ధ భద్రత మరియు గూఢచార చర్యలను అధిగమించిన తీవ్రవాదులు 1,200 మంది ఇజ్రాయెల్‌లను వారి ఇళ్లలో, సంగీత ఉత్సవం మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో కాల్చి చంపారు. ఈ దాడిలో వేలాది మంది గాయపడ్డారు మరియు 240 మందికి పైగా బందీలుగా ఉన్నారు, వీరిలో సగం మందిని ఈ నెల ప్రారంభంలో తాత్కాలిక కాల్పుల విరమణలో భాగంగా విడుదల చేశారు. ఇంతలో, యుద్ధాన్ని ఆపే ప్రయత్నంలో, ఐక్యరాజ్యసమితి అసాధారణమైన చర్యల శ్రేణిని తీసుకుంది, ఇందులో ఐక్యరాజ్యసమితి చార్టర్ యొక్క ఆర్టికల్ 99 ట్రిగ్గర్ కూడా ఉంది. వివాదంలో తక్షణ మానవతావాద కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ డిసెంబరు 13న జరిగిన ఓటింగ్‌లో 153 దేశాలు (భారతదేశంతో సహా) దానికి అనుకూలంగా ఓటు వేయగా, 10 వ్యతిరేకంగా (యుఎస్ మరియు ఇజ్రాయెల్‌తో సహా) మరియు 23 మంది గైర్హాజరుతో ఆమోదం పొందాయి, కానీ అది కార్యాచరణ రూపంలోకి మారక పోవటం విడ్డూరం.



## రెండో ఏడాదికి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం తర్వాత, అంతర్గత రాజకీయాలలో మార్పుల కారణంగా నిధులను మందగించిన కీలక మిత్రదేశాలు, ఐరోపా మరియు అమెరికా వంటి సైనికులు మరియు ఆయుధాల నిరంతర సరఫరాను సమీకరించడానికి ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ పెనుగులాటతో యుద్ధం కొనసాగింది. మృతుల సంఖ్యపై ఖచ్చితమైన సమాచారం లేనప్పటికీ, 10,000 మందికి పైగా ఉక్రేనియన్ పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 5 లక్షల మంది ఉక్రెయిన్, రష్యా సైనికులు మరణించారని న్యూయార్క్ టైమ్స్ నివేదిక పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అదే సమయంలో, కైవ్ మాస్కో యొక్క భద్రతా సమస్యలను పరిగణనలోకి తీసుకునే ఒప్పందం చేస్తే తప్ప యుద్ధం కొనసాగుతుందని పేర్కొన్నారు. "మేము ఒక ఒప్పందాన్ని పొందుతాము, కొన్ని పారామితులపై (ఉక్రెయిన్ సైనిక పరిమాణం మరియు బలంపై) అంగీకరిస్తాము... లేదా మేము దీనిని బలవంతంగా పరిష్కరిస్తాము. దీని కోసం మేము ప్రయత్నిస్తాము," అని అతను చెప్పాడు.





## నా అవార్డులను కూడా వెనక్కి ఇచ్చేస్తున్నా: వినేశ్ ఫొగాట్

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఎఫ్ఐ) నూతన ప్యానెల్ ఎన్నికను నిరసిస్తూ భారత స్టార్ రెజ్లర్లు తమ అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నారు. ఇప్పటికే ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ ఆటకు రిటైర్మెంట్ ప్రకటించగా.. బజరంగ్ పునియా పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కిచ్చేశాడు. తాజాగా వినేశ్ ఫొగాట్ ఈ జాబితాలో చేరింది.తనకు వచ్చిన జాతీయ అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాసిన బహిరంగ లేఖను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రభుత్వ ప్రకటనల ప్రచారం కోసమే మహిళా రెజ్లర్లను తయారు చేశారా? అని ప్రశ్నించారు.తాను గౌరవంగా జీవించే ప్రయాణంలో భారం కాకుడదనే ఉద్దేశంతోనే ఖేల్రత్న, అర్జున అవార్డలను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు వినేశ్ ఫొగాట్ పేర్కొంది. వినేశ్ ఫొగాట్.. కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించింది.డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ బజ్రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్, సాక్షి మాలిక్ తదితర రెజ్లర్లు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. దాంతో డబ్ల్యూఎఫ్ఐ పాలక వర్గాన్ని కేంద్ర మంత్రిత్వ శాఖ సస్పెండ్ చేసింది.తాజాగా జరిగిన డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ప్రధాన అనుచరుడు అయిన సంజయ్ కుమార్ సింగ్ గెలుపొందాడు. మహిళా రెజ్లర్ల నిరసనకు అండగా నిలిచిన మాజీ రెజ్లర్ అనితా షెరాన్పై ఆయన విజయం సాధించాడు. దాంతో భారత రెజ్లర్లు మళ్లీ నిరసన బాట పట్టారు. చేసేదేం లేక కొందరు ఆటకు వీడ్కోలు పలుకుతుంటే మరికొందరు తమ అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నారు.ఈ నెల 28 నుంచి అండర్ 15, 20 నేషనల్ చాంపియన్స్ నిర్వహిస్తామని ప్రకటించడం.. విమర్శలు రావడంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని తెలిపింది.

# దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌కు 408 రన్స్

- సెంచురియన్‌లో తొలి టెస్టు
- తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 408 పరుగులు చేసిన సఫారీలు
- గాయంతో కారణంగా బ్యాటింగ్‌కు దిగని కెప్టెన్ టెంబా బవుమా
- డీన్ ఎల్గార్ (185) భారీ సెంచరీ... అర్ధసెంచరీలు సాధించిన యన్సెన్, బెడింగ్ హామ్
- 4 వికెట్లతో సత్తా చాటిన బుమ్రా... సిరాజ్‌కు 2 వికెట్లు



సెంచురియన్ లో టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు చేసింది. డీన్ ఎల్గార్ (185) భారీ సెంచరీ, మార్కో యన్సెన్ (84 నాటౌట్), డేవిడ్ బెడింగ్ హామ్ (56) అర్ధసెంచరీల సాయంతో దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 408 పరుగులు చేసింది. కెప్టెన్ టెంబా బవుమా గాయం కారణంగా బ్యాటింగ్ చేయలేదు. కాగా, సఫారీలకు కీలకమైన 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4, మహ్మద్ సిరాజ్ 2, శార్దూల్ ఠాకూర్ 1, ప్రసిద్ధ్ కృష్ణ 1, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ తీశారు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకున్న సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 245 పరుగులకు ఆలౌట్ అయింది. ఆటకు ఇవాళ మూడో రోజు. మరో రెండున్నర రోజుల ఆట మిగిలున్న నేపథ్యంలో, మ్యాచ్ ఫలితంపై ఆసక్తి నెలకొంది.రెండో ఇన్నింగ్స్ లో టీమిండియా కూడా 400 పైచిలుకు స్కోరు సాధిస్తే, దక్షిణాఫ్రికా ముందు ఓ మోస్తరు లక్ష్యం ఉంచే అవకాశం ఉంటుంది.

**లంచ్ సమయానికి 147 పరుగుల ఆధిక్యంలో దక్షిణాఫ్రికా...**

**టీమిండియాకు కలిసిరాని పరిస్థితులు! :** టీమిండియా, దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టులో నేడు మూడో రోజు ఆట జరుగుతోంది. ఓవర్ నైట్ స్కోరు 256-5తో నేడు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య దక్షిణాఫ్రికా లంచ్ సమయానికి 7 వికెట్లకు 392 పరుగులు చేసింది. సెంచరీ హీరో డీన్ ఎల్గార్ 185 పరుగులు చేసి ఆరో వికెట్ రూపంలో వెనుదిరిగాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి క్రీజులో పాతుకుపోయిన డీన్ ఎల్గార్ ను ఎట్టకేలకు శార్దూల్ ఠాకూర్ అవుట్ చేశాడు. అప్పటికే ఎల్గార్ 28 బౌండరీలు బాది భారత బౌలర్లను నిరాశకు గురిచేశాడు. అతడికి లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ నుంచి చక్కని సహకారం లభించింది. యన్సెన్ 120 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్ తో 72 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. యువ పేసర్ గెరాల్డ్ కోట్జీ కూడా క్రీజులోకి వచ్చీ రావడంతోనే బాదుడు షురూ చేశాడు. కోట్జీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ తో 19 పరుగులు చేశాడు. టీమిండియా బౌలర్లలో బుమ్రా 2, సిరాజ్ 2, శార్దూల్ ఠాకూర్ 1, ప్రసిద్ధ్ కృష్ణ 1, అశ్విన్ 1 వికెట్ తీశారు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 147 పరుగులు. టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 245 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.



## ఎల్గార్ సెంచరీ...

### టీమిండియాపై దక్షిణాఫ్రికాకు స్వల్ప ఆధిక్యం



సెంచురియన్ టెస్టులో దక్షిణాఫ్రికా ఓపెనర్ డీన్ ఎల్గార్ సెంచరీ చేశాడు. ఎంతో ఓపికతో టీమిండియా బౌలర్లను ఎదుర్కొన్న ఈ సీనియర్ ఓపెనర్ ప్రస్తుతం 140 పరుగులతో క్రీజులో ఉన్నాడు. మొత్తం 211 బంతులెదుర్కొన్న ఎల్గార్ 23 బౌండరీలు కొట్టడం విశేషం. ఎల్గార్ కు మిడిలార్డర్ లో అరంగేట్రం కుర్రాడు డేవిడ్ బెడింగ్ హామ్ నుంచి చక్కని సహకారం లభించింది. బెడింగ్ హామ్ ఆడుతున్న తొలి టెస్టులోనే అర్ధసెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. బెడింగ్ హామ్ 87 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 56 పరుగులు చేశాడు. ఎల్గార్, బెడింగ్ హామ్ సెంచరీ భాగస్వామ్యంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ను నడిపించారు. అయితే ఈ జోడీని సిరాజ్ ఓ చక్కని ఇన్ స్వింగర్ తో విడదీశాడు. అప్పటికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరు 4 వికెట్లకు 244 పరుగులు. ఆ తర్వాత కాసేపటికే ప్రసిద్ధ్ కృష్ణ విజృంభించి సఫారీ వికెట్ కీపర్ కైల్ వెర్రీన్ (4) ను అవుట్ చేశాడు. దాంతో దక్షిణాఫ్రికా ఐదో వికెట్ కోల్పోయింది. టీమిండియా బౌలర్లలో బుమ్రా 2, సిరాజ్ 2, ప్రసిద్ధ్ 1 వికెట్ తీశారు. ఇక, రెండో రోజు ఆట చివరికి ఆతిథ్య జట్టు తొలి ఇన్నింగ్స్ స్కోరు 66 ఓవర్లలో 5 వికెట్లకు 256 పరుగులు. ఎల్గార్ కు జతగా మార్కో యన్సెన్ (3 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. టీమిండియాపై ఆ జట్టు ఆధిక్యం 11 పరుగులు. టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 245 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

## రోహిత్ శర్మ.. మాకు ఎందుకు ఈ కర్మ?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వైఫల్యం కొనసాగుతోంది. సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 5 పరుగులు చేసిన రోహిత్ శర్మ.. సెకండ్ ఇన్నింగ్స్‌లో డకౌటయ్యాడు.కగిసో రబడా వేసిన టీమిండియా రెండో ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే హిట్ మ్యాన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రబడా వేసిన అద్భుతమైన బంతికి రోహిత్ శర్మ మిడిల్ స్టంప్ ఎగిరిపోయింది. ఈ అసాధారణ బంతికి హిట్ మ్యాన్ నోరెళ్ల బెట్టాడు. ఆ వెంటనే బర్గర్ మరో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(5)ను బౌన్సర్తో బోల్తా కొట్టించాడు. బర్గర్ వేసిన షాట్ బాల్ను ఫ్లిక్ చేయబోయిన యశస్వి కీపర్కు చిక్కాడు. దాంతో టీమిండియా 13 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.163 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. దాంతో ఈ మ్యాచ్పై సౌతాఫ్రికా పట్టు బిగించింది. క్రీజులోకి వచ్చిన శుభ్మన్ గిల్(17 బ్యాటింగ్), విరాట్ కోహ్లీ(0 బ్యాటింగ్) జట్టును ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఓపెనర్ల వైఫల్యంపై టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మపై మండిపడుతున్నారు. 'రోహిత్ శర్మ.. మాకు ఎందుకు ఈ కర్మ'అని ప్రశ్నిస్తున్నారు. రోహిత్ శర్మ కెరీర్ ముగింపు పలికి యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రోహిత్ శర్మలో సత్తువ పోయిందని, అతన్ని పక్కనపెట్టడం ఉత్తమమని సూచిస్తున్నారు. రోహిత్ శర్మ వైఫల్యం కారణంగా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్ స్వేచ్ఛగా ఆడలేకపోతున్నారని మండిపడుతున్నారు.మరికొందరు మాత్రం రోహిత్ శర్మకు అండగా నిలుస్తున్నారు. రెండో టెస్టో రోహిత్ చెలరేగుతాడని, తన ఆటతోనే విమర్శకుల నోళ్లు మూయిస్తాడని ఆకాంక్షిస్తున్నారు.256/5 ఓవర్నైట్ స్కోర్తో మూడో రోజు ఆటను కొనసాగించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 108.4 ఓవర్లలో 408 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ డీన్ ఎల్గర్(287 బంతుల్లో 28 ఫోర్లతో 185) తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకోగా.. టెయిలెండర్ మార్కో జాన్సెన్(147 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్తో 84 నాటౌట్) శతకాన్ని అందుకోలేకపోయాడు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా సిరాజ్ రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్, ప్రసిధ్ కృష్ణ, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ తీసారు.ఇక టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులకు కుప్పకూలింది. కేఎల్ రాహుల (101) శతకంతో చెలరేగగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.

### చెస్‌లో అతడే సచిన్, అతడే కోహ్లి..

## హ్యాపీ బర్త్ డే గ్రాండ్ మాస్టర్



తరాలు మారుతున్నా భారత్‌లో క్రికెట్ ఆదరణ మరింత పెరుగుతుందంటే.. దానికి కారణం ఎంతో మంది ప్లేయర్ల అత్యుత్తమ ప్రదర్శన. కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్,సచిన్ టెండూల్కర్,ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి,రోహిత్ శర్మ.. ఇలా ఎందరో ప్లేయర్లు ప్రత్యర్థిపై పైచేయి సాధించి భారత్ ను విజేతగా నిలిపారు. అయితే చెస్ అంటే గతంలో అయినా, వర్తమానంలో అయినా అందరికీ ఠక్కున గుర్తు వచ్చేది ఒక్కరి పేరే. ఆయనే విశ్వనాథన్ ఆనంద్. ఇవాళ ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విశ్వనాథన్ ఆనంద్ గురించి ఆసక్తికర విషయాలు..చెస్ లో గ్రాండ్ మాస్టర్ హోదాను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంటారు. అలాంటి గొప్ప ఘనతను సాధించిన తొలి భారతీయుడు విశ్వనాథన్ ఆనంద్. 1969లో జన్మించిన ఆయన 1988లోనే గ్రాండ్ మాస్టర్ గా చరిత్రకెక్కాడు.ప్రపంచ చదరంగానికి భారత్ సత్తాను పరిచయం చేసిన ఘనుడు ఆయనే.ప్రపంచ ఛాంపియన్గా నిలవాలని ప్రతి ఒక్కరూ ఆశపడతారు. విశ్వనాథన్ ఆనంద్ ఏకంగా అయిదు సార్లు వరల్డ్ ఛాంపియన్ గా నిలిచాడు. 2000 ఫిడే వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ లో తొలిసారిగా ఛాంపియన్ గా నిలిచాడు. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా వ్యక్తిగానూ రికార్డులకెక్కాడు.2006 ఏప్రిల్ లో మరో ఘనత సాధించాడు విశ్వనాథన్ ఆనంద్. ఫిడే రేటింగ్ పాయింట్స్ లో 2800 మార్క్ ను దాటిన నాలుగో ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. ఆయన కంటే ముందు గ్యారీ, వ్లాదిమిర్, టొపాలవ్ సాధించారు.క్రీడల్లో అత్యున్నత పురస్కారంగా భావించే రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డు అందుకున్న తొలి ప్లేయర్ విశ్వనాథన్ ఆనంద్. 1991-92లో ఈ అవార్డును ఇవ్వడం ప్రారంభించగా తొలుత అందుకున్నది ఆయనే. అంతేగాక విశ్వనాథన్ ఆనంద్ పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు అందుకున్నారు.



### వరల్డ్ కప్ ఫైనల్స్ ఓటమిపై

## తొలిసారిగా స్పందించిన షమీ

ఇటీవలి వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో ఓటమి టీమిండియా క్రీడాకారులను ఇంకా వెంటాడుతోంది. మీడియా ముందు ఒక్కొక్కరుగా తమ ఆవేదన వెళ్లబోసుకుంటున్నారు. తాజాగా మహ్మద్ షమీ కూడా ఫైనల్స్పై స్పందించాడు. ఆ రోజు తప్పు ఎక్కడ జరిగిందో చెప్పలేకుండా ఉన్నామని వ్యాఖ్యానించాడు. ఆ రోజు యావత్ దేశం నిరాశలో కూరుకుపోయింది. విజయయాత్రను కొనసాగించాలని మేము వంద శాతం ప్రయత్నించాం. అసలు తప్పు ఎక్కడ జరిగిందో చెప్ప లేకుండా ఉన్నాం అని అన్నాడు. ఓటమి భారంతో డ్రెస్సింగ్ రూంలో ఉన్న తమను ప్రధాని మోదీ కలుసుకోవడం ఓ సర్ప్రైజ్ అని మహ్మద్ షమీ వ్యాఖ్యానించాడు. ఓటమి తరువాత మా గుండెలు పగిలాయి. నిరాశతో మేమంతా డ్రెస్సింగ్ రూంలో కూలబడిపోయాం. రెండు నెలల కష్టమంతా ఒక్క మ్యాచ్తో తుడిచిపెట్టుకుపోయింది. అది మాకు దుర్దినం. కానీ ప్రధాని వచ్చినప్పుడు తలెత్తుకుని నిలబడాలి. ప్రధాని వస్తున్నట్టు మాకు ఎవరూ చెప్పలేదు. సడెన్గా వచ్చారు. ఒకరితో ఒకరు మాట్లాడుకునే స్థితిలో కూడా లేని సమయంలో ప్రధాని రాక మాకు సర్ప్రైజ్ ఇచ్చింది అని షమీ తెలిపాడు.

## హ్యుందాయ్ మోటార్ ఇండియా జూనియర్ గోల్ఫ్ టోర్నమెంట్ 2023

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా గర్వంగా హ్యుందాయ్ ఇండియా జూనియర్ గోల్ఫ్ టోర్నమెంట్ 2023 ను ముగించింది, భారతదేశం యొక్క భవిష్యత్ గోల్ఫ్ తారలను పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. క్రీడకు లోతైన సంబంధంతో, హ్యుందాయ్ మోటార్ ఇండియా జర్నీతో జూనియర్ గోల్ఫ్లో ప్రయాణం 2022 లో హ్యుందాయ్ నేషనల్ ఇంటర్స్కూల్ గోల్ఫ్ టోర్నమెంట్తో ప్రారంభమైంది. విస్తృత వేదిక యొక్క అవసరాన్ని గుర్తించి, ఈ చొరవ హ్యుందాయ్ ఇండియా జూనియర్ గోల్ఫ్ టోర్నమెంట్లో ఉద్భవించింది, గోల్ఫ్ అకాడమీలు మరియు కోర్సుల నుండి పాల్గొనేవారిని ఆకర్షించింది.హ్యుందాయ్ ఇండియా జూనియర్ గోల్ఫ్ టోర్నమెంట్ 2023 గురించి చర్చిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా హ్యుందాయ్ మోటార్ ఇండియా మిస్టర్ టోరూన్ గార్గ్, హ్యుందాయ్ మోటార్ ఇండియాలో, ప్రతిభను పెంపొందించడానికి మా నిబద్ధతను నెరవేర్చడానికి మేము అంకితభావంతో ఉన్నాము, అయితే భారతీయ యువతపై ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటాము క్రీడల ప్రపంచం. హ్యుందాయ్ ఇండియా జూనియర్ గోల్ఫ్ టోర్నమెంట్ 2023 ద్వారా, అనూహ్యంగా ప్రతిభావంతులైన ఆటగాళ్ల అంకితభావం, నైపుణ్యం మరియు అభిరుచిని మేము చూశాము. ఈవెంట్ యొక్క కాదనలేని విజయానికి గణనీయంగా దోహదపడిన విజేతలు మరియు పాల్గొనే వారందరికీ హృదయ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తుంది. హ్యుందాయ్ అసాధారణ ప్రతిభను పెంపొందించడంలో స్థిరంగా ఉండటానికి ఉత్సాహంగా ఉంది, ఎందుకంటే అవి గోల్ఫ్ ప్రపంచంలో ప్రకాశవంతంగా ప్రకాశిస్తాయి. ఈ టోర్నమెంట్ ఐదు ప్రాంతీయ రౌండ్లలో విప్పబడింది, ఇది 550+ బాలురు మరియు బాలికలకు, బెంగళూరు, కోల్కతా, పూణే, ఢిల్లీ మరియు చండీగ గలలో 7 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు వేదికగా పనిచేసింది. గురుగ్రామ్లో ఉన్న ప్రతిష్టాత్మక ఐటిసి క్లాసిక్ గోల్ఫ్ కౌంటీ రిసార్ట్లో జరిగిన పరాకాష్ట, ఇక్కడ 12 మంది విజేతలు ఆరు విభాగాలలో ఉద్భవించారు, ఛాంపియన్ మరియు రన్నరప్ యొక్క ప్రతిష్టాత్మక శీర్షికలను పేర్కొంది, ప్రతిభ సంపదను ప్రదర్శించింది.ఫైనల్స్‌లో పోటీ చేయడంతో పాటు, ఫైనలిస్టులు మాస్టర్క్లాస్లో నిమగ్నమయ్యారు మరియు భారతదేశం యొక్క ఏస్ మహిళా గోల్ఫ్ క్రీడాకారుడు శ్రీమతి అడిటి అశోక్ నుండి మెంటర్షిప్ పొందారు. ప్రత్యేకమైన సెషన్ అమూల్యమైన అంతర్దృష్టులను అందించింది మరియు యువ ఆటగాళ్ల క్రీడ పట్ల అభిరుచిని రేకెత్తించింది, వారి విజయాలను మరింత మెరుగుపరుస్తుంది. టోర్నమెంట్ యొక్క ముఖ్యాంశాలు యూరోస్పోర్ట్ మరియు డిస్కవరీ+పై ప్రసారాల ద్వారా విస్తృత ప్రేక్షకులకు భాగస్వామ్యం చేయబడతాయి, ఈ వర్ధమాన గోల్ఫ్ క్రీడాకారుల యొక్క గొప్ప నైపుణ్యాలు భారతదేశం అంతటా ప్రేక్షకులను ఆకర్షిస్తాయని నిర్ధారిస్తుంది.



## మెల్బోర్న్ స్టేడియంలో ప్రేక్షకులతో డ్యాన్స్ చేయించిన పాక్ ఆటగాడు హసన్ అలీ...



మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఆటకు నేడు మూడో రోజు కాగా, స్టేడియంలో ఆసక్తికర దృశ్యం కనిపించింది. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న పాక్ పేసర్ హసన్ అలీ సరదాగా ప్రేక్షకులతో డ్యాన్స్ చేయించాడు. హసన్ అలీ ఎలా చేస్తే, ప్రేక్షకులు కూడా అలాగే చేశారు. ఈ దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాదు, ఈ మాస్ డ్యాన్స్ తో మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) హోరెత్తిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిన్న, ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్ కూడా బౌండరీ వద్ద ఇలాగే ప్రేక్షకులను అలరించాడు.

# సెలబ్రేటింగ్ వెంకీ 75 గ్రాండ్ ఈవెంట్‌లో మెగాస్టార్



వెంకటేశ్ తో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉంది. సంపూర్ణ వ్యక్తిత్వానికి నిర్వచనం వెంకటేశ్' అన్నారు మెగాస్టార్ చిరంజీవి. విక్టరీ వెంకటేష్ 75 సినిమాల ప్రయాణాన్ని పురస్కరించుకొని సెలబ్రేటింగ్ వెంకీ 75 పేరుతో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. కొన్ని వేడుకలు ఎంతో మానసిక ఆనందాన్ని కలిగిస్తాయి. అలాంటి వేడుకే ఇది. కథలో ఎంపికలో ఒక సినిమాకి మరో సినిమాకి పొంతన లేకుండా ప్రయాణం చేస్తున్నారు వెంకీ. తన మల్లీశ్వరి నాకు ఇష్టమైన చిత్రం. కుటుంబం, యాక్షన్, ప్రేమ కథలు.. ఇలా అన్ని రకాల సినిమాలు చేశాడు. ఈ ప్రయాణం అప్రతిహతంగా సాగాలని కోరుకుంటున్నా. మేం కలిసి సినిమా చేయాలనేది తన కోరికా నా కోరికా కూడా. మంచి కథ కుదిరితే నా సోదరుడు వెంకీతో సినిమా చేయడం అత్యంత ఆనందకర విషయం అవుతుంది" అన్నారు. విక్టరీ వెంకటేశ్ మాట్లాడుతూ గురువు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన కలియుగ పాండవులుతో నా ప్రయాణం మొదలైంది. దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్ తదితర అగ్ర దర్శకులతో కలిసి పనిచేయడం అద్భుతమైన అనుభవం. అభిమానుల ప్రేమతోనే ఇన్ని సినిమాలు చేశాను. జయాపజయాల్ని చూడకుండా నేను చేసిన విభిన్న చిత్రాల్ని గమనించి ప్రోత్సహించారు. మొదట్లో విక్టరీ అనేవారు. తర్వాత రాజా అని పిలిచారు. కొన్నాళ్లు పెళ్లికాని ప్రసాద్ అన్నారు. తర్వాత పెద్దోడు, వెంకీ మామ అన్నారు. ఇలా పిలువు మారినా ప్రేమ మాత్రం తగ్గలేదు. అందుకే ఎప్పటికప్పుడు మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నాను. నా 75వ చిత్రం సైంధవ్ గొప్ప సినిమా అవుతుంది. జనవరి 13న అందర్నీ అలరిస్తుంది. నా ప్రయాణంలో కుటుంబం అందించిన ప్రోత్సాహం ఎంతో గొప్పది. చిరంజీవి గారితో కలిసి త్వరలోనే సినిమా చేస్తా అన్నారు.

# సలార్ 6 రోజుల్లోనే రూ.500



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లేటెస్ట్ సెన్సేషన్ సలార్ పార్ట్ 1, సీజ్ ఫైర్ సినిమా బాక్సాఫీస్ వద్ద మరో రేర్ ఫీట్ సాధించింది. ఈ నెల 22న రిలీజైన ఈ సినిమా ఆరు రోజుల్లోనే 500 కోట్ల రూపాయల వసూళ్ల మార్క్ టచ్ చేసింది. సలార్ తో ప్రభాస్ స్టార్ డమ్‌ను మరోసారి ప్రూవ్ అయ్యింది. బాహుబలి 1, బాహుబలి 2 సినిమా తర్వాత సలార్ తో ప్రభాస్ మరోసారి 500 కోట్ల రూపాయల వసూళ్ల క్లబ్ లో చేరారు. ఈ ఇయర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే 1 కలెక్షన్స్ సాధించిన సలార్.... నేషనల్ చైన్స్‌లో షారుఖ్ ఖాన్ డంకీ సినిమా గట్టి పోటీ ఇచ్చినా ప్రతి రోజూ తన బాక్సాఫీస్ నెంబర్స్ పెంచుకుంటూనే వచ్చింది. ఈ ట్రెండ్ చూస్తుంటే సలార్ కలెక్షన్స్‌లో ఓవర్సీస్ సహా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసేలా ఉంది. సలార్ లో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటనకు అంతటా ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్‌గా నటించింది. హోంబలే ఫిలింస్ బ్యానర్‌లో దర్శకుడు ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్1 సీజ్ ఫైర్ సినిమాను రూపొందించారు. విజయ్ కిరగందూర్ నిర్మాతగా వ్యవహరించారు.

## ఈగల్ డిఫరెంట్ మాస్ ఫిల్మ్ ఖచ్చితంగా అందరికీ తెగ నచ్చుతుంది



మాస్ మహారాజా రవితేజ, కార్తీక్ ఘట్టమనేని, టీజీ విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈగల్ నుంచి సెకండ్ సింగిల్ గల్లంతే సాంగ్ గ్రాండ్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్లో ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి సెలవుల్లో థియేటర్లలో సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం చిత్రబృందం దూకుడుగా ప్రమోషన్స్‌ని చేస్తోంది. మ్యూజికల్ ప్రమోషన్స్లో భాగంగా, మేకర్స్ రెండవ సింగిల్ గల్లంతే లిరికల్ వీడియోను లాంచ్ చేశారు. హృదయాన్ని కదిలించే అందమైన మెలోడీగా దావ్జాంద్ ఈ పాటని స్కోర్ చేశారు. బీట్లు ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్తో ట్రెండీగా ఉన్నాయి. ఫారిన్ లొకేషన్లలో అద్భుతంగా చిత్రీకరించబడిన ఈ రొమాంటిక్ నంబర్కు కృష్ణకాంత్ సాహిత్యం రాశారు. కపిల్ కపిలన్, లిన్ తమ మెస్మరైజ్ వాయిస్ తో పాటకు అదనపు ఆకర్షణను జోడించారు. రవితేజ, కావ్యా థాపర్ల కెమిస్ట్రీ పాటకు మరింత ఆకర్షణనిచ్చింది. థియేటర్లలో పూర్తి పాటను చూసినప్పుడు ఇది మరింత ఆకట్టుకునేలా ఉంటుంది. సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలో గ్రాండ్ గా జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్ లో రవితేజ మాట్లాడుతూ.. మీ అందరి ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఈగల్ డిఫరెంట్ మ్యాసీ ఫిలిం. ఎంటర్ టైమెంట్ అద్భుతంగా వుంటుంది. మీ అందరికీ తెగ నచ్చుతుంది. నాకు విపరీతంగా నచ్చింది. జనవరి 13న అందరూ థియేటర్స్ కి వచ్చేయండి. గోలగోల చేద్దాం" అన్నారు. ఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించనున్నారు. ఈగల్ జనవరి 13, 2024న అన్ని దక్షిణ భారత భాషల్లో, హిందీలో గ్రాండ్ గా విడుదల కానుంది.

## తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి

విజయ్ కాంత్ (విజయరాజ్ అళగర్ స్వామి), సీనియర్ సినీ నటులుగా గుర్తింపు పొందారు. ఆయన 25.08.1952 న మధురై (తమిళనాడు)లో జన్మించారు. నటునిగా 100 కు పైగా సినిమాలలో నటించారు. ఆయన సినిమాలు తెలుగు, హిందీ భాషలో కూడా అనువదించారు. విజయ్ కాంత్ గారి 100వ చిత్రం కెప్టెన్ ప్రభాకర్ అన్ని భాషల్లో బ్లాక్ బస్టర్ అయింది. ఆయన ది సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ (చెన్నై) లో 2000-2006 మధ్య కాలంలో అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన తమిళనాడు రాష్ట్రంలో డీఎండీకే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేసారు. శ్రీ విజయకాంత్కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఈరోజు(28.12.2023), శ్రీ విజయకాంత్ గారు చెన్నైలో మరణించారు, ఆయన మరణం కుటుంబానికి అలాగే భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరనిలోటు. ఆయన మరణానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తు.... **తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి**

**కె.ఎల్. దామోదర్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి**

**తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి**

**టి. ప్రసన్న కుమార్, గౌరవ కార్యదర్శి**

**మూవీ ఆర్టిస్ట్సు అసోసియేషన్**

**మాదాల రవి, ఉపాధ్యక్షులు**



ప్రముఖ తమిళ చిత్ర కథానాయకుడు శ్రీ విజయకాంత్ ఈ రోజు ఉదయము చెన్నైలో స్వర్గస్థులైనారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీ విజయకాంత్ 25-08-1952 న మధురై లో జన్మించారు. ఆయన మొదటి చిత్రం ఇనిక్కుమ్ ఇలామై ద్వారా 1979లో 27 ఏళ్ళ వయస్సులో తమిళ సినీరంగ ప్రవేశం చేసారు. ఆ తరువాత 40 సంవత్సరాలు సినిమాలలో నటించారు. ఆయన పోలీస్ అధికారిగా 20 కి పైగా చిత్రాలలో నటించారు,. తమిళ సినిమాలలో ఆయన ఎక్కువ సార్లు ఖాకీని ధరించారు, ఆయన నటించిన చిత్రాలు చాలా వరకు తెలుగులోనికి అనువాదమైనాయి. అవి ఇక్కడ కూడా విజయవంతం అయినాయి. వాటిలో కెప్టెన్ ప్రభాకర్, పోలీస్ అధికారి చిత్రాలు వున్నాయి. ఆయన నటించిన సినిమాల సంఖ్య సుమారుగా 150కి పైగానే వున్నాయి. 1984 లో ఆయన నటించిన 18 సినిమాలు విడుదలవడం విశేషం.

2005వ సంవత్సరంలో డీఎండీకే పార్టీ ని స్థాపించారు. 2006, 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి గెలిచారు. దక్షిణ భారత కళాకారుల అసోసియేషన్ (నడిగర్ సంఘం)కి అధ్యక్షులుగా కూడా ఉన్నారు. ఆయనకు కళైమ్మణి 2001 సంవత్సరంలో పురస్కారం లభించినది. శ్రీ విజయకాంత్ మృతి పట్ల తెలుగు చలన చిత్ర పరిశ్రమ తమ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేయడమైనది.

(వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు)) (కె.యల్. దామోదర్ ప్రసాద్)
అధ్యక్షులు గౌరవ కార్యదర్శి

## ఆశిష్ హీరోగా దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో వైష్ణవి చైతన్య



వైవిధ్యమైన కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తూ కొత్త టాలెంట్ను ఎంకరేజ్ చేయటంలో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఎప్పుడూ ముందుంటారు. ఓ వైపు శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్పై డిఫరెంట్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఈ నిర్మాణ సంస్థలో రూపొందిన బలగం వంటి మూవీ ఎంతటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ను సాధించిందో అందరికీ తెలిసిందే. తాజాగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్పై శిరీష్ సమర్పణలో ఆశిష్ హీరోగా అరుణ్ భీమవరపు దర్శకత్వంలో సినిమాను తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో హీరోయిన్గా బేబి మూవీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తుంది. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తుంటే, నేషనల్ అవార్డ్ విన్నర్ పి.సి.శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

## పొట్టేల్ ప్రేక్షకులకు చాలా కాలం గుర్తుండిపోతుంది



తొలి ఇండిపెండెంట్ చిత్రం 'బంధం రేగడ్'తో విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు సాహిత్ మోత్ఖురి రెండో చిత్రం 'సవారీ' తో బాక్సాఫీస్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు తన మూడవ చిత్రంతో రాబోతోంది. నిసా ఎంటర్‌టైన్మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ రెండు బ్యానర్ల నుంచి ప్రొడక్షన్ నెం.1గా వస్తున్న ఈ చిత్రానికి 'పొట్టేల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను పెట్టారు. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ద్వారా టైటిల్ ని లాంచ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో బోనాలు ఉత్సవాలు, వేడుకల్లో మేకను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం వంటి వేడుకలను ఎమోషన్ పోస్టర్ ఆసక్తిగా ప్రజెంట్ చేసింది. యూనిక్ కంటెంట్‌తో మోషన్ పోస్టర్ చాలా ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది.

## రోటి కపడా రొమాన్స్ లిరికల్ వీడియో

హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల



విడుదల చేసిన ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ (టీజర్)కు అనూహ్యమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం సెకండ్డోస్‌లో భాగంగా ఈ సినిమాలోని అరెరె.. అరెరె అనే లిరికల్ వీడియో సాంగ్ను మ్యూజిక్ సన్సేషన్ తమన్ విడుదల చేశారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతాన్ని అందించిన ఈ పాటకు రఘురామ్ సాహిత్యం అందించగా, కపిల్ కపిలన్ ఆలపించారు.

## నా కల బబుల్గమ్ తో తీరింది



టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్గమ్'. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో రోషన్ కనకాల విలేకరుల సమావే శంలో చిత్ర విశేషాలని పంచుకు న్నారు. నాదే. చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది నా కోరిక. సినిమాని ముందుకు తీసుకెళ్ళే కథానాయకుడిగా చేయలనే కోరిక ఎప్పటినుంచో వుండేది. అలా దర్శ కుడు రవికాంత్‌ని కలవడం, ఆయనకి నాతో సినిమా చేయాలని అనిపించడంతో ఈ ప్రయాణం మొదలైయింది. నా బాల్యం అంతా దాదావుగా తాతగారి యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ లోనే గడిచింది. మేము ఫస్ట్ ఫ్లోర్ లో వుంటే ఇన్స్టిట్యూట్ గ్రౌండ్ ఫ్లోర్ లో వుండేది. సబ్ కాన్షియస్‌గా దాని ప్రభావం వుంటుంది. అయితే నాకు చిన్నప్పటి నుంచి యాక్టింగ్ అంటే ఇష్టం. అది తెలియని ఒక థ్రిల్ ఇస్తుంది. దానిని చేజ్ చేసుకుంటునే ఇక్కడి వరకూ వచ్చాను. ఇలానే కొనసాగిస్తాను. తాతగారి దగ్గర రెండు నెలల పాటు శిక్షణ తీసుకున్నాను. తర్వాత లాస్ ఏంజలెస్ ఒక కోర్స్ చేశాను. పాండిచ్చేరి లో ఒక కోర్స్ చేశాను. అలాగే నాన్నతో చర్చించి కొన్ని ప్రాక్టీస్ చేస్తుంటాను. రవికాంత్ నేను.. నెల ముందు వర్క్ షాప్ చేసుకున్నాం, అందుకే సెట్ పైకి వచ్చినవుడు న్యూ కమ్మర్‌లా అనిపించలేదు. వర్క్ షాప్ చేసిన తర్వాత షూటింగ్ మొద లుపెట్టాలని ముందే నిర్ణయించుకున్నాం. స్క్రిప్ట్ ని రిహార్సల్ చేసుకున్నాం. ఒక సీన్ లో ఎలా చేయాలి, ఎలాంటి ఎమోషన్ కన్వే అవ్వాలి, ఎలాంటి కాస్ట్యూమ్ వుండాలి.. ఇవన్నీ ముందు అనుకున్నాం. ఆ ప్రిపరేషన్ చాలా హెల్ప్ అయ్యింది.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.